


visit us @ http://epaper.suryaa.com

# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

శనివారం | 9 మార్చి 2024 | హైదరాబాద్




సంపుటి 17 | సంచిక 135

| పేజీలు 10+8 | వెల: రూ. 6.50

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi

అనుగ్రహం

శ్రీ శోభకృత్ నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, మాఘ మాసం బహళ చతుర్దశి సా.3.57, ధనిష్ఠ ఉ.7.06 తదుపరి శతభిషం తె.5.29 వర్జ్యం మ.1.49 నుంచి 3.19 వరకు
రాహుకాలం ఉ.6.00 నుంచి 7.30 వరకు, దుర్ముహూర్తం ఉ.7.46 వరకు

# వంట గ్యాస్‌పై భారీ తగ్గింపు



**మహిళా దినోత్సవం నాడు ప్రధాని నరేంద్ర మోడీ కానుక**



- ఉజ్వల లబ్ధిదారులకు రూ. 503కే వంటగ్యాస్ సిలిండర్
- మిగతావారు రూ. 803కు పొందేఅవకాశం
- రాయితీని 2025 మార్చి వరకు పొడిగించేందుకు ఆమోదం

6లో

మహిళా దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ గుడ్‌న్యూస్ చెప్పారు. గృహావసర వినియోగ వంటగ్యాస్ సిలిండర్‌పై రూ.100 తగ్గిస్తున్నట్లు శుక్రవారం ప్రకటించారు. తద్వారా కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గుతుందని పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికలకు కొన్ని వారాల ముందు ఈ ప్రకటన వెలువడడం గమనార్హం. తాజా తగ్గింపుతో దేశ రాజధాని దిల్లీలో 14.2 కిలోల సిలిండర్ ధర రూ.803కి చేరనుందని అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఈరోజు అర్ధరాత్రి నుంచే కొత్త ధరలు అమల్లోకి వస్తాయని తెలిపాయి. స్థానిక పన్నుల ఆధారంగా రాష్ట్రాలను బట్టి ధరల్లో మార్పులు ఉంటాయి.

## బీజేపీ-టీడీపీ మధ్య మళ్లీ దోస్తి

- ఆరేళ్ల తర్వాత ఎన్‌డిఏ కూటమిలోకి తెలుగుదేశం
- టీడీపీ- జనసేనతో బీజేపీ కలిసి పోటీ
- పోటీ చేసే స్థానాలపై బీజేపీ నేతలతో సుదీర్ఘంగా చర్చ
- ఇప్పటికే టీడీపీ- జనసేన మధ్య సీట్ల షేరింగ్



2లో

ఆరేళ్ల తర్వాత నేషనల్ డెమోక్రటిక్ అలయెన్స్ కూటమిలో తెలుగుదేశం పార్టీ చేరబోతుంది. వచ్చే లోక్ సభ, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ- జనసేనతో బీజేపీ కలిసి పోటీ చేయనుంది. ఢిల్లీలో టీడీపీ అధినేత చంద్రబాబు ( , జనసేన అధినేత పవన్ కల్యాణ్ మకాం వేశారు. పోటీ చేసే స్థానాల గురించి సుదీర్ఘంగా చర్చిస్తున్నారు. ఇప్పటికే టీడీపీ- జనసేన మధ్య సీట్ల షేరింగ్ జరిగింది. ఆయా చోట్ల బీజేపీ కోరడంతో చర్చలు సుదీర్ఘంగా జరుగుతున్నాయి.

## రాజ్యసభకు సుధా మూర్తి

- విభిన్న రంగాలకు సుధా జీ చేసిన కృషి అపారం
- మహిళలందరికీ ఆమె స్ఫూర్తిదాయకం



6లో



## చంద్రబాబు ఆనాడే లక్ష కోట్ల కుంభకోణానికి స్కెచ్ వేశారు



టీడీపీ అధ్యక్షుడు చంద్రబాబు అప్పట్లోనే రూ.లక్ష కోట్ల కుంభకోణానికి పాల్పడ్డారని, అది స్కాంలలోకెల్లా అతిపెద్దదని ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి ఆరోపించారు. ఐఎంజీ భారత్ సంస్థ పేరిట చంద్రబాబు భారీ స్కెచ్ వేశాడని, కానీ వైఎస్ మంచితనం వల్ల చంద్రబాబు జైలు పాలవకుండా బయటపడ్డారని వెల్లడించారు. చంద్రబాబు ఒక ఇంటర్నేషనల్ స్కామర్ అని, ఐఎంజీ తరహాలోనే అమరావతిలోనూ చంద్రబాబు దోపిడీకి పాల్పడ్డారని సజ్జల వివరించారు. నారా చంద్రబాబునాయుడు అనే వ్యక్తి దేనికైనా సమర్థుడు. గుడిని, గుడిలోని లింగాన్ని స్వాహా చేయగలిగిన వ్యక్తి చంద్రబాబు. ఐఎంజీ స్కామ్ ఆ రోజుల్లో అతి పెద్ద కుంభకోణం అని వార్తలు వచ్చాయి. వైఎస్ రాజశేఖర్ రెడ్డి చర్యలు తీసుకుని ఆ స్కాంకు అడ్డుకట్ట వేశారు. అత్యాశాపరుడైన చంద్రబాబు వంటి ముఖ్యమైన వ్యక్తి స్కాంకు పాల్పడితే ఎలా ఉంటుందో ఐఎంజీ స్కాం చెబుతుంది. అమెరికాలో ఐఎంజీ అనే స్పోర్ట్స్ అకాడమీ ఉంది. దానికి అనుబంధ సంస్థ పేరిట ఐఎంజీ భారత్ అనే సంస్థను 2003 ఆగస్టు 5న ఏర్పాటు చేశారు. ఆగస్టు 9న ఆ సంస్థతో నాటి రాష్ట్ర ప్రభుత్వం ఒప్పందం చేసుకుంది. పరిశీలించి చూస్తే అసలైన ఐఎంజీ కంపెనీతో ఐఎంజీ భారత్ సంస్థకు ఏమాత్రం సంబంధం లేదు. ఈ వ్యవహారంలోని సంగతులు చూసి, 20 ఏళ్ల తర్వాత తీర్పు వెలువరించిన హైకోర్టు కూడా దిగ్భ్రాంతి చెందింది. ఐఎంజీ భారత్ అనే బోగస్ కంపెనీకి 850 ఎకరాల భూమి, ప్రాజెక్టు పూర్తయ్యేవరకు హైదరాబాదులోని ఎల్బీ స్టేడియం, ఇతర స్టేడియాలపై ఆ కంపెనీకి హక్కులు, నిర్వహణ ఖర్చుల కోసం సంవత్సరానికి కనీసం రూ.2.50 కోట్లు, మూడేళ్ల పాటు విద్యుత్, నీటి వినియోగం, ఇతర అవసరాలకు 100 శాతం రీయింబర్స్ మెంట్, స్టేడియంలో అవసరమైనవి తీసుకునే హక్కు, కార్యాలయం కోసం బంజారాహిల్స్, జూబ్లీహిల్స్, మాదాపూర్ వెళ్లేదారిలో 5 వేల గజాల స్థలం... ఇదీ నాడు చంద్రబాబు ప్రభుత్వం కుదుర్చుకున్న ఎంవోయూలోని అంశాలు.

# బీజేపీ-టీడీపీ మధ్య మళ్లీ దోస్తి

● ఆరేళ్ల తర్వాత ఎన్‌డిఏ కూటమిలోకి తెలుగుదేశం ● టీడీపీ- జనసేనతో బీజేపీ కలిసి పోటీ ● పోటీ చేసే స్థానాలప బీజేపీ నేతలతో సుదీర్ఘంగా చర్చ ● ఇప్పటికే టీడీపీ- జనసేన మధ్య సీట్ల షేరింగ్



అమరావతి: ఆరేళ్ల తర్వాత నేషనల్ డెమోక్రటిక్ అలయెన్స్ కూటమిలో తెలుగుదేశం పార్టీ చేరబోతుంది. వచ్చే లోక్ సభ, ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ- జనసేనతో బీజేపీ కలిసి పోటీ చేయనుంది. ఢిల్లీలో టీడీపీ అధినేత చంద్రబాబు ( , జనసేన అధినేత పవన్ కల్యాణ్ మకాం వేశారు. పోటీ చేసే స్థానాల గురించి సుదీర్ఘంగా చర్చిస్తున్నారు. ఇప్పటికే టీడీపీ- జనసేన మధ్య సీట్ల షేరింగ్ జరిగింది. ఆయా చోట్ల బీజేపీ కోరడంతో చర్చలు సుదీర్ఘంగా జరుగుతున్నాయి.

*ఏమైంది అంటే..?*

తెలుగుదేశం పార్టీ- భారతీయ జనతా పార్టీ మధ్య తొలి నుంచి స్నేహబంధం ఉంది. రాష్ట్ర విభజన తర్వాత కూడా బీజేపీతో టీడీపీ కలిసి ఉంది. 2018లో రాష్ట్రానికి నిధుల విషయంలో విభేదాలు వచ్చాయి. ఆ సమయంలో కూటమి నుంచి టీడీపీ బయటకు వచ్చింది. 2019లో కేంద్రంలో ఎన్డీఏ విజయం సాధించింది. ఏపీలో వైసీపీ గెలుపొందింది. చాలా టీడీపీ- బీజేపీ మధ్య గ్యాప్ వచ్చింది. ఇన్నాళ్లకు రెండు పార్టీలు కలిసి ప్రజల్లోకి వెళ్లబోతున్నాయి.

*10 లోపు ప్రకటన..?*

9 అసెంబ్లీ 5 లోక్ సభ సీట్లను బీజేపీ అడిగినట్టు తెలుస్తోంది. శ్రీకాళహస్తి, జమ్మలమడుగు, కైకలూరు, ధర్మవరం, విశాఖ (నార్త్), ఏలూరు, రాజమండ్రి, అరకు, విజయవాడ సెంట్రల్ అసెంబ్లీ స్థానాలను బీజేపీ కోరుతుంది. వీటితోపాటు తిరుపతి, రాజంపేట, రాజమండ్రి, అరకు, నరసాపురం లోక్ సభ సీట్ల కోసం పట్టుబడుతోంది. సీట్ల కేటాయింపుపై స్తబ్ధత నెలకొంది. ఈ నెల 10వ తేదీన బీజేపీ సెంట్రల్ ఎలక్షన్ కమిటీ సమావేశమై అభ్యర్థులను ప్రకటించనుంది. 175 అసెంబ్లీ సీట్లు ఉన్న ఆంధ్రప్రదేశ్‌లో జనసేన, బీజేపీ కలిసి 30 స్థానాలలో పోటీ చేసే ఛాన్స్ ఉంది. 25 పార్లమెంట్ సీట్లలో 8 సీట్లలో ఈ రెండు పార్టీలు పోటీ చేస్తే.. మిగిలిన 17 స్థానాల్లో టీడీపీ పోటీ చేయనుంది. జనసేనకు ఇప్పటికే మూడు ఎంపీ స్థానాలు కేటాయించారు. అంటే ఐదు ఎంపీ స్థానాల్లో బీజేపీ పోటీ పడనుంది. అదై టైంలో 24 ఎమ్మెల్యే సీట్లలో జనసేన పోటీ చేయనుంది. ఆరు సీట్లు బీజేపీకి కేటాయించనున్నారు. ఆ లోపు టీడీపీ జనసేనతో బీజేపీ పొత్తు ఖరారయ్యే అవకాశం ఉంది.

*కలిసి పోరాటం*

లోక్ సభ, ఏపీ అసెంబ్లీ ఎన్నికలను టీడీపీ జనసేన, బీజేపీ ప్రతిష్ఠాత్మకంగా తీసుకున్నాయి. కలిసి బరిలోకి దిగి వైసీపీని గట్టి దెబ్బ కొట్టాలని భావిస్తున్నాయి. ఏపీలో ఉన్న సమస్యలే ఏజెండాగా ముందుకెళ్లనున్నాయి. జగన్ హయాంలో జరిగిన తప్పులను ఎత్తి చూపే అవకాశం ఉంది. కరెంట్ సమస్య, ఇసుక కొరత, కొందరు వాలంటీర్ల అనుచిత ప్రవర్తనను ప్రధాన అస్త్రాలుగా తీసుకునే అవకాశం ఉంది.

# వైసీపీ 10వ జాబితా విడుదల



తాడేపల్లి : విడతల వారిగా అభ్యర్థులను ప్రకటిస్తూ వస్తున్న అధికార వైసీపీ.. తాజాగా మరో జాబితాను విడుదల చేసింది. ఈ జాబితాలో 1 అసెంబ్లీ, 1 పార్లమెంట్ స్థానానికి సమన్వయకర్తలను ప్రకటించింది. మచిలీపట్నం పార్లమెంట్ స్థానానికి డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్ ను, అవనిగడ్డ అసెంబ్లీ నియోజకవర్గానికి సింహాద్రి రమేశ్ ను సమన్వయకర్తలుగా నియమించినట్లు తెలిపింది.

తొలుత అవనిగడ్డ వైసీపీ ఎమ్మెల్యే అభ్యర్థిగా డాక్టర్ సింహాద్రి చంద్రశేఖర్ ను, మచిలీపట్నం ఎంపీ బరి నుంచి సింహాద్రి రమేశ్ ను బరిలోకి దించుతున్నట్లు వైసీపీ హై కమాండ్ నుంచి ప్రకటన వచ్చింది. ఎమ్మెల్యేగా పోటీ చేసేందుకు సింహాద్రి చంద్రశేఖర్ విముఖత చూపడంతో అభ్యర్థులను మార్చింది అధిష్టానం. ఈ జాబితాపై మచిలీపట్నం ఎమ్మెల్యే, మాజీ మంత్రి పేర్నినాని స్పందించారు. ఎంపీ అభ్యర్థి సింహాద్రి చంద్రశేఖర్ ఈ ప్రాంతానికి చాలా సుపరిచితులని తెలిపారు. ఆయన తండ్రి దివంగత సింహాద్రి సత్యనారాయణరావు 3 సార్లు ఎమ్మెల్యేగా, మంత్రిగా పనిచేశారని గుర్తుచేశారు. 1985 నుంచి 1999 మధ్య మూడుసార్లు అవనిగడ్డ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా గెలిచి.. దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రిగా పనిచేశారని తెలిపారు. సింహాద్రి చంద్రశేఖర్ ఇక్కడ ఎంపీగా గెలిస్తే.. మచిలీపట్నం పార్లమెంట్ పరిధిలోని 7 అసెంబ్లీ నియోజకవర్గాల్లోనూ మంచి జరుగుతుందని ఆకాంక్షించారు.

మొత్తం వైసీపీ 10 లిస్టులను పరిశీలిస్తే.. 75 అసెంబ్లీ స్థానాలకు, 22 పార్లమెంట్ స్థానాలకు ఇన్ ఛార్జిల జాబితాలను విడుదల చేసింది. మొదటి జాబితాలో 11 అసెంబ్లీ, సెకండ్ లిస్టులో 24 అసెంబ్లీ, 3 ఎంపీ, మూడో జాబితాలో 6 ఎంపీ, 15 అసెంబ్లీ, నాలుగో జాబితాలో 1 ఎంపీ, 8 అసెంబ్లీ, 5వ లిస్ట్ లో 4 ఎంపీ, 3 అసెంబ్లీ స్థానాలకు, ఆరవ జాబితాలో 4 పార్లమెంట్, 6 అసెంబ్లీ స్థానాలకు, ఏడవ లిస్ట్ లో 2 అసెంబ్లీ, 8వ లిస్టులో 2 ఎంపీ, 3 అసెంబ్లీ స్థానాలకు, 9వ జాబితాలో 1 పార్లమెంట్, 2 అసెంబ్లీ స్థానాలకు, తాజాగా విడుదల చేసిన 10వ జాబితాలో 1 అసెంబ్లీ, 1 పార్లమెంట్ స్థానాలకు సమన్వయకర్తలను ప్రకటించింది వైసీపీ.

# తగ్గేదేలేదు : నారా లోకేష్



● ప్రభుత్వం ఏర్పడిన 100 రోజుల్లో టిడ్కో ఇళ్లు పూర్తి ● లబ్ధిదారులతో గృహ ప్రవేశం చేయిస్తాం ● జగన్.. బీసీలకు ఏం చేశారో చెప్పాలి ● తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్


పుట్టపర్తి, కదిరి: తమ ప్రభుత్వం ఏర్పడిన మొదటి 100 రోజుల్లో టిడ్కో ఇళ్లు పూర్తి చేసి లబ్ధిదారులతో గృహ ప్రవేశం చేయిస్తామని తెదేపా జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ తెలిపారు. శ్రీ సత్యసాయి జిల్లా పుట్టపర్తి, కదిరిలో నిర్వహించిన శంఖారావం సభల్లో ఆయన మాట్లాడారు. తెదేపా బలం కార్యకర్తలని.. నాయకులు పార్టీ మారి వెళ్లినా పార్టీకి అండగా నిలబడేది వారేనని అన్నారు.

వైకాపా నాయకులు, కార్యకర్తలకు భూంభూం, ప్రెసిడెంట్ మెడల్ కావాలేమో.. తెదేపా కార్యకర్తలు మాత్రం పార్టీ అధ్యక్షుడి పిలుపు రా.. కదలిరా అంటే తరలివస్తారు. 2014లో కార్యకర్తల కోసం సంక్షేమ నిధి ఏర్పాటు చేశాం. ప్రమాదంలో చనిపోయిన ప్రతి కార్యకర్త కుటుంబానికి రూ.2 లక్షలు ఇస్తున్నాం. ఈ కార్యక్రమం ద్వారా ఇప్పటికి రూ.100 కోట్లు ఖర్చు పెట్టాం. పలువురు కార్యకర్తల పిల్లల్ని నా తల్లి నారా భువనేశ్వరి దత్తత తీసుకుని చదివిస్తున్నారు. నాకు అక్కా చెల్లెళ్లు, అన్నదమ్ములు లేరు.. కానీ ఎన్టీఆర్ నాకు 60 లక్షల మంది అక్కాచెల్లెళ్లు, అన్నదమ్ములను ఇచ్చారు.

తెదేపా నేతలు, కార్యకర్తలపై 2019 నుంచి 2024 వరకు అనేక అక్రమ కేసులు పెట్టారు. నాపైనా 22 కేసులు నమోదు చేశారు. జగన్‌కు ఆనాడే చెప్పా తగ్గేదే లేదని. చట్టాలను ఉల్లంఘించిన అధికారుల పేర్లు, వైకాపా నాయకుల పేర్లు రెడ్‌బుక్‌లో ఉన్నాయి. మేం ప్రజాధనాన్ని లూటీ చేయలేదు, మాయమాటలు చెప్పి అధికారంలోకి రాలేదు, పరదాలు కట్టుకుని తిరిగే వ్యక్తులం కాదు. గతంలో చంద్రబాబును అరెస్టు చేస్తే మొదట ఫోన్ చేసిన వ్యక్తి పవన్ కల్యాణ్. ఆయన ఒక అన్నగా నిలబడతానని నాకు చెప్పారు. ఆరోజు విమానంలో రావాలంటే అతనికి అనుమతి ఇవ్వలేదు. రోడ్డు మార్గంలో వస్తే అడ్డుకున్నారు. వైకాపా అరాచకాలు, ప్రజలపై వేధింపులు చూసి తట్టుకోలేకే పవన్ తెదేపాతో కలిసి వైకాపాను ఓడించాలని నిర్ణయించుకున్నారు అని లోకేశ్ అన్నారు. కదిరి సభలో లోకేశ్ మాట్లాడుతూ వైకాపా పాలనలో 26 వేల మంది బీసీలపై అక్రమ కేసులు పెట్టారని.. 300 మందిని హత్య చేశారని ఆరోపించారు. ఐదేళ్లుగా బీసీలకు ఏం చేశారో జగన్ చెప్పాలి. వాళ్లకు రావాల్సిన 30 సంక్షేమ కార్యక్రమాలను రద్దు చేశారు. బీసీ సబ్‌ప్లాన్ నిధులను వైకాపా ప్రభుత్వం పక్కదారి పట్టించింది. మేం అధికారంలోకి వచ్చాక బీసీల కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకొస్తాం. సబ్‌ప్లాన్ కింద ఐదేళ్లలో రూ.1.50 లక్షల కోట్లు ఖర్చు పెడతాం. ఆదరణ పథకం కింద రూ.5 వేల కోట్లు ఖర్చు పెట్టి పనిముట్లు అందిస్తాం అని నారా లోకేశ్ తెలిపారు.

# పొత్తులో ఎవరికి సీటు వచ్చినా గెలిపించాలి

● ఏపీ విస్తృత ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకునే నిర్ణయాలు ● అధిష్టానాలు తీసుకునే నిర్ణయాలను నాయకులు అర్థం చేసుకోవాలి ● కేడర్ అంతా కలిసి పనిచేసి విజయతీరాలు చేరాలి ● నేతలకు కార్యకర్తలకు తెదేపా అధినేత చంద్రబాబు సూచన



అమరావతి: జేపీతో () పొత్తు కోసం ఆ పార్టీ పెద్దలతో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు సంప్రదింపులు జరుపుతున్నారు. ఈ చర్చలు కీలక దశకు చేరుకున్నాయని, సీట్ల కేటాయింపుపై మాట్లాడుకుంటున్నారని తెలుస్తోంది. ఒకవైపు పొత్తుపై చర్చిస్తూనే మరోవైపు ఏపీలో రాజకీయ పరిణామాలు, పరిస్థితులపై చంద్రబాబు ఎప్పటికప్పుడు ఆరా తీస్తున్నారు. తాజాగా టీడీపీ సీనియర్ నేతలు, టికెట్ ఆశావహకులతో చంద్రబాబు ఫోన్‌లో మాట్లాడారు. పార్టీ నేతలు, వివిధ నియోజకవర్గాల ఇంచార్జ్‌లతో చంద్రబాబు వరుసగా మాట్లాడుతున్నారు. తొలి విడత అభ్యర్థుల సీట్ల ప్రకటన అనంతరం ఆయా నియోజకవర్గాల్లో పరిస్థితులపై అభ్యర్థులతో చంద్రబాబు నేరుగా చర్చిస్తున్నారు సీట్ల కేటాయింపు, అభ్యర్థుల ఎంపికకు సంబంధించి విస్తృత ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని తీసుకునే నిర్ణయాలను నాయకులు అర్థం చేసుకొని కలిసి పనిచేయాలని తెదేపా అధినేత చంద్రబాబు కోరారు. పార్టీ నేతలు, వివిధ నియోజకవర్గాల ఇన్‌ఛార్జిలతో అధినేత వరుసగా చర్చిస్తున్నారు. 12 నియోజకవర్గాల నేతలతో స్వయంగా మాట్లాడి ఎన్నికలకు సిద్ధం కావాలని దిశానిర్దేశం చేశారు.



పార్టీ నేతలు, వివిధ నియోజకవర్గాల ఇంచార్జ్‌లతో చంద్రబాబు వరుసగా మాట్లాడుతున్నారు. తొలి విడత అభ్యర్థుల సీట్ల ప్రకటన అనంతరం ఆయా నియోజకవర్గాల్లో పరిస్థితులపై అభ్యర్థులతో చంద్రబాబు నేరుగా చర్చిస్తున్నారు. విస్తృత ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని తీసుకున్న నిర్ణయాలను అర్థం చేసుకుని కలిసి పనిచేయాలని నాయకులకు చంద్రబాబు సూచిస్తున్నారు. 12 నియోజకవర్గాలకు చెందిన నేతలతో చంద్రబాబు స్వయంగా మాట్లాడి ఎన్నికలకు సిద్ధం కావాలని సూచనలు చేశారు. యర్రగొండపాలెంకు చెందిన పార్టీ నేతలు మన్నె రవీంద్ర, ఎరిక్సన్‌లతో చంద్రబాబు మాట్లాడారు. ఇద్దరు నేతలు కలిసి పనిచేయాలని సూచన చేశారు. ఇక పార్వతీపురం నియోజకవర్గానికి చెందిన విజయ్, మాజీ ఎమ్మెల్సీ జగదీశ్‌లు కలిసి పనిచేయాలని చంద్రబాబు కోరారు. పార్వతీపురంలో విజయ్‌ను గెలిపించేందుకు కృషి చెయ్యాలని జగదీశ్‌కు సర్ది చెప్పారు.

ఇక నంద్యాల నియోజకవర్గంలో భూమా బ్రహ్మానంద రెడ్డి, సీనియర్ నేత ఫరూక్‌లతో చంద్రబాబు మాట్లాడారు. ఫరూక్‌కు సహకరించాలని బ్రహ్మానంద రెడ్డికి టీడీపీ అధిపతి సూచన చేశారు. కళ్యాణ దుర్గంలో సీటు దక్కించుకున్న సురేంద్ర బాబుకు పూర్తి సహకారం అందించాలని ఉమా మహేశ్వర నాయుడు, హనుమంత రాయ చౌదరీలను చంద్రబాబు కోరారు. మరోవైపు కురుపాం నేత దత్తి లక్ష్మణ రావుతో కూడా చంద్రబాబు మాట్లాడారు. పార్టీ ఎంపిక చేసిన అభ్యర్థి తోయక జగదీశ్వరి గెలుపుకు కృషి చేయాలని సూచన చేశారు. చిత్తూరు జిల్లాకు చెందిన నేత, మాజీ ఎమ్మెల్యే ఏఎస్ మనోహర్‌తో కూడా చంద్రబాబు మాట్లాడారు. పార్టీ కోసం పనిచేయాలని సూచించారు. ఉంగుటూరు ఇంచార్జ్ గన్ని వీరాంజనేయులు, పిఠాపురం నేత వర్మ, పోలవరం టీడీపీ నేత బొరగం శ్రీనివాస్, నర్సాపురం నేత పొత్తూరి రామరాజు, కాకినాడ రూరల్‌లో పిల్లి సత్యనారాయణ మూర్తి, తాడేపల్లిగూడెం నేత వలవల బాబ్జీతో కూడా ఆయన మాట్లాడారు. పొత్తులో భాగంగా ఆయా నియోజకవర్గాల్లో ఎవరికి సీటు వచ్చినా గెలిపించేందుకు పనిచేయాలని సూచన చేశారు. సీటు దక్కని ప్రతి ఒక్కరికి పార్టీ న్యాయం చేస్తుందని ఆయన హామీ ఇచ్చారు. స్వయంగా చంద్రబాబు మాట్లాడడంతో పార్టీ కోసం పనిచేస్తామంటూ ఆయన నేతలు తమ అంగీకారాన్ని తెలిపారు

## కలలకు రెక్కలు



పత్తికొండ రూరల్: ఇంటర్ పూర్తయి ఉన్నత చదువులకు వెళ్లాలనే విద్యార్థినుల కోసం కలలకు రెక్కలు పథకాన్ని తీసుకొస్తామని తెదేపా అధినేత చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి ప్రకటించారు. నిజం గెలవాలి యాత్రలో భాగంగా కర్నూలు జిల్లా పత్తికొండలో ఆమె పర్యటిస్తున్నారు. ఈ సందర్భంగా యువతతో నిర్వహించిన కార్యక్రమంలో మాట్లాడారు. రానున్న తెదేపా-జనసేన ప్రభుత్వంలో ఈ స్కీమ్‌ను అమలు చేస్తామని తెలిపారు. ఇందులో భాగంగా ప్రొఫెషనల్ కోర్సులు నేర్చుకునే వారికి ప్రభుత్వ గ్యారంటీతో బ్యాంకు రుణాలు ఇవ్వనున్నట్లు చెప్పారు. వీటికి వడ్డీ పూర్తిగా ప్రభుత్వమే చెల్లించేలా పథకాన్ని రూపొందిస్తామని భువనేశ్వరి తెలిపారు.

శివాలయంలో ప్రత్యేక పూజలు

అంతకుముందు పత్తికొండ సమీపంలోని ఆర్ మండగిరి కొండపై ఉన్న శ్రీరామలింగేశ్వర ఆలయానికి భువనేశ్వరి వెళ్లారు. మహా శివరాత్రి సందర్భంగా ఆమె ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ అర్చకులు స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. భువనేశ్వరి వెంట జిల్లా తెదేపా అధ్యక్షుడు బీటీ నాయుడు, నియోజకవర్గ ఇన్‌ఛార్జ్ కేఈ శ్యాంబాబు ఉన్నారు.

## ప్రధాని మోడీకి ధన్యవాదాలు తెలిపిన డాక్టర్ కే లక్ష్మణ్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి; అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత ప్రధాని నరేంద్ర మోదీ దేశ మహిళలకు అశేష గౌరవం ఇస్తూ పెద్ద పీట వేశారు. ఇందులో భాగంగానే మహిళలకు బహుమతిగా ఉజ్వల గ్యాస్ కనెక్షన్లపై ఉన్నటువంటి 300 రూపాయల సబ్సిడీని మార్చి 2025 వరకు పొడిగిస్తున్నట్లు ప్రకటించారు.. అంతే కాకుండా ఉజ్వలేతర గ్యాస్ సిలిండర్ల పై కూడా 100 రూపాయలు తగ్గిస్తూ మహిళా దినోత్సవం సందర్భంగా నిర్ణయం తీసుకోవడం చాలా సంతోషకరమైన అంశం అని ప్రధానికి రాసిన లేఖలో పర్కొన్నారు. అలాగే ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు నారాయణ మూర్తి సతీమణి పద్మశ్రీ సుధామూర్తి ఇన్ఫోసిస్ ఫౌండేషన్, గేట్స్ ఫౌండేషన్ ప్రజా ఆరోగ్య విభాగాలల్లో కీలక పాత్ర పోషిస్తున్నారు. సంఘ సేవకురాలుగా మరియు కంప్యూటర్ ఇంజనీర్ గా జీవితాన్ని ప్రారంభించి అనేక అనాథ ఆశ్రయాలను స్థాపించి అభాగ్యులను ఆదుకుంటుంది. అలాగే గ్రామీణ అభివృద్ధికి తోడ్పాటును అందిస్తున్న సుదామూర్తి కి రాష్ట్రపతి కోటాలో ప్రధాని నరేంద్ర మోదీ రాజ్యసభకు నామినేట్ చేయడం మహిళలంతా గర్వించదగ్గ విషయం. సుధా మూర్తి సేవలు దేశానికి మరింత అవసరమని భావించిన ప్రధాని మోది స్త్రీ శక్తి కి ఇచ్చిన ప్రోత్సాహం ఇది అని ప్రశంసించారు.

## మహిళలకు కాంగ్రెస్ సముచితస్థానం



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మహిళలకు సముచిత స్థానం ఇచ్చే ఏకైక పార్టీ కాంగ్రెస్ పార్టీ అని సీనియర్ కాంగ్రెస్ నాయకులు బండి రమేష్ అన్నారు. మల్కాజిగిరి పార్లమెంట్ నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జిగా వ్యవహరిస్తున్న వనజ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొప్పిశెట్టి దినేష్ కుమార్ ఆధ్వర్యంలో సుమారు వందమంది తో కాంగ్రెస్ పార్టీలో చేరారు. నియోజకవర్గ ఇన్చార్జ్ బండి రమేష్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ సందర్భంగా బండి రమేష్ మాట్లాడుతూ రేవంత్ రెడ్డి నాయకత్వంలో పార్టీ బలోపేతానికి కృషి చేయడానికి ముందుకు వస్తున్న అందరికీ స్వాగతం పలుకుతున్నాం అని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీలు తోపాటు ఇతర అభివృద్ధి కార్యక్రమాలకు విశేష స్పందన రావడం హర్షణీయమని తెలిపారు. రాబోయే పార్లమెంటు ఎలక్షన్లో ప్రతి ఒక్కరూ కష్టపడి కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలను, అభివృద్ధి కార్యక్రమాలను ప్రజల్లోకి తీసుకువెళ్లి ప్రజలకు వివరించాలని సూచించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో చేరిన మహిళా నాయకురాలకు స్వాగతం పలికారు.

## కార్పొరేషన్ చైర్మన్‌లకు శ్రీరంగం అభినందన



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: రాష్ట్ర ప్రభుత్వ కార్పొరేషన్ చైర్మన్ గా నియమితులైన పలువురిని అభినందించారు. నూతనంగా భాద్యతలు పలు కార్పొరేషన్ చైర్మన్‌లను రాష్ట్ర కార్యాలయాల్లో టీపీసీసీ అధికార ప్రతినిధి డాక్టర్ సత్యం శ్రీరంగం కలిసి అభినందనలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ ఉబెదుల్ల కొత్వాల్ గారిని మరియు తెలంగాణ రాష్ట్ర క్రిస్టియన్ మైనార్టీ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్, తెలంగాణ రాష్ట్ర వక్ఫ్ బోర్డు చైర్మన్ సయ్యద్ అజ్మతుల్లా హుస్సేనిలను అభినందించారు. గత రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్షానికి పలు కార్పొరేషన్స్ అభివృద్ధి నోచుకోలేక పోవటం దురదృష్టకరం. కాంగ్రెస్ పార్టీ సినియర్స్, అపార అనుభవం కలిగిన వారిని కార్పొరేషన్ చైర్మన్ లను నియామకం చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డికి ప్రత్యేకంగా డాక్టర్ సత్యం శ్రీరంగం కృతజ్ఞతలు తెలిపారు.

## లీగల్ సెల్ కో ఆర్డినేటర్ చల్లా రామోదర్ రెడ్డి నియామకం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఎంసిసీ లీగల్ సెల్ జాతీయ కో-ఆర్డినేటర్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు హైకోర్టు న్యాయవాది చల్లా దామోదర్రెడ్డి సియన తులయ్యారు ఆయన నియామకాన్ని మొసీన్ జాతీయ కార్యదర్శి విపుల్ మహేశ్వర ప్రకటించారు. ఈ సందర్భంగా శుక్రవారం ఆయన డిడి కాలనీలోని తన కార్యాలయం. వికములతో మాట్లాడుతూ జాతీయ కో-ఆర్డినేటర్ తెలంగాణ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల కాంగ్రెస్ పార్టీకి సంబంధించిన కేసులను పర్యవేక్షణ చేయడం జరుగుతుం చన్నారు. కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ చైర్మన్ గా గతంలో దశాబ్ద కాలంగా పనిచేయడం జరిగిందని తెలిపాడు ఇటీవల జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారం లావడం కోసం తాను అందించిన సేవలను పార్టీ అధిష్టానం గురించి వడవ కల్పించనందుకు సంతోషంగా ఉందన్నారు. ఈ వడవికి న్యాయం చేసి పార్టీ అధిష్టానం ర్పించిన అవకాశాన్ని నిలబెట్టుకుంటామిన్నారు.



# కేటీఆర్‌కు మరో ప్రతిష్టాత్మక ఆహ్వానం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్:భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కు మరో ప్రముఖ ఆహ్వానం అందింది. దేశంలోనే అత్యుత్తమ ఇంజనీరింగ్ విద్యాసంస్థల్లో మొదటి వరుసలో నిలిచే ఐఐటి మద్రాస్ కేటీఆర్ ను తమ విద్య సంస్థలో జరిగే ఎంటర్ ప్రెన్యూరల్ సమ్మిట్ అనే ప్రముఖ కార్యక్రమంలో ప్రసంగించాల్సిందిగా ఆహ్వానించింది. ప్రతి ఏటా ఐఐటి మద్రాస్ ఆధ్వర్యంలో నిర్వహించే ఆంట్రపెన్యూరల్ ఫెస్టివల్ ఈ- సమ్మిట్ లో కీలకోపన్యాసం చేయాలని కోరింది. ఐఐటి మద్రాస్ లో ప్రతి ఏటా నిర్వహించే ఈ- సమ్మిట్ కు దేశ విదేశాల నుంచి అంట్రపెన్యూరల్ రంగంలో కీలకమైన వ్యక్తులను, సంస్థల అధిపతులను, పాలసీ మేకర్లను, ప్రముఖ వ్యక్తులను ఆహ్వానిస్తుంది. కేటీఆర్ కున్న అపారమైన అనుభవాన్ని పురస్కరించుకొని, భవిష్యత్తు అంట్రపెన్యూరల్ ఔత్సాహికులకు దిశా నిర్దేశం చేయాల్సిందిగా కేటీఆర్ కు పంపిన ఆహ్వానంలో ఐఐటి మద్రాస్ కోరింది. ఐఐటి మద్రాస్ విద్యార్థులు ప్రతిఏటా ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. దేశంలోనే అంతర్జాతీయ గుర్తింపు ఐఎస్ఓ సర్టిఫికేషన్ కలిగిన ఏకైక కార్యక్రమంలో నిలిచింది. రేపు, ఎల్లుండి జరగనున్న ఈ కార్యక్రమానికి హాజరై ప్రసంగించాల్సిందిగా కేటీఆర్ కు పంపిన ఆహ్వానంలో విజ్ఞప్తి చేశారు. ఈసారి ఈ కార్యక్రమానికి కేంద్రమంత్రి పీయూష్ గోయల్, ఇన్ఫోసిస్ వ్యవస్థాపకులు ఒకరైన క్రిస్ గోపాలకృష్ణన్, హెచ్ సి ఎల్ సహ వ్యవస్థాపకులు అజయ్ చౌదరి వంటి ప్రముఖులు ఈ కార్యక్రమంలో ప్రసంగించనున్నట్లు ఐఐటి మద్రాస్ తెలిపింది.



# కాంగ్రెస్ తొలి జాబితా

● మొదటి లిస్టులో రాహుల్ గాంధీ, శశిథరూర్, గీతా శివరాజ్ కుమార్, డీకే సురేష్ ● తెలంగాణ నుంచి నలుగురికి ఛాన్స్ ● జహీరాబాద్- సురేష్ కుమార్ షెట్కార్, ● మహబూబ్ నగర్-చల్లా వంశీచంద్ రెడ్డి, నల్గొండ- కుందూరు రఘువీర్ రెడ్డి, మహబూబాబాద్ (ఎస్టీ రిజర్వ్డ్)- పోరిక బలరామ్ నాయక్






తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: లోక్సభ ఎన్నికల షెడ్యూల్ విడుదల గడువు సమీపించింది. మార్చి రెండో వారంలో షెడ్యూల్ వెలువడటం ఖాయంగా కనిపిస్తోంది. ఈ పరిస్థితుల్లో కాంగ్రెస్ పార్టీ తొలి జాబితా వెలువడింది. మొత్తం 36 మందితో కూడిన జాబితా ఇది. ఇందులో రాహుల్ గాంధీ, శశిథరూర్, గీతా శివరాజ్ కుమార్, డీకే సురేష్.. వంటి సీనియర్ల పేర్లు ఉన్నాయి. రాహుల్ గాంధీ మరోసారి కేరళలోని వాయనాడ్ నుంచే లోక్సభకు పోటీ పడనున్నారు.తెలంగాణతో పాటు ఛత్తీస్గఢ్- 6, కర్ణాటక- 6, కేరళ- 15, మేఘాలయా-2, నాగాలాండ్-1, సిక్కిం- 1, త్రిపుర- 1 స్థానానికి అభ్యర్థుల పేర్లను ప్రకటించింది కాంగ్రెస్. కర్ణాటకలోని శివమొగ్గ లోక్సభ స్థానానికి శాండల్వుడ్ స్టార్ హీరో భార్య గీతా శివరాజ్ కుమార్, ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ తమ్ముడు డీకే సురేష్ వంటి నేతలు ఉన్నారు. తెలంగాణలో ప్రధాన రాజకీయ పార్టీలన్నీ ఈ ఎన్నికలను ఎదుర్కొనడానికి ముమ్మర కసరత్తు సాగిస్తోన్నాయి. గెలువు గుర్రాల వేటలో పడ్డాయి.తెలంగాణలో మొత్తం 17 లోక్సభ స్థానాలు ఉండగా, అత్యధికంగా బీఆర్ఎస్ ఖాతాలో ఉన్నాయి. తొమ్మిది స్థానాల్లో గులాబీ జెండా ఎగురుతోంది. నాలుగు చోట్ల బీజేపీ అభ్యర్థులు విజయం సాధించారు. మరో మూడింటిని కాంగ్రెస్ పార్టీ గెలుచుకుంది. ఏఐఎంఐఎం ఒక స్థానాన్ని నిలబెట్టుకుంది. ఈ సంఖ్యను భారీగా పెంచుకునే ప్రయత్నాల్లో ఉంది కాంగ్రెస్ పార్టీ. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో సాధించిన ఘన విజయాన్ని లోక్సభ పోలింగ్లోనూ కొనసాగించాలని భావిస్తోంది. అటు ప్రతిపక్ష భారత్ రాష్ట్ర సమితి ఇదే పట్టుదలతో ఉంది. అసెంబ్లీ ఎన్నికల్లో ఎదురైన పరాజయాన్ని అధిగమించేలా లోక్సభ స్థానాలను గెలుచుకోవడానికి కసరత్తు సాగిస్తోంది.

ఈ జాబితాలో తెలంగాణలో నాలుగు లోక్సభ స్థానాలకు అభ్యర్థులను ఖరారు చేసింది కాంగ్రెస్ పార్టీ అధిష్ఠానం. జహీరాబాద్- సురేష్ కుమార్ షెట్కార్, చెవెళ్ల- సునీత మహేందర్ రెడ్డి, నల్గొండ- కుందూరు రఘువీర్, మహబూబాబాద్ (ఎస్టీ రిజర్వ్డ్)- పోరిక బలరామ్ నాయక్ పేర్లు ఉన్నాయి. ఊహించినట్టే- మహబూబ్నగర్ లోక్సభ బరిలో చల్లా వంశీధర్ రెడ్డి,

## మంత్రాంగంలో మతలబు ఏమి!

● ఆసక్తికరంగా మారిన విమానాశ్రయంలో గురుశిష్యుల చర్చ ● తెలంగాణ , ఆంధ్ర ప్రదేశ్ రాజకీయాలపై సమాలోచనలు ● కీలకంగా మారిన అనూహ్య భేటీ ● తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్‌కు పరోక్ష సహకారం అందించిన టిడిపి● ఏపీ రాజకీయాల్లో రేవంత్ పాత్రపై చంద్రబాబు నాయుడు ప్రస్థావన?



తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలు విమానాశ్రయంలో కలుసుకున్న సందర్భంలో జరిగిన చర్చ ఆసక్తికరంగా మారింది. ఆంధ్రప్రదేశ్ లో జరుగుతున్న అసెంబ్లీ ఎన్నికల్లో రేవంత్ రెడ్డి ప్రచారం చేస్తారని భావిస్తున్నారు. ఈ క్రమంలోనే తన గురువు అయినా నారా చంద్రబాబు నాయుడుతో కొద్దిసేపు జరిపిన భేటీలో కీలకమైన అంశాలు ప్రస్తావనకు వచ్చాయని భావిస్తున్నారు. ఇప్పటికే తెలుగు రాష్ట్రాల్లో రాజకీయం ఆసక్తి కరంగా మారుతోంది. ఢిల్లీ కేంద్రంగా ఏపీలో ఎన్నికల పొత్తుల పైన చర్చలు జరుగుతున్నాయి. ఎన్డీఏలోకి టీడీపీ తిరిగి చేరటం ఖాయంగా కనిపిస్తోంది. ఎంపీ సీట్ల పైన రెండు పార్టీల మధ్య సర్దుబాటు ఫైనల్ కావాల్సి ఉంది. ఆ తరువాత అధికారికంగా పొత్తులపైన ప్రకటన వచ్చే ఛాన్స్ ఉంది. ఈ క్రమంలోనే పొత్తుల కోసం ఢిల్లీ వెళ్తున్న సమయంలో తెలంగాణ సీఎం రేవంత్ తో టీడీపీ అధినేత చంద్రబాబు మంత్రాంగం ఇప్పుడు చర్చనీయాంశంగా మారుతోంది. ఏపీలో ఈ సారి ఎన్నికలు చంద్రబాబుకు ప్రతిష్ఠాత్మకంగా మారుతున్నాయి. ఇప్పటికే జనసేనతో పొత్తు ఖాయమైంది. బీజేపీ తమతో కలిసి రావాలని చంద్రబాబు కోరుతున్నారు. ఢిల్లీ కేంద్రంగా బీజేపీ ముఖ్య నేతలతో చర్చలు చేస్తున్నారు. సీట్ల సర్దుబాటు పైన చర్చలు జరుగుతున్నాయి. అటు బీజేపీ ఇదే సమయంలో టీడీపీ తో ద్విముఖ వ్యూహం అమలు చేస్తోంది.

సొంతంగా పోటీకి సిద్దం అవుతూనే.. తాము కోరిన సీట్లను పొత్తులో భాగంగా దక్కించుకొనే ప్రయత్నాలు చేస్తోంది. ఇటు ఢిల్లీకి బీజేపీతో పొత్తు చర్చలకు వెళ్తున్న సమయంలోనే చంద్రబాబు బేగంపేట విమానాశ్రయంలో తెలంగాణ సీఎం రేవంత్ తో రెడ్డి తో సమావేశం అయినట్లు ప్రచారం సాగుతోంది. అటు రేవంత్ సైతం కాంగ్రెస్ ఎంపీ అభ్యర్దుల ఖరారు పైన చర్చల కోసం ఢిల్లీకి వెళ్లారు. ఆ సమయంలో ఇద్దరు నేతలు విమానాశ్రయంలో కలిసి ప్రస్తుత రాజకీయాలపైన చర్చలు చేసినట్లు చెబుతున్నారు. అయితే, బీజేపీతో పొత్తు కోసం ప్రయత్నిస్తూనే ఇటు రేవంత్ తో సమావేశం కావటం పైన సోషల్ మీడియా వేదికగా విమర్శలు మొదలయ్యాయి. 2018లో ఎన్డీఏ నుంచి బయటకు వచ్చిన తరువాత చంద్రబాబు కాంగ్రెస్ కు దగ్గరయ్యారు. నేరుగా రాహుల్ గాంధీ ఇంటికి వెళ్లి మద్దతు ప్రకటించారు. ఆ తరువాత కాంగ్రెస్ తో కలిసి ఎన్నికల సభల్లో పాల్గొన్నారు. మోదీకి వ్యతిరేకంగా ప్రచారం చేసారు. ఇప్పుడు తిరిగి ఎన్డీఏలోకి చేరాలని భావిస్తున్న సమయంలో ఈ భేటీ పైన రాజకీయంగా భిన్నాభిప్రాయాలు వ్యక్తం అవుతున్నాయి.



# ప్రగతి పథం

## నగర సిగలో డబుల్ డెక్కర్ కారిడార్

● జంట నగరాలు సహా అయిదు జిల్లాల ప్రజలకు ప్రయోజనం
● ఎన్‌హెచ్-44పై రూ.1,580 కోట్ల వ్యయంతో 5.320 కిలోమీటర్ల మేర నిర్మాణం
● నేడే పనులకు శంకుస్థాపన చేయనున్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

తెలంగాణ బ్యూరో ప్రతినిధి: హైదరాబాద్: జంట నగరాలతో పాటు ఉత్తర తెలంగాణలోని అయిదు జిల్లాల ప్రజలు, వాహనదారుల ట్రాఫిక్ కష్టాలు తీర్చేందుకు రాష్ట్ర ప్రభుత్వం నడుంబిగించింది. జాతీయ రహదారి (ఎన్హెచ్)-44పై దశాబ్దాలుగా ఎదుర్కొంటున్న వాహనదారుల కష్టాలకు చరమగీతం పాడేందుకు రూ.1,580 కోట్ల వ్యయంతో చేపట్టనున్న 5.320 కిలోమీటర్ల మేర కారిడార్ నిర్మాణానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కండ్లకోయ జంక్షన్ సమీపంలో శనివారం శంకుస్థాపన చేయనున్నారు. ఈ ఎలివేటెడ్ కారిడార్ పై తర్వాత మెట్రో మార్గం నిర్మించనున్నారు. ఈ రకంగా నగరంలో తొలి డబుల్ డెక్కర్ కారిడార్కు నాంది ప్రస్థానం ప్రారంభం కానుంది. హైదరాబాద్, సికింద్రాబాద్తో పాటు మేడ్చల్-మల్కాజిగిరి, మెదక్, కామారెడ్డి, నిర్మల్-ఆదిలాబాద్ మీదుగా సాగే ఎన్హెచ్-44పైన జంట నగరాల్లో విపరీతమైన వాహన రద్దీతో నగర ప్రజలు, ప్రయాణికులు నిత్యం పలు అవస్థలు పడుతున్నారు. ఈ మార్గంలో సికింద్రాబాద్లో రహదారి విస్తరణ, ఎలివేటెడ్ కారిడార్కు కంటోన్మెంట్ ప్రాంతంలోని నిబంధనలు ఆటంకంగా మారాయి. సమస్య పరిష్కారానికి గత పాలకులు చిత్తశుద్ధి చూపకపోగా, వ్యక్తిగత అహం, రాజకీయ ప్రయోజనాలే పరమావధిగా భావించడంతో రక్షణ శాఖ నుంచి అనుమతులు సాధించలేకపోయారు. 2019లో మల్కాజిగిరి ఎంపీగా ఎన్నికైన రేవంత్ రెడ్డి ఆ మరుక్షణం నుంచే ఈ విషయంపై ప్రత్యేక దృష్టి సారించారు. సికింద్రాబాద్ ప్రాంతంలో రహదారుల విస్తరణ, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి రక్షణ శాఖ భూములు రాష్ట్ర ప్రభుత్వానికి బదలాయించాలని, ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి అనుమతులు మంజూరు చేయాలని రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్కు విజ్ఞప్తి చేశారు. పార్లమెంట్లో రక్షణ శాఖ స్టాండింగ్ సభ్యునిగా ఉన్న రేవంత్ రెడ్డి ఆ కమిటీ సమావేశాల్లోనూ కంటోన్మెంట్ ప్రాంతంలో రహదారుల విషయంలో ప్రజలు, వాహనదారులు పడుతున్న ఇబ్బందులపై చర్చను కొనసాగించేవారు.

ఇటీవల శాసనసభ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం.. ముఖ్యమంత్రిగా రేవంత్ రెడ్డి బాధ్యతలు స్వీకరించడంతో ఈ అంశంపై ఆయన ప్రత్యేక దృష్టి సారించారు. ఢిల్లీలో రక్షణ శాఖ మంత్రి రాజ్నాథ్ సింగ్ను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ ఏడాది జనవరి అయిదో తేదీన స్వయంగా కలిసి రాజధాని నగరంలో కంటోన్మెంట్ ప్రాంతంలో రహదారుల విస్తరణ రక్షణ శాఖ భూములు తమకు అప్పగించాలని, ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణానికి అనుమతులు ఇవ్వాలని కోరారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విజ్ఞప్తికి స్పందించిన రక్షణ శాఖ ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి అంగీకరిస్తూ మార్చి ఒకటో తేదీన రాష్ట్ర ప్రభుత్వానికి లేఖ పంపింది. వెంటనే రంగంలోకి దిగిన రాష్ట్ర ప్రభుత్వం ఎలివేటెడ్ కారిడార్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది.

**ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణం ఇలా...**

ఎన్హెచ్-44పై సికింద్రాబాద్లోని ప్యారడైజ్ జంక్షన్ నుంచి మొదలై తాడ్బండ్ జంక్షన్, బోయినపల్లి జంక్షన్ మీదుగా డెయిరీ ఫాం రోడ్డు వద్ద ముగుస్తుంది. ఈ మొత్తం కారిడార్ పొడవు 5.320 కిలోమీటర్లు. ఇందులో ఎలివేటెడ్ కారిడార్ 4.650 కిలోమీటర్లు ఉంటుంది. అండర్ గ్రౌండ్ టన్నెల్ 0.600 కి.మీ ఉంటుంది. మొత్తం 131 పియర్స్ (స్తంభాలు) ఉంటాయి. మొత్తం ఆరు వరుసల్లో ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తారు. ఎలివేటెడ్ కారిడార్పైకి రాకపోకలు సాగించేందుకు వీలుగా బోయినపల్లి జంక్షన్ సమీపంలో ఇరువైపులా (0.248 కి.మీ. వద్ద), (0.475 కిలోమీటర్ వద్ద) రెండు చోట్ల ర్యాంపులు నిర్మిస్తారు... ఇది పూర్తయిన తర్వాత ఈ ఎలివేటెడ్ కారిడార్పై మెట్రో మార్గం నిర్మించనున్నారు. ఫలితంగా ఆ మార్గంలో ప్రయాణం మరింత క్షేమంగా, వేగంగా, సుఖవంతంగా సాగనుంది.

**ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంతో ప్రయోజనాలు**

ఎలివేటెడ్ కారిడార్ నిర్మిస్తున్న ప్రాంతంలో ప్యారడైజ్ జంక్షన్ వద్ద రోజుకు సగటున 1,57,105 వాహనాలు (ప్యాసింజర్ కార్ యూనిట్ ఫర్ డే -పీసీయూ) పయనిస్తుంటే, ఓఆర్ ఆర్ జంక్షన్ సమీపంలో 72,687 వాహనాలు పయనిస్తున్నాయి. ఇరుకైన రహదారి కావడం, ఇంత పెద్ద మొత్తంలో వాహన రాకపోకలతో నిత్యం వాహనదారులు, ఆయా ప్రాంతాల ప్రజలు నిత్యం నానా అవస్థలు పడుతున్నారు. తరచూ రహదారి ప్రమాదాలతో పలువురు ప్రాణాలు కోల్పోతున్నారు. క్షతగాత్రులవుతున్నారు.

అత్యవసర సమయాల్లో గమ్యాన్ని చేరుకోలేక ప్రయాణికులు తీవ్ర ఒత్తిడి, అసహనానికి గురవుతున్నారు. వాహన రద్దీతో గంటలకొద్ది ట్రాఫిక్ నిలిచి పోతుండడంతో ఇంధనానిని భారీగా వ్యయం అవుతోంది. ఎలివేటెడ్ కారిడార్ నిర్మాణంతో సమయం కలిసిరావడంతో పాటు ఇంధనంపై అయ్యే వ్యయం తగ్గుతుంది. ప్రమాదాల సంఖ్య తగ్గిపోనుంది.

## తెలంగాణలో కాంగ్రెస్ అభ్యర్థులు వీరే

● తొలి లిస్టులో నలుగురికి చాన్స్ ● ప్రకటించిన ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసి వేణుగోపాల్ ● మొదటి లిస్టులో పేరున్న చేవెళ్ల అభ్యర్థి సునీత రెడ్డి టికెట్ పెండింగ్

తెలంగాణ బ్యూరో ప్రతినిధ్: కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన తొలి జాబితాలో తెలంగాణ రాష్ట్రం నుంచి నలుగురికి స్థానం దక్కింది. మహబూబ్నగర్ నియోజకవర్గం నుంచి వంశి చంద్ రెడ్డి కి కేటాయించారు. అదేవిధంగా మహబూబాబాద్ నుంచి మాజీ కేంద్రమంత్రి పోరిక బలరాం నాయక్, జహీరాబాద్ నుంచి సురేష్ షేత్కర్, నల్గొండ నుంచి రఘువీర్ రెడ్డి కి మొదటి జాబితాలోనే చోటు దక్కింది. ఇదిలా ఉండగా మొదటి జాబితాలో చేవెళ్ల నుంచి సునీత మహేందర్ రెడ్డి పేరును ప్రకటించారు. మళ్లీ సాయంత్రం అయ్యేసరికి ఆ పేరు మిస్ అయింది .మహబూబ్నగర్ నుంచి వంశి చంద్ రెడ్డి పేరుతో మళ్లీ ఇంకొక ప్రకటన విడుదలైంది.



**సుదీర్ఘ రాజకీయ జీవితం:** నల్గొండ లోక్సభ నియోజకవర్గం నుంచి ఎంపీ టికెట్ దక్కించుకున్న రఘువీర్ రెడ్డి మాజీమంత్రి జానారెడ్డి కి తన త. డిగ్రీ వరకు చదివిన రఘువీర్ రెడ్డి కి భార్య , ఇద్దరు పిల్లలు ఉన్నారు. 2009లో యూత్ కాంగ్రెస్ రాష్ట్ర మెంబర్ గా, 2014లో పిసిసి సభ్యుడిగా, 2018లో మళ్లీ పిసిసి సభ్యుడిగా, 2021లో పిసిసి ప్రధాన కార్యదర్శిగా పని చేశారు.2019లో జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో ఆయనకు మిర్యాలగూడ నుంచి టికెట్ మిస్ అయింది.




**కాంగ్రెస్ పట్ల అంకితభావం**

కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడిగా పేరున సురేష్ కుమార్ శే ట్కర్ కు జహీరాబాద్ నుంచి టికెట్ దక్కింది. లింగాయత్ బిసి డి గ్రూప్ కు చెందిన సురేష్ కుమార్ ఒకసారి ఎమ్మెల్యేగా మరొకసారి జహీరాబాద్ ఎంపీగా పనిచేశారు. మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడిగా పనిచేశారు అదేవిధంగా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా కూడా విజయవంతంగా పనిచేశారు. పార్టీ పట్ల నిబద్ధత అంకితభావంతో ఆయన పనిచేస్తున్నారు.



**మహబూబాబాద్ లో బలరాం నాయక్**

కాంగ్రెస్ పార్టీలో సీనియర్ నాయకుడైన పోరిక బలరామ్ నాయక్ కు అధిష్టాన వర్గం మహబూబాబాద్ ఎస్టి రిజర్వుడ్ నియోజకవర్గాన్ని కేటాయించడం జరిగింది. కేంద్ర మంత్రిగా అందరికీ ఆయన సుపరితులు. ములుగు మండలంలోని మదనపల్లెకు చెందిన బలరాం నాయక్ ఎంపీగా మహబూబాబాద్ నుంచి తెలుసు కేంద్ర మంత్రివర్గంలో పనిచేశారు. టిపిసిసి ఉపాధ్యక్షుడిగా ,కార్యదర్శిగా ,కార్యక్రమాల అమలు కమిటీ నేతగా జాతీయస్థాయిలో, రాష్ట్రస్థాయిలో పనిచేశారు.



**యూత్ నేతగా వంశీ చంద్ రికార్డు**

మహబూబాబాద్ లోక్సభ నియోజకవర్గం నుంచి ఎంపీ టికెట్ సాధించిన చల్లా వంశీచంద్ రెడ్డి ఎంబిబిఎస్ లో పేట్టబద్రులు .రాష్ట్ర కాంగ్రెస్ కార్యదర్శిగా ,రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షుడిగా, ఎన్ఎస్యుఐ అధ్యక్షుడిగా పని చేశారు. వివిధ పార్టీ స్థాయిలలో సేవలు అందించారు .ప్రస్తుతం కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ప్రత్యేక ఆహ్వానితులుగా ఉన్నారు.

## పాతబస్తీకి కొత్త హంగులు

● కులీ కుతుబ్ షాహీ నుంచి నిజాం వరకు నగర అభివృద్ధికి కృషి చేశారు ● నగర ప్రతిష్ఠను నిలబెడతాం
● ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి
● పాతబస్తీలో మెట్రో ప్రాజెక్టు పనులకు శ్రీకారం

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: కులీ కుతుబ్ షాహీ నుంచి నిజాం వరకు నగర అభివృఎద్ధికి కృఎషి చేశారని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. హైదరాబాద్ నగర ప్రతిష్టను నిలబెట్టడానికే మేం మరిన్ని అభివృఎద్ధి కార్యక్రమాలతో ముందుకెళుతున్నాం అని పేర్కొన్నారు. శుక్రవారం ఆయన పాతబస్తీలో మెట్రో రైలు పనులకు అధికారికంగా శ్రీకారం చుట్టారు .ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ... ఙ ఎన్నికలు వచ్చినప్పుడే రాజకీయాలు,మిగతా సమయంలో అభివృఎద్ధిపైనే మా దృఎష్టి అన్నారు. ఇది ఓల్డ్ సిటీ కాదు.. ఇది ఒరిజినల్ హైదరాబాద్ సిటీ అన్నారు. ఒరిజినల్ సిటీని పూర్తిస్థాయిలో అభివృఎద్ధి చేసేందుకు మేం కృఎషి చేస్తున్నాం అని ముఖ్యమంత్రి ప్రకటించారు.మూసీ పరివాహక ప్రాంతాన్ని అభివృఎద్ధి చేసేందుకు మాస్టర్ ప్లాన్ రూపొందిస్తున్నాం. ఇందుకోసం ఇప్పటికే లండన్ థెమ్స్ నగరాన్ని అక్బరుద్దీన్ తో కలిసి సందర్శించాం.పేద, మధ్యతరగతి ప్రజల కోసం మెట్రో ఫెజ్-2 ను తీసుకొస్తున్నాం.ఒవైసీ హాస్పిటల్, చాంద్రాయణగుట్ట, మైలార్ దేవర్ పల్లి నుంచి ఎయిర్ పోర్టు వరకు మెట్రోరైలు ప్రాజెక్టు విస్తరణ చేయనున్నాం.చాంద్రాయణగుట్టలో మెట్రో జంక్షన్ ను ఏర్పాటు చేయబోతున్నాం.చంచల్ గూడ జైలును తరలించి విద్యార్థుల కోసం పాఠశాల, కళాశాలలు నిర్మిస్తాం..హైదరాబాద్ సిటీలోప్రతీ గల్లీని అభివృఎద్ధి చేసే బాధ్యత మాది.మైనారిటీల కోసం 4శాతం రిజర్వేషన్ అమలు చేసిన ఘనత కాంగ్రెస్ ది.రాష్ట్రంలో పదేళ్లు కాంగ్రెస్ అధికారంలో ఉంటుంది.ఇచ్చిన మాట ప్రకారం హైదరాబాద్ నగరాన్ని, రాష్ట్రాన్ని అభివృఎద్ధి చేసి చూపిస్తాం.గండిపేట నుంచి నగరంలోని 55కి.మీ ల పరిధిలో మూసీ నదీ పరివాహక ప్రాంతాన్ని సుందరంగా తీర్చిదిద్దుతాంఅని ముఖ్యమంత్రి ప్రకటించారు. హైదరాబాద్ పార్లమెంటు సభ్యుడు అసదుద్దీన్ ఓవైసీతోపాటు పలువురు మంత్రులు ,ఎమ్మెల్యేలు, అధికార యంత్రం కూడా పెద్ద ఎత్తున ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది.

# మతసామరస్యం కోసం కఠిన చట్టాలు

● పార్లమెంట్‌లో ఆమోదించండి ● ప్రధానిని కోరిన ఆల్ ఇండియా నేషనల్ రక్ష సేన ● రాజకీయ పార్టీలు ఓట్లు దండుకునేవిగా తయారయ్యాయి అంటూ మండిపాటు ● పెడ ధోరణుల అంతానికి చైతన్యమే విరుగుడు ● ఆ దిశగానే దేశవ్యాప్త కార్యక్రమాలు ● మహమ్మద్ షాహెద్ ఖాన్, జి.రామకృష్ణ




తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: మతసామరస్యానికి భంగకరం కలిగించే వారిపై కఠిన చర్యలు తీసుకునేందుకు పార్లమెంటులో కఠినమైన చట్టాన్ని రూపొందించాలని ఆల్ ఇండియా నేషనల్ రక్షా పార్టీ ప్రధానమంత్రి నరేంద్ర మోడీని కోరింది. ఈ మేరకు పార్లమెంటులో కఠినమైన చట్టాలను ఆమోదించాలి అని పేర్కొన్నారు. ఆల్ ఇండియా నేషనల్ రక్ష సేన పార్టీని జాతీయ వ్యాప్తంగా బలోపేతం చేయడం జరుగుతుందని పార్టీ వ్యవస్థాపక అధ్యక్షుడు మహమ్మద్ షాహెద్ ఖాన్ వెల్లడించారు. మతసామరస్యాన్ని కాపాడటమే లక్ష్యంగా ప్రజలలో చైతన్య తెచ్చేందుకు దేశవ్యాప్తంగా తమ కార్యకలాపాలు ఉంటాయని ఆయన పేర్కొన్నారు. హైదరాబాదులోని పార్టీ కార్యాల యం మీడియా ప్రతినిధుల సమావేశంలో శుక్రవారం ఆయన మాట్లాడుతూ... ప్రస్తుత రాజకీయ వ్యవస్థలు ఓట్లు దండుకునే విధంగా మారిపోయాయని ఆరోపించారు. ప్రజలలో చైతన్య వస్తే స్వార్థ చింతనతో కూడిన రాజకీయాలకు , వ్యవస్థకు చెక్ పెట్టవచ్చు అని అన్నారు.డైనమిక్ ఎల్లప్పుడూ మారుతున్న రాజకీయ దృఎశ్యంలో మార్పును ప్రోత్సహించడానికి తమ పార్టీ ముందుకు వచ్చిందని, అత్యంత ముఖ్యమైన విలువలతో ప్రోత్సహించడానికి కట్టుబడి ఉందని ఆయన తెలిపారు. పార్టీ మెంబర్షిప్ డ్రైవ్ ప్రస్తుతం జరుగుతున్నదని, తమ వద్ద సభ్యత్వం తీసుకోదల్చిన వారంు ముందుకొచ్చి ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. 11 మంది సభ్యులుగా రండి, మీకు అన్ని అధికారాలను ఇస్తామని ఆయన చెప్పారు.

తమ పార్టీకి అఖిల భారత స్థాయిలో కమిటీలు కూడా వేయడం జరుగుతుందని షాహెద్ ఖాన్ ప్రకటించారు.పార్లమెంట్ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. నార్త్ ఢిల్లీ లోక్సభ నియోజకవర్గం నుంచి రెండుసార్లు ఎంపీగా పోటీ చేసినట్టు చెప్పారు. నాలుగు నెలల క్రితం ప్రారంభించిన ఆల్ నేషనల్ రక్షా సేన పార్టీకి ప్రజల నుంచి మంచి స్పందన లభిస్తుందని చెప్పారు. సమీప భవిష్యత్తులో తమ పార్టీని దేశంలో తిరుగులేని శక్తిగా తీర్చిదిద్దుతామని అన్నారు.

**పూర్తి రక్షణ కల్పించండి**

హిందూ దేవాలయాలకు పూర్తి రక్షణ కల్పించాలని ఆల్ ఇండియా నేషనల్ రక్ష సేన పార్టీ జాతీయ అధ్యక్షులు జి. రామకృఎష్ణ కోరారు. హిందు, ముస్లింలు, క్రిస్టియన్ లు, సి, ఇతర అన్ని మతాలవారు సోదర భావంతో కలిసి మెలిసి ఉండాలని పిలుపునిచ్చారు .తమ పార్టీలో చేరిన వారికి గౌరవం కల్పిస్తామని చెప్పారు. పార్టీ లోనికి యువతను ఆకర్షించడం జరుగుతుందని రామకృఎష్ణ అన్నారు. పార్టీలో చేరాలని అనుకునే వారికి పార్టీ ఎప్పుడూ స్వాగతం పలుకుతూనే ఉంటుందని ఆయన తెలిపారు. తమ పార్టీ ఢిల్లీ, మహారాష్ట్ర , హర్యానా, తెలంగాణ , హర్యానా వంటి ఇతర రాష్ట్రాల్లో పోటీ చేస్తుంద ని సాహెద్ ఖాన్ మరియు రామకృఎష్ణ వెల్లడించారు.పార్టీ అభ్యర్థులను లోకసభ ఎన్నికల్లో పోటీ చేయిస్తుందని, ఎన్నికల కథన రంగంలోకి దిగడం ద్వారా తమ పార్టీ సిద్ధాంతాలను ప్రజలలోకి బాగా ప్రాచుర్యం కల్పిస్తామని ఆయన తెలిపారు. ఆసక్తిగల అభ్యర్థులను స్వాగతిస్తున్నామని ఆయన చెప్పారు. పూర్తి వివరాల కోసం 09319614249, 09319606744 ఫోన్ నెంబర్లను సంప్రదించాలని ఆయన కోరారు.

## మతసామరస్యానికి పెద్దపీట

● రేపు రాజధానిలో భాయిచారా యాత్ర ● ప్రశాంత వాతావరణంను కలుషితం చేసే శక్తులకు చెక్ పెట్టేందుకేనంటున్న నిర్వాహకులు

తెలంగాణ బ్యూరో ప్రతినిధి హైదరాబాద్: హిందూ ముస్లింలు భాయి భాయి అనే వినూత్నమైన జాతీయ దృఎక్పథంతో కూడిన నినాదంతో ఈ నెల 10వ తేదీన భాయిచారా యాత్ర ను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నారు. రాజధాని నగర శివారులోని ఎల్బీనగర్ చౌరస్తా నుంచి ఉదయం 11 గంట లకు ప్రారంభమయ్యే ఈ యాత్ర సైఫాబాద్ లోని ఆల్ ఇండియా నేషనల్ రక్ష సేన కార్యాలయం వరకు కొనసాగుతుంది. త్వరలో ఎన్నికలు జరగ నున్న నేపథ్యంలో రాజకీయ పార్టీలు తమ స్వార్థం కోసం ఓట్ల ఆర్జనే లక్ష్యంగా ప్రశాంతంగా ఉన్న సమాజంలో కలుషిత వాతావరణాన్ని సృష్టించే అవకాశాలు ఉన్నాయని భావిస్తున్న నేపథ్యంలో భాయిచార యాత్రకు విశేషమైన ప్రాధాన్యత ఉంది.

సూర్య
హైదరాబాద్
శనివారం
9 ఫిబ్రవరి 2024



# సంపాదకీయం

editpage@suryaa.com

ప్రతి మనిషి పుట్టుక దైవ కృపతోనే దైవత్వం మిళితమై సంభవిస్తుంది. భూమ్మీద పడ్డ మరుక్షణం నుంచి తల్లి పాల నుంచి కక్షుద్బాధ తీర్చుకోవాలని, కనపడ్డ ప్రతిదాన్ని పొందాలని, దాన్ని గురించి తెలుసుకోవాలని, స్పృశించాలని తపన, కల్మషం లేని హృదయంతో అందరికీ ముద్దులు మూటగట్టే పసితనమే ఓ దైవ స్వరూపం. దైవం ప్రసాదించిన జన్మతో తల్లి గర్భగుడినుండి జన్మించి జీవిత ప్రయాణపు పడవనెక్కి ఈ సంసార సాగరంలో ఆవలి తీరం చేరడానికి పసితనం నుండే ఆరాటం ప్రారంభమవుతుంది. ఒకే రూపంగా ఒకే దైవంగా, ఒకే భావంగా బ్రతకమని జన్మనిచ్చిన దైవం గురించి తెలియజెప్పే బోధనలు కరువై బాల్యంలోనే భావ విచ్ఛిన్నమే బహు రూప భగవత్ చిహ్నాలుగా బ్రతుకు దెరవు విజ్ఞానంకోసం వెంటపడి వెంపర్లాడుతాం. సంపాదించిన విజ్ఞానాన్ని వెంటనే ఆదాయపు వనరుగా మార్చుకునే తాపత్రయంలో ఉద్యోగాల వేటలో తల్లిదండ్రులకు, బంధువులకు, ఆత్మీయులందరికీ దూరంగా ఉండేందుకైనా సిద్ధపడుతూ మానవజన్మ ప్రసాదించిన దైవం ఉనికిని మర్చిపోయి జీవిత నావాకు భావ రంధ్రాలను మనకై మనమే కల్పించుకుంటాం, కడలిలో మునగడానికి నావ సిద్ధంగా ఉంటే కష్టమెదురైనందుకు మరలా దైవాన్నే దూషిస్తాం. మనం చదువుకున్న చదువుల్లో రవ్వంతైనా దైవ ప్రాశస్త్యం గురించి ప్రస్తావలేకపోవడం, మాతృత్వం, మాతృభాష, ప్రకృతి, కర్మఫలం గురించి, పరమాత్మ ఉనికిని పాఠ్యాంశాల్లో తెలియజెప్పకపోవడంతో మనం ప్రారంభించిన జీవిత ప్రయాణం లక్షలకు దగ్గరగా లక్ష్యానికి దూరంగా జరుగుతోంది. కిరీటం పెట్టుకున్నవాళ్ళందరూ దేవుళ్లు కానట్లే గుడికి వెళ్ళేవాళ్ళందరూ భక్తులు కాలేరు. ఎవరి భావనలో ఏ రూపాన్ని తలుచుకున్నా దైవంలా, భాషలోని ఏ పదం పలికినా ఒకే భావంలా ఉండి, ఏ మతం, ఏ కులం, ఏ వర్గం ఏ దైవాన్ని పూజించినా లోక

## దైవం మానుష రూపేణా..!

కళ్యాణమొక్కటే లక్ష్యం కావాలి. ప్రపంచంలోని సమాజమంతా ఒకే వసుధైక కుటుంబమనే భావన వేళ్ళూనుకోవాలి. తెల్లవారితే వెలుగులు విరజిమ్ముతూ దివ్య తేజంతో ప్రకాశిస్తూ ఆరోగ్యాన్ని ప్రసాదిస్తున్న సూర్యుణ్ణి, రాత్రైతే చల్లని విరిజల్లు లాంటి వెన్నెల విరాజిల్లుతూ ప్రశాంతతను చేకూర్చే చంద్రుణ్ణి, మనం బ్రతకడానికి నివాసాలను, నీటిని, ప్రాణవాయువును అందిస్తున్న ప్రకృతిని ప్రత్యక్ష దైవాలుగా భావించిననాడు మనం వాస్తవ దైవత్వానికి దగ్గరగా ఉన్నట్లే. కంటికి కనపడని దైవానికి కూడా కులమతాలను అంటగట్టి దైవత్వాన్ని, దైవ భావాన్ని పర్వ పర్వాలుగా విడదీసి విపరీత పోకడలను ప్రదర్శిస్తున్న సమాజంలో సద్భావన లోపించి ప్రబలుతున్న సంకుచితతత్వాన్ని నిర్ద్వందంగా నియంత్రించే శక్తులు ఉద్భవించాలి. తాము నమ్ముకున్న లక్ష్యం కోసం, తాను బ్రతుకుతున్న దేశంకోసం, దైవ సాంప్రదాయ భావనలను, సమైక్య జాతీయ భావలను నింపి లోక కళ్యాణం కోసం ప్రాణాలర్పించిన వారి బాటలో ప్రయాణించే ఎవరిన్నైనా మనం దైవం మానుష రూపేణా అని భావించవచ్చు.

## ఓటుకి నోటు నేరమే

సుప్రీంకోర్టు చట్ట సభల్లో సభ్యుల ప్రవర్తన పై కీలక తీర్పు వెలువరించింది. చట్ట సభల్లో లంచం తీసుకుని ప్రశ్నలు వేయడం,ఓటు వేయడం లాంటి పనులు నేరం క్రిందకు వస్తాయని,ఈ విషయంలోఎంపీ,ఎమ్మెల్యే, ఎమ్మెల్సీ లకు చట్టం నుండి ఎలాంటి మినహాయింపులు ఉండవని తేల్చి చెప్పింది. సభ్యులకు పార్లమెంట్ కల్పిస్తున్న ప్రత్యేక రక్షణలు వారిని అవినీతి సంభందిత కేసుల నుండి రక్షించడానికి ఉద్దేశించినవి కావంటూ తెలిపింది. చట్ట సభల్లో భయమూ వత్తిడి లేకుండా స్వేచ్ఛగా అభిప్రాయం తెలపడానికి రాజ్యాంగం సభ్యులకు ప్రత్యేక రక్షణ కల్పించడం జరిగింది. ఆ హక్కుని అన్వయించి కొన్ని అవినీతి కార్య క్రమాలకు పాల్పడిన ఉదంతాలు అప్పుడప్పుడూ వెలుగు చూస్తున్నాయి. అందులో ముఖ్యమైనది లంచం తీసుకుని ప్రశ్నలు అడగడం. లేదా ముడుపులు తీసుకుని ఓటు వేయడం. గతంలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు కూడా ఈ ధోరణి పెరగడానికి ఒక కారణం. మాజీ ప్రధాని పీవీ నరసింహారావు తన మైనారిటీ ప్రభుత్వాన్ని కొంత మంది సభ్యులకు లంచం ఇచ్చి అనుకూలంగా ఓటేయించుకుని నిలబెట్టుకున్నారు. అప్పుడు లంచం తీసుకున్న ఆ సభ్యులు నేరం చేసినట్టు కాదని,సభలో వారి ప్రవర్తన పై నిర్ణయం తీసుకునే అధికారం ఆ సభకు మాత్రమే ఉందని సుప్రీం ధర్మాసనం నాడు అభిప్రాయ పడింది. నేడు ఆ తీర్పుని పూర్వపక్షం చేస్తూ వెలువరించిన తీర్పు ఒక మంచి పరిణామం. చట్ట సభల్లో సభ్యులు వారి అభిప్రాయం స్వేచ్ఛగా తెలపడానికి మాత్రమే ప్రత్యేక రక్షణ. కానీ అదే అభిప్రాయం లేదా ప్రశ్న లేదా ఓటు అవినీతి కి పాల్పడి వెలువరిస్తే, వ్యవస్థ ఆ అవినీతి పై తీసుకునే చట్టబద్దమైన చర్యల నుండి ఎలాంటి మినహాయింపులు లేవు. అందరితో సమానమే. ఈ తీర్పు ఆరోగ్య కరమైన పార్లమెంటరీ సంప్రదాయాలకు ఊతమిస్తుందని నమ్మకం.

డా. డి.వి.జి. శంకరరావు,మాజీ ఎంపీ.
9440836931.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది
చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి
గానీ పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H.
NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society
Opp: Hi-Tech City, Hyderabad - 500 072.

# ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు జనరల్ కేటగిరి కులాలకి మాత్రమేనా?


భాస్కర్ యలకంటి
8919464488

■ పేదలపై కులం పేరుతో ప్రభుత్వం వివక్ష చూపినట్లే ■ ఆర్థిక ప్రమాణాల ఆధారంగా అగ్రవర్ణ పేదలకు రిజర్వేషన్లు ■ అగ్రవర్ణ పేదలను గుర్తించడానికి శాస్త్రీయమైన కసరత్తు ఏదీ ■ కాకా కాలేల్కర్ కమిషన్ సంప్రదాయ కుల సోపానంపదృష్టి లేదు ■ విద్యా, ఉద్యోగాలలో రాష్ట్రాలు పలువిధాలుగా రిజర్వేషన్ కోటా అమలు

ఇటీవల అడ్వకేట్స్ యూనియన్ ఫర్ డెమోక్రసీ అండ్ సోషల్ జస్టిస్ అనే సంస్థ ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లపై వేసిన పిటిషన్ ను విచారించిన మధ్యప్రదేశ్ హైకోర్టు ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు జనరల్ కేటగిరి కులాల వారికి మాత్రమే ఎలా వర్తిస్తాయి? ఇతర కులాల్లో ఆర్థికంగా వెనుకబడ్డ వారి పరిస్థితి ఏంటి? అంటూ కేంద్రాన్ని ప్రశ్నించడంతో పాటు ఆరు వారాల్లో స్పందించాలని నోటీసులు సైతం జారీ చేసింది. ఇతర కులాల్లో ఆర్థికంగా వెనుకబడిన వారికి ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు వర్తింప చేయకపోవడం పేదలపై కులం పేరుతో ప్రభుత్వం వివక్ష చూపినట్లే. కాబట్టి ఈ రిజర్వేషన్లను రాజ్యాంగ విరుద్ధంగా భావించి కొట్టి వేయాలని పిటిషనర్లు కోర్టును కోరారు. ఈ నేపథ్యంలో ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ల అమలుతీరు మరొక్కసారి చర్చనీయాంశంగా మారింది.

ఆర్థిక ప్రమాణాల ఆధారంగా అగ్రవర్ణాలలోని పేదలకు రిజర్వేషన్లను కల్పించడం కోసం ఉన్నత విద్యలో %శ్రీ%15(6),ప్రభుత్వ ఉద్యోగ నియామకాలలో16(6) ఆర్టికల్స్ ను చేరుస్తూ 9జనవరి 2019న భారత పార్లమెంటు 103 రాజ్యాంగ సవరణ చట్టం,2019ని అమలులోకి తెచ్చింది. ఈ చట్టం 12జనవరి 2019న రాష్ట్రపతి ఆమోదం పొంది అదే రోజు గెజిట్లో ప్రచురించబడింది. 27సెప్టెంబర్2022న బెంచ్ అన్ని పక్షాల వాదనలను ముగించి తీర్పును రిజర్వ్ చేసింది. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు రాజ్యాంగబద్ధంగా చెల్లుబాటు అవుతాయని 3:2 విభజనలో బెంచ్ 7నవంబర్2022న తీర్పును వెలువరించింది. 2019 లో ప్రతిపాదించబడ్డ ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లు 2022 తుది తీర్పు తర్వాత అమలులోనికి వచ్చాయి. ప్రతిపాదనకు ముందు గానీ మధ్యలో గానీ ఆ తర్వాత గానీ అగ్రవర్ణాలలోని పేదలను గుర్తించడానికి ఎలాంటి శాస్త్రీయమైన కసరత్తు జరగలేదు. కానీ ఓబీసీలను గుర్తించడానికి మాత్రం శాస్త్రీయ పద్ధతిలో అధ్యయనం జరిగింది.

సామాజికంగా,విద్యాపరంగా వెనుకబడ్డ తరగతులను గుర్తించేందుకు గాను శాస్త్రీయ అధ్యయనానికి శ్రీకారం చుట్టబడింది. 1953లో ఏర్పరిచిన కాకా కాలేల్కర్ కమిషన్ సంప్రదాయ కుల సోపాన క్రమంలో తక్కువ సామాజిక స్థానంతో పాటు సాధారణ విద్యా పురోగతి లేకపోవడం,వాణిజ్యం మరియు పరిశ్రమల రంగంలో తగిన ప్రాతినిధ్యం లేకపోవడం,అసురక్షిత భూములను కలిగి ఉండడం,సరైన ఉపాధి అవకాశాలు లేకపోవడం వంటి వాటిని ప్రమాణాలుగా పరిగణలోనికి తీసుకున్నది. 1979లో ఏర్పరచిన బిపి మండల్ కమిషన్




సామాజిక,ఆర్థిక,విద్య పరంగా మరింత లోతైన అధ్యయనం చేసి వారు చేపట్టిన వృత్తులను,పాఠశాలలో పిల్లల నమోదు స్థాయిని,స్త్రీల స్థితిగతుల్ని పరిగణలోకి తీసుకొని వాటికి సూచికలను రూపొందించింది. 2399 వెనకబడ్డ కులాలు,837 అత్యంత వెనుకబడ్డ కులాలు ఉన్నాయని,సమాజంలో వారి జనాభా52% ఉన్నదని అదే అనుపాతంలో రిజర్వేషన్ ను కల్పించాలని కమిషన్ ప్రతిపాదించింది. అయితే 1992లో ఇందిరా సాహ్నీ కేసులో ఇచ్చిన తీర్పును దృష్టిలో పెట్టుకొని రిజర్వేషన్లు 50% దాటకుండా ఉండేలా ఓబీసీలకు 27% రిజర్వేషన్ ను ఇవ్వడాన్ని సుప్రీంకోర్టు సమర్థించింది.

విద్యా, ఉద్యోగాలలో కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న రిజర్వేషన్ కోటానే రాష్ట్రాలు అమలు చేయడం లేదు. ఉదాహరణకు కేంద్రం ఎస్టీ రిజర్వేషన్7.5% ఇస్తుండగా ఉత్తరాఖండ్,హిమాచల్ ప్రదేశ్ లలో4%,బీహార్,ఉత్తర ప్రదేశ్,కేరళలో 2% చొప్పున,తమిళనాడులో 1%గా,ఈశాన్య రాష్ట్రాలలో80%, లక్షదీప్ లో100% గా అమలు చేస్తున్నారు. కేంద్ర ప్రభుత్వం15% ఎస్సీలకు రిజర్వేషన్ కల్పిస్తుండగా తమిళనాడులో18%,గోవాలో2%,సిక్కిం,గుజరాత్ లలో7%,ఛత్తీస్ ఘడ్,రాజస్థాన్ లలో16% చొప్పున అమలు చేస్తున్నారు. అంటే ఆయా రాష్ట్రాలలో జనాభాను బట్టి వారికి రిజర్వేషన్లను కల్పిస్తున్నారన్నమాట. ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్లను10% వరకు అమలు చేయవచ్చు అని 15(6),16(6) ఆర్టికల్స్ స్పష్టంగా పేర్కొంటున్నాయంటే కచ్చితంగా 10%కాదనే విషయాన్ని ఇక్కడ గుర్తించుకోవాలి. రాష్ట్రాలలో ఉన్న జనాభాను బట్టి రిజర్వేషన్ వాటా కల్పించాలి. అగ్రవర్ణాల జనాభా దక్షిణ భారతదేశంలో 10% కంటే తక్కువగాను,ఉత్తర భారత దేశంలో 20% కంటే ఎక్కువగా ఉన్నట్లు ప్రముఖ చరిత్రకారుడు రామచంద్ర గుహ తెలిపారు. ఈడబ్ల్యూఎస్ వారిని గుర్తించడానికి ప్రత్యేక సర్వే ఏమీ చేయలేదని నీతి అయోగ్ అందించిన రిపోర్ట్ ప్రకారం మల్టీ డైమెన్షనల్ పావర్టీ ఇండెక్స్ కింద దేశవ్యాప్తంగా ఈడబ్ల్యూఎస్ వారు18.2% ఉన్నారని రాజ్యాంగ ధర్మాసనానికి కేంద్రం నివేదించింది. అట్లే తెలంగాణ ప్రభుత్వం 2014లో చేసిన సమగ్ర కుటుంబ సర్వే ఆధారంగా ముస్లిం జనాభాను మినహాయిస్తే ఓసీలు9.4%కాగా,ఎస్సీలు 17%,ఎస్టీలు9.6%,బీసీలు52%ఉండగా ముస్లిం బీసీలను కూడా కలుపుకుంటే వీరి జనాభా వాటా మరింత పెరిగినట్లే. రాష్ట్రాల వారీగా కమ్యూనిటీ జనాభా వేరువేరుగా ఉంటున్నందున రిజర్వేషన్ వాటాని ఒకే రకంగా ఇవ్వడం సహేతుకం కాదని సామాజికవేత్తలు అభిప్రాయపడుతున్నారు.

ఇదిలా ఉండగా ప్రభుత్వం నిర్దేశించిన ప్రమాణాలలోని లొసుగులను ఆధారం చేసుకొని అధిక ఆదాయం ఉన్నప్పటికీ కొందరు దొడ్డిదారిన ఈడబ్ల్యూఎస్ సర్టిఫికెట్లను తెచ్చుకొని ప్రభుత్వోద్యోగాలు పొందుతున్నారు. బీసీల వలె తమకు కూడా ఉద్యోగం నుండి వచ్చిన వేతనాన్ని, వ్యవసాయాదాయాన్ని మినహాయింపు చేసి ఈడబ్ల్యూఎస్ పరిధిలోకి తీసుకురావాలని అగ్రవర్ణాల్లోని మరికొందరు కోరుతున్నారు. ఆగమేఘాలపై తెచ్చిన ఈడబ్ల్యూఎస్ రిజర్వేషన్ ను పునఃసమీక్షించి నిజమైన నిరుపేదలను గుర్తించడానికి ఒక కమిషన్ ను వేసి శాస్త్రీయ అధ్యయనం చేసి జనాభా ఆధారంగా వారి వాటాను నిర్దేశించాలని,ఆర్థిక కోణంలో ప్రతిపాదించిన ఈ రిజర్వేషన్లను ప్రత్యేక రిజర్వేషన్ గా పేర్కొంటూ హారిజాంటల్ గా అమలు చేసి బీసీ,ఎస్సీ,ఎస్టీ వర్గాల వారిని కూడా ఈ రిజర్వేషన్ పరిధిలోకి తీసుకు రావడం వల్ల "రూల్ ఆఫ్ రిజర్వేషన్" కు న్యాయం చేకూర్చడమే కాకుండా భవిష్యత్తులో చట్టపరమైన సమస్యలు కూడా తలెత్తవని పలువురు న్యాయనిపుణులు సైతం అభిప్రాయపడుతున్నారు. ప్రభుత్వం మరియు న్యాయవ్యవస్థ స్పందించి ఈ రిజర్వేషన్లను పునఃసమీక్షించి, సమగ్ర అధ్యయనం చేసి అందరికీ న్యాయం చేయవలసిన అవసరం ఎంతైనా ఉంది.

# సమాజ ప్రగతి రథానికి చక్రాలు, ఇరుసులు బీసీలు!

నీరుకొండ ప్రసాద్
9849625610

■ బీసీల ఉద్ధరణ మాటున బలహీన వర్గాలకు దగా దగా ■ జనాభాలో సగం వున్న బీసీలకు విధాన నిర్ణయాధికారాల్లో చోటేది? ■ బీసీల కోసమే పుట్టినట్లు డప్పుకొంటున్నపాలకుడు ■ వారిలో వెలుగులు నింపుతానని చెప్పి అధోగతి పాలుచేసిన తీరు ■ రుణాలు ఇవ్వక పోవడం తో వృత్తుల్లో అటకెక్కిన ఆధునీకరణ

అయిదు కోట్ల జనాభాలో 50 శాతం వున్న139 కులాలుగా విస్తరించి వున్నవెనుకబడిన కులాలు బీసీలు. ఆ బలహీన వర్గాల శ్రేయం సమాజానికి హితం. ప్రభుత్వానికి బలం,ఇది చంద్రబాబు ఆలోచన. వెనుకబడిన వర్గాల ఆశాజ్యోతి జోతి రావు పూలే సిద్ధాంతాలను ఆచరణలో చూపిన ఏకైక వ్యక్తి ఎన్టీఆర్ తప్ప మరొకరు లేరు. ఆ విధంగానే రాష్ట్ర జనాభాలో సగం వున్న బీసీలకు విధాన నిర్ణయాధికారాల్లో మిగతా వారితో సమానంగా గౌరవ ప్రదమైన హోదా దక్కాలన్నది చంద్రబాబు తపన,ఆశయం. వ్యక్తిగత స్థాయినుండి ఎదిగి వ్యవస్థీకృతం కావాలని ఆయన లక్ష్యం .కానీ బీసీల ఉద్దరణ పేరుతొ అధికారంలోకి వచ్చిన జగన్ రెడ్డి పాలనలో బీసీలు దగా పడ్డారు. బడుగు,బలహీన వర్గాల వారిని మాటలతో మోసం చెయ్యడం లో ఆయనకు ఆయనే సాటి. బీసీలు అంటే బ్యాక్ వర్డ్ క్లాసెస్ కాదు,బ్యాక్ బోన్ క్లాసెస్ అంటూ బటన్ నొక్కుడు సభల్లో,రాజకీయ వేదికల పై వారిని ఆకాశానికి ఎత్తుతారు జగన్ రెడ్డి. తానూ బీసీల కోసమే పుట్టినట్లు డప్పుకొంటున్నారు. ఒక్క అవకాశం ఇస్తే వారి జీవితాల్లో వెలుగులు నింపుతానని అధికారం లోకి వచ్చి వారిని అధోగతి పాలు చేశారు.

సియం జగన్మోహన్ రెడ్డి తన మేనిఫెస్టోను భగవద్గీత, బైబిల్, ఖురాన్తో పోలుస్తూ బీసీలను ఉద్ధరిస్థానని ఎన్నో హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చారు. బీసీల అభ్యున్నతికి ప్రత్యేక ఉప ప్రణాళిక ద్వారా ఏటా రూ.15 వేల కోట్లు ఖర్చు చేస్తానని. బీసీ కార్పొరేషన్లకు నిధులిచ్చి ఆర్థికంగా పరిపుష్టి చేస్తానని. నామినేటెడ్, కాంట్రాక్టు పనుల్లో బీసీలతో పాటు ఎస్సీ, ఎస్టీ, మైనారిటీలకు 50 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని, ఇలా ఎన్నోలెక్కలే నన్ని హామీలు ఇచ్చారు. అధికారంలోకి వచ్చాక అటికీ పంగ నామాలు పెట్టారు. ఆ పవిత్ర గ్రంథాల సాక్షిగా బీసీలను దగా చేశారు. గత తెలుగుదేశం ప్రభుత్వం బీసీలకు స్వయం ఉపాధి హామీ యూనిట్లు మంజూరు చేసింది. ఒక్కొక్కరికి లక్ష రూపాయల సబ్సిడీతో 3 లక్షల మందికి పైగా లబ్ధి చేకూర్చి బీసీలకు అండగా నిలిచింది. వారి సంక్షేమం కోసం ఆదరణ పథకాన్ని అమలు చేసింది. 17రకాల కుల వృత్తులు రాయితీ కింద ఆధునిక పరికరాలు 90 శాతం సబ్సిడీతో అధునాతన పనిముట్లు అందించి వారి జీవితాల్లో వెలుగులు నింపింది. 139 బీసీ కులాలను కలుపుకొని 13 కార్పొరేషన్లు, 9 ఫెడరేషన్ల ద్వారా ప్రతి ఏటా రూ.1000 కోట్లకు పైగా స్వయం ఉపాధి యూనిట్లు అందించింది. బీసీ కులవృత్తులను ప్రోత్సహించింది. రజకులకు వాషింగ్మెషిన్లు, నాయీబ్రాహ్మణుల సెలూన్లకు సంబంధించి పరికరాలు, టైలర్లకు సరికొత్త కుట్టుమిషన్లు అందించి వారి అభ్యున్నతికి రూ.750 కోట్లు ఖర్చు చేసింది. దీంతో పాటు ప్రతి ఏటా 60 వేలమంది బీసీలకు స్వయం ఉపాధి యూనిట్లు మంజూరు చేసింది. గత ప్రభుత్వం కేవలం 2018-19 సంవత్సరంలో 3,48,837 మంది బీసీలకు రూ 377.36 కోట్లు విలువైన పరికరాలు అందజేసింది. ఆదరణ పనిముట్లను సబ్సిడీ రూపంలో అందించడానికి ఐదేళ్లలో రూ.4 వేల కోట్లు పైగా ఖర్చు చేసింది. బీసీల్లోని 139 కులాలకు ఈ ఫలాలు అందాయి. బీసీ వర్గాల్లో స్వయం ఉపాధి స్ఫూర్తి కలిగించడంతో పాటు ఆదాయం పెంచుకునేం దుకు దారి చూపించింది. కానీ జగన్ ప్రభుత్వం ఆ పథకాన్ని రద్దు చేసింది. ఆదరణ పథకం అమలై ఉంటే సగటున ఏటా 4 లక్షల మంది చొప్పున ఈ ఐదేళ్లలో 20 లక్షల మందికి లబ్ధి కలిగేది. గత ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తం గా బీసీలు ఎక్కువ మంది నివసిస్తున్న ప్రాంతాల్లో వివాహాలు, వేడుకలు నిర్వహించేందుకు అవసరమైన కమ్యూ నిటీ భవనాలను నిర్మించింది. బీసీ కార్పొరేషన్లకు నిధులు కేటాయించి పేదలకు సాయం అందించింది. బీసీ కార్పొరేషన్ ద్వారా వీటి నిర్మాణాల కు పంచాయతీ స్థాయిలో రూ.10 లక్షలు, మండల స్థాయిలో రూ.25 లక్షలు, జిల్లా స్థాయి బీసీ భవనాలకు రూ.50 లక్షల అంచనాలతో పనులు మంజూరు



చేసింది. 1187 బీసీ కమ్యూనిటీ హాళ్లకు రూ.165 కోట్లు, 12 బీసీ భవనాలకు రూ.56.47 కోట్లు మంజూరు చేసింది. కులవృత్తి దారులకు ఎన్నోఏళ్లుగా వెన్నుదన్నుగా నిలిచిన స్వయం ఉపాధి రుణాలను నిలిపి వేసింది జగన్ ప్రభుత్వం. రూ లక్ష నుండి రూ 25 లక్షల వరకు అందించే 50 శాతం రాయితీ రుణాలకు నీళ్ల వదిలా రు. రుణాలు ఇవ్వక పోవడంతో వారి వృత్తుల్లో ఆధునీకరణ అటకెక్కిం ది. బీసీలకు అమ్మఒడి లబ్ధి చేకూర్చినా, ఫీజు రీయింబర్స్మెంట్ కల్పించి నా ఆ నిధులన్నీ బీసీ కార్పొరేషన్ ద్వారా ఇస్తున్నట్టు లెక్కలు చెప్పారు. బీసీ కార్పొరేషన్ ద్వారా ఎలాంటి సహకారం అందించడం లేదు. అయినా నవరత్నాలు, బీసీ కార్పొరేషన్ రెండింటి ద్వారా లబ్ధి చేకూర్చిన ట్లు ప్రభుత్వం ఆర్భాటం చేస్తోంది. నవరత్నాల పేరుతో కొందరికి నగదు జమ చేసి బీసీలను అందరిని ఉద్ధరించినట్టు డబ్బా కొడుతోంది జగన్ ప్రభుత్వం. రాష్ట్రంలో సగానికి పైగా జనాభా ఉన్న బీసీలకు సంక్షేమ పథకాలు నామమాత్రంగానే అందుతున్నాయి. 2.14 కోట్ల బీసీ జనాభాలో కేవలం ఐదు రకాల కులాలకు చెందిన 44 లక్షల జనాభాకు తప్ప మిగతా 1.70 కోట్ల బీసీ జనాభాను గాలికి వదిలేసింది. రజకులు, నాయీబ్రాహ్మణులు, టైలర్ వృత్తిని అవలంభిస్తున్న కొన్ని కులాలు, మత్స్యకారులు, చేనేత వృత్తి వారికే నవరత్నాలు అందుతున్నాయి..జగన్ ప్రభుత్వం వచ్చాక గతంలో ఉన్న ఎన్నో పథకాలను రద్దు చేశారు. నిధులు ఇవ్వకుండా కార్పొరేషన్లను నిర్వీర్యం చేశారు. నవరత్న పథకాల నిధులనే కార్పొరేషన్ల ద్వారా చూపించి జగనన్న చేదోడు,మత్స్యకార భరోసా,నేతన్న నేస్తం పథకాల ద్వారా బీసీలకే నేరుగా ఆర్థిక సాయం అందిస్తున్నా బీసీలను ఆదుకోలేక పోతున్నాయి. జీవోనెం-217తో రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 15 లక్షల మంది మత్స్యకా రుల్ని రోడ్డున పడేశారు. స్థానికసంస్థల్లో బీసీలకు ఉన్న రిజర్వేషన్లను 34 శాతం నుంచి 24శాతానికి తగ్గించడంతో బీసీలు 16,800లకు పైగా స్థానిక పదవుల్నికోల్పోయ్యారు. ఈ ప్రభుత్వం రూ.18,226కోట్ల బీసీ కార్పొరేషన్ నిధుల్న దారిమళ్లించారు. దళిత, బీసీ, మైనారిటీ వర్గా లకు చెందిన 18వేల ఎకరాలను వైసీపీ ప్రభుత్వం ఇళ్ల పట్టాల పేరుతో బలవంతంగా గుంజుకొన్నారు. స్వాతంత్ర్యభారతదేశ చరిత్రలో బీసీలపై జగన్ ప్రభుత్వంలో జరిగినన్ని దాడులు, వేధింపులు ఎప్పుడూ జరగ లేదు. దాదాపు 40 లక్షల మంది భవన నిర్మాణ కార్మికుల ను రోడ్డున పడేసారు. జాబ్ క్యాలెండర్ గతిలేదు. డీఎస్సీ, ఏపీపీఎస్సీ, పోలీస్ నోటిఫికేషన్లు,ఇతర ఖాళీలు భర్తీ చేయకుండా బీసీ యువత జీవితాలతో ఆటలాడుకున్నారు. చంద్రబాబు ఐటీ ఉద్యోగాలిచ్చి యువతను విదేశా లకు పంపితే, జగన్మోహన్ రెడ్డి వాలంటీర్ ఉద్యోగాలతో సరిపెట్టారు. టీడీపీ ప్రభుత్వంలో అమలైన స్కిల్ డెవలప్ మెంట్ శిక్షణ కేంద్రాలను జగన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన వెంటనే మూసివేసారు. గత ప్రభుత్వం 16లక్షలమంది విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ అందిస్తే, జగన్మోహన్ రెడ్డి ఆ సంఖ్యను 10 లక్షలకు కుదించాడు. అయిదేళ్లుగా బీసీ సామాజిక వర్గానికి చెందిన,3000 మంది బీసీల పై తప్పుడు కేసులు పెట్టారు. సోషల్ మీడియాలో తమ అభిప్రాయాలు వెల్లడించిన వారిని దారుణంగా వేధించారు. 30 మంది బీసీలను హత్య చేయించారు. బీసీలు పట్ల నిలువెల్లా విషం నింపు కొన్నజగన్ పాలనలో బీసీలు అత్యంత గడ్డు పరిస్థితులు ఎదుర్కొన్నారు. బీసీల ఆత్మగౌరవం దెబ్బ తీశారు. కావునా జగన్ పాలన దగా పడ్డ బీసీలు ఆత్మగౌరవాన్ని కాపాడుకోవాల్సిన అత్యవసరం ఏర్పడింది. ఆర్థికంగా వెనుకబడిన పేదల కు ఉపాధి భద్రత కల్పించి వెన్నుదన్నుగా నిలిచిన బిసి, ఎస్సి, కాపు, మైనార్టీ కార్పొరేషన్లు నిర్వీర్యమయ్యాయి. దీంతో వివిధ తరగతుల ప్రజలకు బ్యాంకు రుణాలతో ఉపాధి మార్గం ఎంచుకునే అవకాశం లేకుండా పోయింది. గత ప్రభుత్వ హాయాంలో బిసి, ఎస్సి, మైనార్టీ కార్పొరేషన్లకు ప్రత్యేక స్థానం ఉండేది. ప్రతియేటా లక్ష్యాలు నిర్దేశించుకుని బిసి, ఎస్సి, మైనార్టీలకు బ్యాంకు రుణాలు ఇప్పించి ఉపాధి మార్గం చూపేవి. కిరాణా కొట్లు, ఫొటో స్టూడియోలు వంటి ఎన్నో వ్యాపారాలు పెట్టుకోవడంతోపాటు, కార్లు వంటి వాటితో ఉపాధి పొందేందుకు కార్పొరేషన్లు సహాయ పడేవి. గత టిడిపి ప్రభుత్వ హయాంలో కార్పొరేషన్ రుణాలు పెద్దఎత్తున ఇచ్చిన పరిస్థితి ఉంది. వెనుకబడిన బిసి తరగతికి చెందిన కుటుంబాలకు బిసి కార్పొరేషన్ ద్వారా దాదాపు పది వేలకు పైగా యూనిట్లు మంజూరయ్యాయి. వైసిపి ప్రభుత్వం వచ్చాక బిసి, ఎస్సి, మైనార్టీ, బిసి సామాజిక తరతగతుల్లో అనేక కార్పొరేషన్లు ఏర్పాటు చేసి ఛైర్మన్లను, డైరెక్టర్లను నియమించింది. అయితే నిధులు మాత్రం ఇవ్వలేదు. కార్పొరేషన్ల పరిధిలో ఎటువంటి కార్యక్రమాలూ జరగడం లేదు. గతంలో రుణాల కోసం వచ్చే జనంతో కళకళలాడే కార్పొరేషన్లు నేడు వెలవెలబోతున్నాయి. రాష్ట్రంలో అన్ని తరగతులకు ఇచ్చే సంక్షేమ పథకాల సొమ్మును బిసి, ఎస్సి, కాపు, మైనార్టీలకు ఇచ్చిన సొమ్ముగా చూపిస్తున్నారే తప్ప, ఉపాధి కల్పించే బ్యాంకు రుణాల గురించి మాత్రం ప్రభుత్వం మాట్లాడటం లేదు. కార్పొరేషన్ రుణాలు మంజూరు లేకపోవడంతో ఎంతోమంది నిరుద్యోగులకు ఉపాధి అవకాశాలు లేకుండా పోయాయి. మళ్ళీ ఇప్పుడు ఎన్నికలు వస్తున్నాయని జగన్ రెడ్డి బీసీ మంత్రం జపి స్తో న్నారు. బీసీల పట్ల ఎనలేని ప్రేమ ఒలక బోస్తున్నారు. బీసీల చుట్టూ రాజకీయాలు చేస్తున్నారు. బీసీలను ఎంతో ఉద్దరించినట్లు మభ్యపెట్టేం దుకు ప్రయత్నిస్తున్నారు. అబద్ధాలు చెబుతూ బీసీల ఓట్లకు గాలం వేస్తు న్నారు. గత అయిదేళ్లుగా బీసీలను నిలువునా మోసం చేసారు. అధికా రంలోకి వచ్చాక గతంలో చెప్పింది మరిచిపోయారు. మాట తప్పారు. మడమా తిప్పారు. మేనిఫెస్టోలో బీసీలకు ఇచ్చిన ఎన్నో హామీలను గాలికొదిలేశారు. పలు పథకాలు కాగితాలకే పరిమితమయ్యాయి. అంతేగాక గతంలో ఉన్న ఎన్నో పథకాలను రద్దు చేశారు. అయితే అన్ని వర్గాలకు ఇచ్చే నవరత్నాల నగదు బదిలీల లెక్కలు చెబుతూ బీసీలకు అంతిచ్చాం, ఇంతిచ్చామని గొప్పలు చెబుతున్నారు. బీసీలు టీడీపీ సానుభూతిపరులనే ఉద్దేశంతో జగన్ ప్రభుత్వం వారిపై కక్ష కట్టినట్టు వ్యవహరించింది. ఎన్నికల్లో బీసీ అభ్యర్థులను టిక్కెట్లు ఇవ్వడానికి నిరాకరిస్తున్నారు. చంద్రబాబు ప్రభుత్వంలో బీసీలకున్న పథకాలన్నింటికీ స్వస్తి పలికింది. కొద్ది మంది బీసీ నేతలకు కార్పొరేషన్ పదవులిచ్చి బీసీ వర్గాలను ఉద్ధరించినట్లు బిల్డప్ ఇస్తున్నారు జగన్ రెడ్డి. ఎన్నికలు వస్తున్నాయని బీసీలను ఉద్ధరించినట్లు మభ్యపెట్టాలని చూస్తున్న మారీశుడు మాయావి జగన్ పట్ల బీసీలు అప్రమత్తంగా ఉండాలి. జగన్ అబద్దాలు మరోసారి మోసపోవద్దు.

# ఎన్నికలు ప్రశాంతంగా, నిస్పక్షపాతంగా జరగాలి


దేశవ్యాప్తంగా ఎన్నికలు జరగబోతున్న తరుణంలో స్వతంత్ర్య భారతావనిలో ప్రజాస్వామ్యం పటిష్టంగా ఫరిడవిల్లడానికి ఏర్పరచబడ్డ రాజ్యాంగ సంస్థ ఎన్నికల కమీషన్ అధికార, అనధికార ఒత్తిళ్ళకు తలొగ్గకుండా పనిచేయవలసిన అవసరం ఎంతైనా ఉంది. కేంద్ర, రాష్ట్ర ఎన్నికల కమీషన్లు ఈ ఎన్నికల రణక్షేత్రంలో నిష్పాక్షికమైన ఎంపైర్ పాత్రను పోషించాలి. జాతీయ పార్టీల ప్రాభవం తగ్గిపోయి బహుళ పార్టీలవ్యవస్థ కూటములు ఏర్పడ్డాక కూడా పటిష్టమైన ప్రజాస్వామ్య పునాది కలిగిన మన ఎన్నికల విధానానికి ప్రపంచవ్యాప్తంగా పేరుంది. వృద్ధులైనా, వికలాంగు లైనా, మహిళలైనా, ఓటుహక్కు కలిగిన ప్రతి ఒక్కరు ఓటుహక్కు వినియోగించుకునేలా ఎన్నికల బూత్ల దగ్గర పార్టీల హడావిడితో ఉద్రిక్త పరిస్థితులు లేకుండా ప్రశాంతమైన వాతావరణం కల్పించాలి. ఎక్కువ యంత్రాగాన్ని ఉపయోగించుకుని ప్రజలు క్యూలో ఎక్కువసేపు నిలబడకుండా ఓటింగ్ ప్రక్రియ వేగవంతంగా జరిగేట్లు చూడాలి. పోలింగ్ బూత్లవద్ద కనీసం మంచినీటి సౌకర్యం ఏర్పరచాలి. గుర్తింపు, రిజిస్ట్రేషన్ పొందియున్న వివిధ చిన్న పార్టీలు, మరియు స్వతంత్ర్య అభ్యర్థుల గురించి వ్యక్తిగత వెరిఫికేషన్లు, రికార్డుల పరిశీలనలో కాలయాపన జరుగకుండా పోటీ చేయాలని అభిలషించే ప్రతి వ్యక్తికి అవకాశం కల్పించి స్క్రూటినీని సులభతరం చేయాలి. పార్టీలకు గుర్తుల కేటాయింపు, నామినేషన్ల పత్రాల పరిశీలనకు ముందుగానే ఎక్కువ సంఖ్యలో ప్రభుత్వ యంత్రాంగాన్ని సమాయత్తం చేసుకుని త్వరితగతిన వారికి గుర్తులు కేటాయిస్తే, పెద్ద పార్టీలతోపాటుగా వారు తగినంత ప్రచారం చేసుకుంటారు. అలాగే పోటీచేస్తున్న అభ్యర్థులకు కనీస విద్యార్హతలతో పాటు, నేరచరితలు లేకుండా చూడాల్సిన బాధ్యత ఎన్నికల కమీషన్లదే. ప్రజాసేవే తమ లక్ష్యమని నిర్దేశించుకుని పోటీచేసే వారివద్దనుండి గెలుపు తరువాత వారు ఆ లక్ష్యానికి కట్టుబడే విధంగాను, పారదర్శకమైన ఆస్తుల ప్రకటింపుకు హామీపత్రం తీసుకోవాలి. పెద్ద పార్టీలుగా గుర్తింపు పొందినవారు ఇస్తున్న హామీలు సహేతుకమైనవేనా, వాటిని నెరవేర్చడానికి కాలపరిమితి, ఆదాయ మార్గాలు ఎలా అన్వేషిస్తారో ఎలక్షన్ కమీషన్ల ముందు పూర్తి వివరాలుంచే విధంగా ఏర్పాటు చేయాలి. ఎన్నికల ప్రవర్తనా నియమావళిని ఉల్లంఘిస్తే అది అధికారపక్షమైనా, ప్రతిపక్షమైనా ఉపేక్షించరాదు. ఒక గుర్తుపై పోటీ చేసిన అభ్యర్థి ఎంపిగాను, ఎంఎల్ఏగా గెలిచిన తర్వాత ఏ కారణంగా పార్టీ మారినా వారి సభ్యత్వం రద్దయ్యే విధంగా కనీసం ఎన్నికల నిబంధనా పత్రం లోనైనా చేర్చగలిగితే తర్వాత పార్లమెంటులో ఇంతకుముందే తయారైన చట్టంలోని లొసుగులను ప్రశ్నించేందుకు వీలవుతుంది. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కును పొందడం, ఓటు హక్కు కలిగి ఉన్న ప్రతి ఒక్కరు ఓటుహక్కు వినియోగించుకునే విధానాన్ని తప్పనిసరిచేయాలి. ధనస్వామ్యం వర్ధిల్లకుండా, ప్రలోభాలకు, గొడవలకు తావులేని నిస్పక్షపాతమైన ఎన్నికల వ్యవస్థను ప్రజలు కోరుకుంటున్నారు.

-జోస్యుల వేణుగోపాల్,
9440436806

## 250 మంది మహిళా డ్రైవర్లకు ఉపాధి కల్పించిన హ్యుందాయ్ మోటార్

గురుగ్రామ్ : హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ దాతృత్వ విభాగం అయిన హ్యుందాయ్ మోటార్ ఇండియా ఫౌండేషన్ 'నవజ్యోతి ట్రాన్స్ఫార్మింగ్ లైవ్స్ కెరీర్స్ సొసైటీ' మధ్య అవగాహన ఒప్పందంపై సంతకం చేసినట్లు ప్రకటించింది. బ్లూ స్మార్ట్, భారతదేశపు అతిపెద్ద ఈవీ రైడ్ హెయిలింగ్ సర్వీస్, ఛార్జింగ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ నెట్‌వర్క్, హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ 'డ్రైవ్4ప్రోగ్రెస్' చొరవ యొక్క లబ్దిదారులైన 250 మంది శిక్షణ పొందిన మహిళా డ్రైవర్లకు ఉపాధిని అందిస్తుంది. బ్లూస్మార్ట్ ఫ్లీట్ సహ వ్యవస్థాపకుడు సీఈఓ అనిరుధ్ అరుణ్, గురుశరణ్ ఖురానా, అధ్యక్షుడు – 'నవజ్యోతి ట్రాన్స్‌ఫార్మింగ్ లైవ్స్ కెరీర్స్ సొసైటీ' ఎస్వీఓ ఏవిపి వెర్టికల్ హెడ్ పునీత్ ఆనంద్ సమక్షంలో, ఈ ఎమ్ఒయు మార్పిడి జరిగింది. కార్పొరేట్ వ్యవహారాలు, హ్యుందాయ్ మోటార్ ఇండియా, సూన్ సాంగ్ హాంగ్, డొమైన్ అడ్వైజర్, కార్పొరేట్ వ్యవహారాలు, హ్యుందాయ్ మోటార్ ఇండియా పాల్గొన్నారు.





## అమెరికన్ ఆంకాలజీ ఇనిస్టిట్యూట్‌లో తొలి ఎథోస్ ఇంటిగ్రేటెడ్ అడాప్టివ్ రేడియోథెరపీ

హైదరాబాద్, – తెలంగాణలో ఒక మార్గదర్శక చర్యలో భాగంగా, దక్షిణాసియాలోని అతిపెద్ద క్యాన్సర్ చైన్ ఆసుపత్రులలో ఒకటైన అమెరికన్ ఆంకాలజీ ఇన్స్టిట్యూట్ (ఏఓఐ ) ఇప్పుడు ఎథోస్ మరియు ఎస్జిఆర్టి లను విజయవంతంగా ఉపయోగించి గర్భాశయ మరియు ప్రోస్టేట్ క్యాన్సర్ రోగులకు విజయవంతంగా చికిత్స అందించింది. అదే సమయంలో అధునాతన క్యాన్సర్ సంరక్షణ పరిష్కారాలలో తమ నాయకత్వ స్థానం స్థిరీకరించుకుంది. ఏఓఐ హైదరాబాద్ ఇప్పుడు రోగులకు అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని అందుబాటులోకి తీసుకువస్తుంది, ఇది మెరుగైన చికిత్సా ఫలితాలు మరియు ఉన్నతమైన జీవన ప్రమాణాలకు దారి తీస్తుంది. ఏఐఓ యొక్క రీజినల్ చీఫ్ ఆపరేటింగ్ ఆఫీసర్ ( డాక్టర్ ప్రభాకర్ పి , ఈ మైలురాయి గురించి తమ సంతోషం వ్యక్తం చేస్తూ ఇటీవలి సంవత్సరాలలో రేడియోథెరపీ సాంకేతికత వేగవంతంగా అభివృ్ఎద్ధి చెందుతుంది, భారతీయ రేడియోథెరపీ మార్కెట్ 2022లో 126 మిలియన్ల నుండి 2030 నాటికి 9 శాతం వద్ద, 250 మిలియన్లకు పెరుగుతుందని అంచనా వేయబడింది.

కృఎత్రిమ మేధస్సు ()ని ఉపయోగించడం ద్వారా, రేడియోథెరపీలో పురోగతి లభ్యత మరియు సామర్థ్యాన్ని మెరుగుపరుస్తుంది. చికిత్స ఖచ్చితత్వాన్ని ఏఐ మెరుగుపరుస్తుంది, దుష్ప్రభావాలను తగ్గించగలదు మరియు ఏఐ–ఆధారిత చికిత్స ప్రణాళిక, ఖచ్చితమైన మోతాదు గణన మరియు నిజ–సమయ కణితి ట్రాకింగ్ ద్వారా వనరుల పంపిణీని మెరుగు పరుస్తుంది. ఏఓఐ వద్ద మేము, తెలంగాణలోని రోగులకు ఉత్తమ ఫలితం మరియు జీవన నాణ్యతను నిర్ధారించడానికి రెండు సాంకేతికతలను కలిపిన తొలి సంస్థగా ఉన్నాము. అడాప్టివ్ ఎథోస్ రేడియోథెరపీతో అనుసంధానించడం క్యాన్సర్ చికిత్సలో ఒక నమూనా మార్పును సూచిస్తుంది అని అన్నారు.

## క్రోమాలో ద 100 డ్రాప్స్‌తో నథింగ్ ఫోన్ ( 2ఏ)ని పొందండి



హైదరాబాద్ : లండన్ కు చెందిన వినియోగదారు టెక్ బ్రాండ్, నథింగ్, ఈరోజు తమ ప్రత్యేకమైన ద 100 డ్రాప్స్ ను హైదరాబాద్ లో శరత్ సిటీ కాపిటల్ మాల్ లో ప్రారంభమైందని ప్రకటించింది. క్రోమాతో వ్యూహాత్మకమైన భాగస్వామంతో, టాట గ్రూప్ నుండి భారతదేశంలో మొదటి మరియు నమ్మకమైన ఓమ్ని–ఛానల్ ఎలక్ట్రానిక్స్ రిటైలర్, నథింగ్ భారతదేశవు వినియోగదారుల కోసం స్మార్ట్ ఫోన్ అనుభవాన్ని వునః నిర్వచించనుంది. నథింగ్ ఫోన్ 2 (ఏ) మార్చి 6 నుండి మార్చి 9 వరకు ఆరంభించి ప్రత్యేకమైన పాప్–అప్ డ్రాప్స్ యొక్క సీరీస్ ద్వారా క్రోమాతో భారతదేశంలో ఆరంభిస్తుంది. ఈ సందర్భంగా, నథింగ్ ద 100 డ్రాప్స్ ను పరిచయం చేస్తోంది, ఫోన్ (2ఏ)ను మొదట సొంతం చేసుకునే ఔత్సాహికుల కోసం ఇది ప్రత్యేకమైన అవకాశం.

ఈ డ్రాప్స్ ప్రపంచవ్యాప్తంగా డివైజెస్ అందుబాటులో ఉండే మొదటి స్థానాలను సూచిస్తాయి. ప్రతి ప్రదేశంలో సేల్ లో 100 డివైజెస్ ఉంటాయి, మొదట వచ్చిన వారికి మొదట అందచేయబడే (ఫస్ట్–కమ్, ఫస్ట్ సర్వ్ డ్) విధానంలో అందచేయబడతాయి. అదనంగా, డ్రాప్స్ సమయంలో ఫోన్ (2ఏ)ని కొనుగోలు చేసే కస్టమర్స్ కస్టమ్ ఫోన్ (2ఏ) కేస్ మరియు ఇతర ఉత్తేజభరితమైన అదనపు అంశాలు సహా పరిమితమైన ప్రశంశాపూర్వకమైన బండల్స్ అందుకుంటారు. ప్రారంభపు నథింగ్ ద 100 డ్రాప్స్ న్యూఢిల్లీ, హైదరాబాద్, బెంగళూరు మరియు ముంబయిలలో జరుగుతుంది. ఫోన్ (2ఏ) బ్లాక్ అండ్ వైట్ రంగుల్లో లభిస్తుంది, మంగళవారం, మార్చి 12, 2024 నుండి ఆరంభించి మూడు మోడల్స్ లో లభిస్తోంది: 8 జీబీ/128 జీబీ (రూ. 23,999/–), 8 జీబీ /256 జీబీ (రూ.25,999/–), మరియు 12 జీబీ /256 జీబీ (రూ. 27,999). ప్రత్యేకమైన ప్రారంభోత్సవపు ఆఫర్ గా, హెచ్ డీఎఫ్ సీ కార్డ్స్ ను వినియోగించే కస్టమర్స్ రూ.2,000/– తక్షణ డిస్కౌంట్ సహా ప్రత్యేకమైన ప్రయోజనాలను పొందవచ్చు.

## ఓలా ఎస్1పై రూ 25,000ల ధర తగ్గింపు మార్చి 31 వరకు



ఓలా ఎలక్ట్రిక్ తన 1 స్కూటర్ పోర్ట్‌ఫోలియోపై మార్చి నెలలో రూ 25,000 వరకు ధర తగ్గింపును ప్రకటించింది. ఈ ప్రకటన భారతదేశం యొక్క వాహనరంగ విద్యుదీకరణ ప్రయత్నాలను వేగవంతం చేయడానికి, ఈవి స్వీకరణకు ఉన్న అన్ని అడ్డంకులను అధిగమించడానికి కంపెనీ యొక్క అతిపెద్ద కర్తవ్యాన్ని కొనసాగించడం లక్ష్యంగా పెట్టుకుంది. అద్భుతమైన వెర్టికల్లి ఇంటిగ్రేటెడ్ అంతర్గత సాంకేతికత, తయారీ సామర్థ్యాలు, ఉత్పాదక ప్రోత్సాహకాలకు అర్హతతో పాటు కంపెనీ యొక్క బలమైన వ్యయ నిర్మాణం కారణంగా ఓలా తమ వాహనాలను అత్యంత సరసమైన ధరలో అందించగలుగుతుంది.

## గ్లోబల్ మార్కెట్‌లలో కోహన్స్ లైఫ్‌సైన్సెస్ సంచలనం

హైదరాబాద్ : భారతదేశంలోని ఫార్మాస్యూటికల్ మరియు స్పెషాలిటీ కెమికల్స్ సెక్టార్లో ప్రముఖ ప్లేయర్ అయిన కోహన్స్ లైఫ్సైన్సెస్, దాని వ్యూహాత్మక విస్తరణ మరియు ఆవిష్కరణలకు నిబద్ధతతో ప్రపంచ మార్కెట్ను తాకేందుకు సిద్ధంగా ఉంది. అడ్వెంట్ మద్దతుతో, ప్రముఖ గ్లోబల్ ప్రైవేట్ ఈక్విటీ ప్లేయర్, కాంట్రాక్ట్ డెవలప్మెంట్ మాన్యుఫ్యాక్చరింగ్ ఆర్గనైజేషన్ –యాక్టివ్ ఫార్మాస్యూటికల్ ఇంగ్రెడియంట్ స్పేస్లో కోహన్స్ ముందు వరుసలో నిలిచింది; బాగా వైవిధ్యభరితమైన కస్టమర్ మరియు ఉత్పత్తి మిశ్రమంతో. కోహన్స్ భారతదేశంలో ఏడు అత్యాధునిక సౌకర్యాలను కలిగి ఉంది.

## ఈ - స్మార్ట్ క్లినిక్ ప్రాజెక్ట్‌ను ప్రారంభించిన లార్డ్స్ మార్క్




ముంబై: ఐఐటి ఢిల్లీకి చెందిన ఫౌండేషన్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ భారత ప్రభుత్వంచే ప్రారంభించబడిన జాతీయ కార్యక్రమం అయిన ఉన్నత్ భారత్ అభియాన్ సహకారంతోఐవిడి ఉత్పత్తుల యొక్క ప్రముఖ తయారీదారు, లార్డ్స్ మార్క్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ నేడు గ్రామీణ భారతదేశంలో హెల్త్కేర్ యాక్సెస్‌లో విప్లవాత్మక మార్పులు తీసుకురావడానికి ఉద్దేశించిన విప్లవాత్మక ఈ – స్మార్ట్ క్లినిక్ ప్రాజెక్ట్‌ను అందుబాటులోకి తీసుకువచ్చింది. ఈ ప్రాజెక్టును ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ రాజ్‌కోట్ ఎయిమ్స్‌లో ప్రారంభించారు. ఈ సందర్భంగా లార్డ్స్ మార్క్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ మానవ్ తేలి మాట్లాడుతూ, ఉన్నత్ భారత్ అభియాన్‌తో కలిసి అద్భుతమైన ఈ– స్మార్ట్ క్లినిక్ ప్రాజెక్ట్‌ను పరిచయం చేయడం పట్ల సంతోషిస్తున్నాను. ప్రజలందరికీ, సమానమైన ఆరోగ్య సంరక్షణ అందించాలనే మా లక్ష్యంలో ఇది ఒక ముఖ్యమైన అడుగు అని మేము నమ్ముతున్నాము... అని అన్నారు. లార్డ్స్ మార్క్ ఇండస్ట్రీస్ తమ సాంకేతిక భాగస్వామి డోజీ సహకారంతో అభివృద్ధి చేసిన ఈ స్మార్ట్ క్లినిక్, ఎటువంటి బాహ్య జోడింపులు లేకుండా రోగుల యొక్క ముఖ్యమైన ఆరోగ్య లక్షణాలను గుర్తించడానికి పేటెంట్ సాంకేతికతను ఉపయోగించుకుంటుంది. కేవలం 20 నిమిషాల్లో రక్తపరీక్షలు నిర్వహించగల సామర్థ్యం ఉన్న ఈ క్లినిక్ గ్రామీణ రోగులను ఆన్లైన్లో అగ్రశ్రేణి వైద్యులతో అనుసంధానం చేస్తుంది. ఐఐటి ఢిల్లీలోని ఫౌండేషన్ ఫర్ ఇన్నోవేషన్ టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్‌లో నేషనల్ కోఆర్డినేటర్ విజేంద్ర కుమార్ విజయ్, ఈ భాగస్వామ్యం గురించి మాట్లాడుతూ లార్డ్స్ మార్క్ ఇండస్ట్రీస్ లిమిటెడ్, ఉన్నత్ భారత్ అభియాన్, ఫౌండేషన్ ఫర్ ఇన్నోవేషన్ అండ్ టెక్నాలజీ ట్రాన్స్‌ఫర్ మధ్య సహకారం హెల్త్‌కేర్ యాక్సెస్‌ను ప్రజాస్వామ్యీకరించాలనే సామూహిక లక్ష్యంలో గణనీయమైన పురోగతిని సూచిస్తుంది. సమీప భవిష్యత్తులో భారతదేశ వైద్య మౌలిక సదుపాయాలపై పరివర్తనాత్మక ప్రభావాన్ని నేను అంచనా వేస్తున్నాను అని అన్నారు. తొలుత ఐదు కేంద్రాలలో విజయవంతమైన ట్రయల్స్ తర్వాత, ఈ స్మార్ట్ క్లినిక్ భారతదేశం అంతటా అందుబాటులోకి వస్తుంది. లార్డ్స్ మార్క్ ఇండస్ట్రీస్ ఈ క్లినిక్ను దేశవ్యాప్తంగా అందుబాటులోకి తీసుకురావాలని లక్ష్యంగా పెట్టుకుంది, పరీక్ష, కన్సల్టేషన్ ఫీజు ఒక రోగికి రూ. 1000 కంటే తక్కువలో అందించనుంది.

## రోడ్ స్టర్ లైఫ్‌కో.. ట్రెండ్స్ విత్ బెనిఫిట్స్ క్యాంపెయిన్



మింత్రలో అందుబాటులో ఉన్న 11 ఏళ్ల, అత్యంత ఇష్టపడే, ఎక్కువ మంది కోరుకుంటున్న బ్రాండ్లలో ఒకటైన రోడ్స్టర్ లైఫ్ కో తన కొత్త బ్రాండ్ క్యాంపెయిన్ ట్రెండ్స్ విత్ బెనిఫిట్స్‌ను ప్రారంభించింది. క్యాంపెయిన్‌లో బ్రాండ్ కొత్త అంబాసిడర్లు, ప్రముఖ స్టాండ్–అప్ కమెడియన్ జకీర్ ఖాన్, బాలీవుడ్ నటి జాక్వెలిన్ ఫెర్నాండెజ్ ఉన్నారు. ట్రెండ్–ఫస్ట్ ఫ్యాషన్ ఆఫర్లను ఈ క్యాంపెయిన్ హైలైట్ చేస్తోంది. స్టాండ్–అప్ కమెడియన్ జాకిర్ ఖాన్, బాలీవుడ్ నటి జాక్వెలిన్ ఫెర్నాండె జ్‌లను బ్రాండ్ ప్రచారకర్తలుగా ఎంపిక చేసుకోవడం బ్రాండ్‌కు సాపేక్షత, ఫ్యాషన్ విశ్వసనీయతల ప్రత్యేక సమ్మేళనాన్ని అందిస్తూ, తన తాజా పొజిషన్కు అనుగుణంగా ఉంటుంది. తన మొదటి ఫ్యాషన్ బ్రాండ్ కార్యక్రమంగా జాకిర్ నిరాడంబరమైన ప్రారంభం నుంచి పెద్దదిగా చేసిన వ్యక్తిగా సాపేక్షతకు ప్రతిరూపంగా నిలిచారు. ఆయన దేశవ్యాప్తంగా ఉన్న అభిమానులతో అనుసంధానం కాగలరు. సోషల్ మీడియాపై చక్కని పట్టుతో, బలమైన అభిమానులను అలరించగలరు. అలాగే తన ఆకర్షణీయమైన, స్టైలిష్ ఫ్యాషన్‌తో గుర్తింపు దక్కించుకున్న జాక్వెలిన్ బ్రాండ్‌కు ఫ్యాషన్ అధికారాన్ని జోడిస్తుంది. తొలి మహిళా బ్రాండ్ అంబాసిడర్‌గా ది రోడ్స్టర్ లైఫ్ కో కోసం, ఆమె తన ఫ్యాషన్ ఎంపికలకు పర్యాయపదంగా– అధునాతనమైనప్పటికీ సౌకర్యవంతమైన, స్టైలిష్, ఆచరణాత్మకమైనదిగా బ్రాండ్‌కు సరిగ్గా సరిపోయేలా ఉంటుంది. దీనితో, ది రోడ్స్టర్ లైఫ్ కో తమ విస్తృత అభిమానుల సంఖ్య అవసరాలకు అనుగుణంగా, అధునాతనమైన, బ్రాండ్ ఫ్యాషన్ని వారికి అందుబాటులోకి తీసుకురావడంలో కీలక పాత్ర పోషిస్తోంది.

## వెస్టీజ్ వ్యవస్థాపక దినాన మహిళల సాధికారత




ఆర్థిక స్వాతంత్ర్యం చాలా కీలకమైన యుగంలో, భారతదేశం అంతటా మహిళలు డైరెక్ట్ సెల్లింగ్ ద్వారా వ్యవస్థాపక వృద్ధికి ప్రత్యేకమైన మార్గాన్ని కనుగొంటున్నారు. డైరెక్ట్ సెల్లింగ్ యొక్క రూపాంతర ప్రభావం మహిళలు ఈ ప్లాట్‌ఫారమ్‌ను ఆర్థిక స్వాతంత్ర్యం సాధించ డానికి, వారి వ్యవస్థాపక ప్రయాణాన్ని రూపొందించడానికి ఒక సోపాన రాయిగా ఉపయోగించుకోవడానికి అనుమతిస్తుంది.

భారతదేశంలోని ప్రముఖ హోమ్–గ్రోన్ డైరెక్ట్ సెల్లింగ్ కంపెనీలలో ఒకటైన వెస్టీజ్ మార్కెటింగ్ ఈ పరివర్తనలో కీలక పాత్ర పోషిస్తుంది, ట్రస్ట్ రీసెర్చ్ అడ్వైజరీ ) ద్వారా 2023లో భారతదేశపు అత్యంత విశ్వసనీయ డైరెక్ట్ సెల్లింగ్ బ్రాండ్గా గౌరవనీయమైన బిరుదును సంపాదించింది.

వెస్టీజ్ లింగ సమానత్వాన్ని విశ్వసిస్తుంది. దాని ప్రజల నైపుణ్యాలను పెంపొందించడం, సాధికారత కల్పించడంపై దృష్టి పెడుతుంది. 2004లో ప్రారంభమైనప్పటి నుండి, కంపెనీ మహిళలు, యువత, రిటైర్డ్ ప్రొఫెషనల్స్‌తో పాటు ఇతరులకు సాధికారత కల్పించేందుకు కృషి చేసింది.

సమాన అవకాశాలతో కూడిన బలమైన వ్యాపార నమూనాతో, వెస్టీజ్ చాలా మంది మహిళలు తమ ప్లాట్‌ఫారమ్‌లో చేరడానికి, ఆర్థికంగా స్వతంత్రంగా మారడానికి వీలు కల్పించింది. ఇది వారి వ్యవస్థాపక ప్రతిభను సాధికారపరచడం, ప్రారంభించడం ద్వారా డైరెక్ట్ సెల్లింగ్ రంగాన్ని అభివృద్ధి చేయడానికి మహిళల సహజ ప్రతిభను ఉపయోగించడం లక్ష్యంగా పెట్టుకుంది.

## మార్కెట్‌ను కుదిపేసిన పోకో - ఎయిర్‌టెల్




సాంకేతికతను మరింత అందుబాటులోకి తీసుకురావాలనే తన నిబద్ధతకు అనుగుణంగా, ప్రముఖ వినియోగదారు టెక్నాలజీ బ్రాండ్ పోకో ఇండియా, మార్కెట్లో అత్యంత సరసమైన 5 స్మార్ట్ఫోన్– పోకో ఎం6 5జి ను విడుదల చేసేందుకు భారతీ ఎయిర్టెల్తో మరోసారి భాగస్వామ్య ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఎయిర్టెల్ ప్రీపెయిడ్ కనెక్షన్తో, పోకో పోకో ఎం6 5జి మార్చి 10, 2024 నుంచి రూ.8,799కి సరసమైన ధరతో అందుబాటులోకి వస్తుంది. డిజిటల్ విప్లవంలో భాగంగా యువతకు సాధికారత కల్పిస్తూ, భారతదేశ వ్యాప్తంగా 5జి సేవలను అందుబాటులోకి తీసుకురావాలన్న తన లక్ష్యంలో భాగంగా పోకో ఇప్పుడు ఎయిర్టెల్ మరియు ఫ్లిప్కార్ట్ సహకారంతో ఈ స్మార్ట్ఫోన్ మార్కెట్లోకి తీసుకువస్తోంది. ప్రత్యేక ధరతో పాటు, ఈ పరికరాన్ని కొనుగోలు చేసే అన్ని ఎయిర్టెల్ ప్రీపెయిడ్ కస్టమర్లు ఎయిర్టెల్ నుంచి ఒకేసారి 50 జిబి మొబైల్ డేటాను పొందుతారు. ఈ ఆఫర్ను పొందాలనుకునే నాన్–ఎయిర్టెల్ వినియోగదారులు ఈ ప్రయోజనాన్ని పొందేందుకు తక్షణ యాక్టివేషన్తో ఎయిర్టెల్ ద్వారా డోర్స్టెప్ సిమ్ డెలివరీని ఎంచుకోవచ్చు. పోకో మరియు ఎయిర్టెల్ మధ్య సహకారం భారతదేశ వ్యాప్తంగా వినియోగదారులకు అగ్రశ్రేణి, జేబుకు భారం కాని విధంగా స్మార్ట్ఫోన్లను అందుబాటులోకి తీసుకురావడంలో చెప్పుకోదగ్గ పురోగతిని సాధించాయి. దీని విశేషమైన ఫీచర్లు, పోటీ ధర మరియు ఎయిర్టెల్ సేవల అనుబంధ ప్రయోజనాలతో, పోకో ఎం6 స్మార్ట్ఫోన్ మార్కెట్లో శాశ్వత ప్రభావాన్ని చూపేందుకు సిద్ధంగా ఉంది.

## ఐరన్ విల్‌కి వేదాంత సేసా గోవా సెల్యూట్



గోవా : సమానత్వం, వైవిధ్యం, కార్యాలయంలో చేర్చడం మరియు మహిళా సాధికారత కోసం వేదాంత నిబద్ధతకు అనుగుణంగా, వేదాంత సేసా గోవా తన జాతీయ ప్రశంసలు పొందిన చొరవను ముందుకు తీసుకువెళ్లింది భారతదేశంలో మరియు వెలుపల అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా. ఉద్వేగభరితమైన వేడుకలతో, సేసా గోవా సిఈఓ – శ్రీ నవిన్ జాజు మరియు సేసా గోవాసిఎఫ్ఓ శ్రీ సౌరవ్ సెక్సరియా, డా. దీపా మాలిక్, సాక్షి కాలే, సిసిల్లే రోడ్రగ్స్ వంటి మహిళా సాధకుల విజయాలను సత్కరించారు. సంస్థ లోపల మరియు వెలుపల ఉన్న మహిళల 'ఐరన్ విల్'కి నివాళులు అర్పిస్తూ, వారి అసాధారణమైన సహకారాన్ని గౌరవిస్తూ, మహిళా సాధకుల కథనాలను గుర్తించడం ఈ ప్రచారం లక్ష్యం. ఈ సంవత్సరం ఈవెంట్లలో మహిళల సంక్షేమం మరియు శ్రేయస్సు కోసం పనిచేసిన పురుషులకు సత్కారాలు కూడా ఉన్నాయి. అర్జ్ నుండి అరుణేంద్ర పాండే ఎన్జిఓ స్ట్రీట్ ప్రొవిడెన్స్ నుండి డొనాల్డ్ ఫెర్నాండెజ్. పాల్గొనక్నారు. ఈ కార్యక్రమంలో, శ్రీమతి దీపా మాలిక్, అర్జున అవార్డు గ్రహీత పారా–ఒలింపిక్ సిల్వర్ మెడలిస్ట్, మ్లాడుతూ వేదాంత సేసా గోవా లో భాగమైనందుకు నేను గౌరవంగా భావిస్తున్నాను. 'ఉక్కు మహిళ' అని పిలవబడటం నాకు చాలా గర్వకారణం మరియు నేను 'వైకల్యానికి మించిన సామర్థ్యాన్ని' ప్రదర్శిస్తూనే ఉంటాను మరియు వారి ప్రయత్నాలలో మహిళలకు మద్దతునిస్తూనే ఉంటాను. మహిళల ఉక్కు సంకల్పానికి వందనం చేస్తున్న ఈ ప్రచారానికి సేసా గోవా టీమ్ మొత్తానికి నా శుభాకాంక్షలు. పద్మశ్రీ, ఖేల్ రత్న, మరియు అర్జున అవార్డులతో సహా ప్రతిష్ఠాత్మకమైన ప్రశంసలు అందుకున్న ఆమె భారతీయ క్రీడా చరిత్ర ఖాతాల్లో తన పేరును సుస్థిరం చేసుకుంది. ఆమె తన ఫౌండేషన్ వీలింగ్ హ్యాపీనెస్ ద్వారా వైకల్యాలున్న నిరుపేదలను శక్తివంతం చేయడానికి మరియు ఎనేబుల్ చేయడానికి అవిశ్రాంతంగా కృఎషి చేస్తోందన్నారు.



## కోకా-కోలా సారథ్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం 2

అంతర్జాతీయ మహిళా దినోత్సవం 2024 సందర్భంగా, భా హిందుస్థాన్ కోకా–కోలా బెవరేజెస్ ఆర్థిక, డిజిటల్ అక్షరాస్యతను అందించడానికి తన బహుళ–రాష్ట్ర మహిళా సాధికారత కార్యక్రమాన్ని విజయవంతంగా పూర్తి చేసినట్లు ప్రకటించింది. 25,000 మంది మహిళలకు శిక్షణ. ఈ స్మారక సాధన గత సంవత్సరం ఆగస్టులో ప్రకటించిన మహిళా సాధికారత కోసం ప్రతిజ్ఞతో ప్రతిధ్వనిస్తూ, ఆర్థిక చేరిక , డిజిటల్ స్వీకరణలో లింగ విభజనను తగ్గించడంలో గణనీయమైన పురోగతిని సూచిస్తుంది. వై4డి ఫౌండేషన్ భాగస్వామ్యంతో ఈ కార్యక్రమం నిర్వహించబడింది. మహారాష్ట్ర, గుజరాత్, మధ్యప్రదేశ్, తెలంగాణ, తమిళనాడు, ఆంధ్రప్రదేశ్, కర్నాటక, గోవా, పశ్చిమ బెంగాల్, బీహార్, అస్సాం, ఒడిశాతో సహా 12 భారతీయ రాష్ట్రాల విభిన్న ప్రకృతి దృశ్యాలలో విస్తరించి ఉన్న ఈ కార్యక్రమం డైనమిక్ క్లాస్‌రూమ్ ఆధారిత పద్ధతిని అనుసరించింది. ఇది వివిధ నేపథ్యాల నుండి వచ్చిన మహిళల విభిన్న అవసరాలు, ఆసక్తులు, నైపుణ్యం స్థాయిలను తీర్చడానికి రూపొందించబడింది, వారు ఆర్థిక, సాంకేతికత యొక్క శక్తిని ఉపయోగించుకునేలా చేస్తుంది.

### 100 మిలియన్‌కి పైగా స్ట్రీమింగ్ సాధించిన

## అంబాజీపేట మ్యారేజి బ్యాండు




హైదరాబాద్: థియేటర్స్‌లో సందడి చేసిన ఎమోషనల్ డ్రామా అంబాజీపేట మ్యారేజి బ్యాండు చిత్రం రీసెంట్‌గా ఆహాలో విడుదలైన సంగతి తెలిసిందే. ఇప్పుడీ చిత్రం సాధించిన రికార్డ్‌తో అందరి దృష్టిని ఆకర్షిస్తోంది. అతి తక్కువ సమయంలోనే 100 మిలియన్స్ స్ట్రీమింగ్ మినిట్స్‌ను సినిమా సాధించటం విశేషం. దుష్యంత్ కటికనేని దర్శకత్వం వహించిన ఈ సినిమా ఎమోషనల్ రోలర్ కోస్టర్‌గా ప్రేక్షకులను అలరించింది. సుహాస్, శివాని నగరం, శరణ్య ప్రదీప్ చక్కటి నటనతో పాటు దుష్యంత్ కటికనేని అద్భుతమైన దర్శకత్వం అంబాజీపేట మ్యారేజి బ్యాండు చిత్రాన్ని తప్పక చూడాల్సిన చిత్రంగా గుర్తింపును సాధించుకునేలా చేసింది. సినిమాను తెరకెక్కించిన విధానం ఆకట్టుకుంటోంది. అంబాజీపేట మ్యారేజి బ్యాండు సక్సెస్ ప్రపంచ వ్యాప్తంగా అన్నిచోట్ల ప్రతిధ్వనిస్తోంది. స్ట్రీమింగ్‌లోనూ చక్కటి ప్రభావాన్ని ఈ చిత్రం చూపించింది. ప్రేక్షకుల హృదయాల్లో ఈ చిత్రం తనదైన స్థానాన్ని దక్కించుకుంది.

## తిరుపతిలో నూతన బ్లూ స్క్వేర్ ఔట్‌లెట్ తెరిచిన యమహా



ఇండియా యమహా మోటర్ (ఐవైఎం) ప్రైవేట్ లిమిటెడ్ నూతన బ్లూ స్క్వేర్ ఔట్‌లెట్‌ను ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో ప్రారంభించినట్లు వెల్లడించింది. ఈ నూతన అవుట్‌లెట్ 3,980 చదరపు అడుగుల విస్తీర్ణంతో 'ఆర్కె ఎంటర్‌ప్రైజెస్' బ్యానర్‌పై తిరుపతిలోని రేణిగుంట రోడ్డు వద్ద ప్రారంభించబడింది. యమహా బ్లూ స్క్వేర్ షోరూమ్‌లు అత్యంత వ్యక్తిగతీకరించిన విధానం ద్వారా సమగ్రమైన సేల్స్, సర్వీస్, సపోర్ట్‌లో కస్టమర్లకు అత్యుత్తమ అనుభవాన్ని అందించడానికి రూపొం దించబడ్డాయి ఈ ప్రత్యేకమైన అవుట్‌లెట్‌లు బ్రాండ్ యొక్క నిజమైన స్ఫూర్తిని కలిగి ఉంటాయి. కస్టమర్లకు అత్యుత్తమమైన, సమగ్రమైన అనుభవాన్ని అందించడానికి సూక్ష్మంగా రూపొందించబడ్డాయి. వారు వ్యక్తిగతీకరించిన విధానాన్ని ఉదాహరణగా చూపుతూనే, ప్రతి కస్టమర్ విలువైన, సంతృప్తి చెందినట్లుగా భావించగలరనే భరోసా అందిస్తారు. ఈ ప్రత్యేకమైన అవుట్‌లెట్‌లపై ఆధారపడటం ద్వారా, రేసింగ్ ప్రపంచంలోకి వినియోగదారులకు ప్రవేశ ద్వారం అందించాలని బ్రాండ్ యమహా లక్ష్యంగా పెట్టుకుంది.

## టాటా వాణిజ్య వాహనాల ధరలు పెంపు



ముంబై : భారతదేశపు అతిపెద్ద వాణిజ్య వాహనాల తయారీ సంస్థ అయిన టాటా మోటార్స్, 1 ఏప్రిల్ 2024 నుండి తమ వాణిజ్య వాహనాల ధరలను 2% వరకు పెంచనున్నట్లు ప్రకటించింది. గత ఇన్పుట్ ఖర్చుల యొక్క అవశేష ప్రభావాన్ని భర్తీ చేయడానికి ధరల పెరుగుదల. ధరల పెరుగుదల వ్యక్తిగత మోడల్, వేరియంట్ ప్రకారం మారుతూ ఉంటుంది, అయితే ఇది మొత్తం వాణిజ్య వాహనాల శ్రేణికి వర్తిస్తుంది.

## స్పాటిఫైకి ఐదేళ్లు పూర్తి

ఆడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫారమ్‌లో ప్రపంచంలోని 79వ మార్కెట్ అయిన భారతదేశంలో ఐదేళ్లు పూర్తి చేసుకుంది. ప్రారంభించినప్పటి నుండి, బ్రాండ్ దేశంలోని ఆడియో క్రియేటర్ కమ్యూనిటీని పెంచడం, వినియోగదారుల కోసం స్థానికీకరించడం, శ్రోతలు సంగీతం, ప్యాడ్‌క్యాస్ట్‌లను కనుగొనడం, వినియోగించడం కోసం స్ట్రీమింగ్‌ను డిఫాల్ట్ మార్గంగా చేయడంపై దృష్టి సారించింది. ఉత్పత్తి ఫీచర్లు, ప్రీమియం ప్లాన్లు, ప్లేలిస్ట్ క్యూరేషన్, బ్రాండ్ ప్రచారాలు, ఆన్–గ్రౌండ్ అనుభవాల స్థానికీకరణ ద్వారా, స్పాటిఫై తన బ్రాండ్ లవ్ మెట్రిక్‌లో జనవరి 2020 నుండి ఇప్పటి వరకు రెట్టింపు కంటే ఎక్కువ పెరిగింది, ప్రస్తుతం ఇది ఆల్–టైమ్ గరిష్ట స్థాయి 77%, భారతదేశంలో అత్యంత ఇష్టపడే ఆడియో స్ట్రీమింగ్ బ్రాండ్. ఇది జెన్జెడ్, మిలీనియల్స్‌కు మాత్రమే పరిమితం కాదు. మార్కెట్‌లో స్పాటిఫైలో అతిపెద్ద శ్రోతలను కూడా ఏర్పరుచుకున్నందున, 400+ బ్రాండ్‌లు ఇక్కడ ప్రారంభించినప్పటి నుండి ప్లాట్‌ఫారమ్‌పై ప్రకటనలు చేశాయి.

## ఎన్నికల ముందు కాంగ్రెస్‌కు షాక్..



దిల్లీ: లోక్సభ ఎన్నికలు సమీపిస్తున్న వేళ కాంగ్రెస్ కు గట్టి ఎదురుదెబ్బ తగిలింది. తమ బ్యాంకు ఖాతాల పై ఐటీ విభాగం ఎలాంటి చర్యలు చేపట్టకుండా ఆదేశాలివ్వాలంటూ కాంగ్రెస్ దాఖలు చేసిన పిటిషన్ను ఆదాయపు పన్ను అప్పిలేట్ ట్రైబ్యునల్ కొట్టివేసింది. అయితే, హైకోర్టులో అప్పీల్ చేసుకునేందుకు వీలుగా ఈ తీర్పుపై 10 రోజుల పాటు స్టే విధించాలని హస్తం పార్టీ అభ్యర్థించింది. దాన్ని కూడా ట్రైబ్యునల్ తిరస్కరించింది.
2018-19 మదింపు సంవత్సరానికి సంబంధించిన ఐటీ రిటర్నుల విషయంలో ఆదాయపు పన్ను విభాగం గతంలో కాంగ్రెస్కు పలుమార్లు నోటీసులు జారీ చేసింది. వీటికి పార్టీ నుంచి ఎలాంటి సమాధానం రాలేదు. దీంతో చర్యలు చేపట్టిన ఐటీ విభాగం.. ఇటీవల రూ.210 కోట్ల పన్ను రికవరీ నిమిత్తం కాంగ్రెస్కు చెందిన పలు ప్రధాన బ్యాంకు ఖాతాలను ఫ్రీజ్ చేసింది. దీనిపై పార్టీ ట్రైబ్యునల్ను ఆశ్రయించడంతో స్వల్ప ఊరట లభించింది.
దీనిపై తదుపరి విచారణ చేపట్టేంతవరకు బ్యాంకు ఖాతాలను యథావిధిగా నిర్వహించుకునేందుకు ట్రైబ్యునల్ అనుమతినిచ్చింది. దీంతో ఆ అకౌంట్లను పునరుద్ధరించారు. అయితే, ఈ వ్యవహారం పెండింగ్లో ఉండగానే ఇటీవల ఐటీ అధికారులు తమ బ్యాంకు ఖాతాల నుంచి రూ.65కోట్లు విత్డ్రా చేశారని కాంగ్రెస్ ఆరోపించింది. తమ అకౌంట్లపై ఐటీ విభాగం ఎలాంటి చర్యలు చేపట్టకుండా ఆదేశాలివ్వాలని ట్రైబ్యునల్లో పిటిషన్ దాఖలు చేసింది.
దీనిపై తాజాగా విచారణ జరిపిన న్యాయస్థానం కాంగ్రెస్ అభ్యర్థనను కొట్టేయడంపై కాంగ్రెస్ ట్రెజరర్ అజయ్ మాకెన్ స్పందించారు. ట్రైబ్యునల్ తీర్పుపై న్యాయపరమైన చర్చలు జరుపుతున్నామని, త్వరలోనే దీనిపై దిల్లీ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేస్తామని వెల్లడించారు.

# రాజ్యసభకు సుధా మూర్తి..



న్యూఢిల్లీ.. ప్రముఖ రచయిత్ర, ఫిలాన్త్రోపిస్ట్ సుధా మూర్తిని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము రాజ్యసభకు నామినేట్ చేశారు. సుధా మూర్తిని

- విభిన్న రంగాలకు సుధాజీ చేసిన కృషి అపారం
- మహిళాలందరికీ ఆమె స్ఫూర్తిదాయకం
- నారీ శక్తి అంటే ఇదేనంటూ ప్రధాని మోదీ ట్వీట్

అభినందిస్తూ, అంతర్జాతీయ మహిళా దినోత్సవం నాడు ప్రకటన వెలువడటం.. ఆమె రాజ్యసభలో ఉండటం దేశ నారీ శక్తికి శక్తివంతమైన నిదర్శనమని ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు.భారత రాష్ట్రపతి సుధా మూర్తిని రాజ్యసభకు నామినేట్ చేసినందుకు నేను సంతోషిస్తున్నాను. సామాజిక సేవ, దాతృత్వం, విద్యతో సహా విభిన్న రంగాలకు సుధా జీ చేసిన కృషి అపారమైనది, స్ఫూర్తిదాయకం. రాజ్యసభలో ఆమె ఉనికి మనకు శక్తివంతమైన నిదర్శనం. నారీ శక్తి, మన దేశ భవిష్యత్తును రూపొందించడంలో మహిళల శక్తి, సామర్థ్యాన్ని ఉదాహరణగా చూపుతుంది. ఆమెకు ఫలవంతమైన పార్లమెంటరీ పదవీకాలం కావాలని కోరుకుంటున్నాను అని ప్రధాని మోదీ ట్వీట్ చేశారు
భారత రాష్ట్రపతి 12 మంది సభ్యులను కళలు, సాహిత్యం, శాస్త్రాలు, సామాజిక సేవలకు చేసిన కృషికి పార్లమెంటు ఎగువ సభకు నామినేట్ చేస్తారు.
సుధా మూర్తి భర్త నారాయణ మూర్తి ఐటీ దిగ్గజం ఇన్ఫోసిస్ వ్యవస్థాపకుడు. యుకే ప్రధాన మంత్రి రిషి సునక్ ఆమె అల్లుడు. ఆమె సామాజిక సేవను గుర్తించిన భారత ప్రభుత్వం.. భారతదేశంలో మూడవ అత్యున్నత పౌర పురస్కారం పద్మభూషణ్ను గత సంవత్సరం అందజేసింది. సుధా మూర్తి 2006లో పద్మశ్రీ పురస్కారాన్ని పొందారు. సరళతకు, నిజాయితీకి పేరుగాంచిన సుధా మూర్తి టెల్కో(ప్రస్తుతం టాటా మోటార్స్)లో ఇంజనీర్గా తన వృత్తిని ప్రారంభించారు. ప్రస్తుతం ఆమె ఇన్ఫోసిస్ ఫౌండేషన్ ఛైర్పర్సన్గా ఉన్నారు. ఆమె ఇంగ్లీష్, కన్నడ భాషలలో రచయిత. ఆమె పుస్తకాలను అన్ని ప్రధాన భారతీయ భాషలలోకి అనువదించారు.

# వంట గ్యాస్ సిలిండర్‌పై రూ.100 తగ్గింపు

- మహిళా దినోత్సవం నాడు ప్రధాని నరేంద్ర మోడీ కానుక
- ఉజ్వల లబ్ధిదారులకు రూ.503కే వంటగ్యాస్ సిలిండర్..
- మిగతావారు రూ.803కు పొందే అవకాశం
- రాయితీని 2025 మార్చి వరకు పొడిగించేందుకు ఆమోదం



డిల్లీ: మహిళా దినోత్సవం సందర్భంగా ప్రధాని మోదీ గుడ్న్యూస్ చెప్పారు. గృహ వినియోగ వంటగ్యాస్ సిలిండర్పై రూ.100 తగ్గిస్తున్నట్లు శుక్రవారం ప్రకటించారు. తద్వారా కుటుంబాలపై ఆర్థిక భారం తగ్గుతుందని పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికలకు కొన్ని వారాల ముందు ఈ ప్రకటన వెలువడడం గమనార్హం.తాజా తగ్గింపుతో దేశ రాజధాని దిల్లీలో 14.2 కిలోల సిలిండర్ ధర రూ.803కి చేరనుందని అధికారిక వర్గాలు వెల్లడించాయి. ఈరోజు అర్ధరాత్రి నుంచే కొత్త ధరలు అమల్లోకి వస్తాయని తెలిపాయి. స్థానిక పన్నుల ఆధారంగా రాష్ట్రాలను బట్టి ధరల్లో మార్పులు ఉంటాయి. అంతర్జాతీయ ధరలు దిగొచ్చిన నేపథ్యంలోనే దేశీయంగా తగ్గింపు సాధ్యమైందని ప్రభుత్వ వర్గాలు తెలిపాయి. పెట్రోల్, డీజిల్ ధరల్లో మాత్రం ఎలాంటి మార్పులేదు. గత 23 నెలలుగా అవి స్థిరంగా కొనసాగుతున్నాయి.
మహిళా దినోత్సవం సందర్భంగా మా ప్రభుత్వం ఎల్పీజీ సిలిండర్ ధరను రూ.100 తగ్గించాలని నిర్ణయించింది. దీనివల్ల దేశవ్యాప్తంగా లక్షలాది కుటుంబాలపై ఆర్థిక భారం గణనీయంగా తగ్గుతుంది. ముఖ్యంగా నారీశక్తికి ప్రయోజనం చేకూరుతుంది అని ప్రధానమంత్రి మోదీ ఎక్స్లో పోస్ట్ చేశారు. గత ఆరు నెలల్లో వంట గ్యాస్ ధరను తగ్గించడం ఇది రెండోసారి. గతేడాది ఐదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఒక్కో సిలిండర్పై కేంద్రం రూ.200 కుదించింది. దీంతో 14.2 కిలోల సిలిండర్ ధర రూ.1,103 నుంచి రూ.903కు దిగొచ్చింది. తాజాగా మరో రూ.100 తగ్గించటంతో అది రూ.803కు చేరింది.
దిల్లీలో ప్రధానమంత్రి ఉజ్వల యోజన కింద రూ.300 రాయితీ పొందుతున్న వారికి సిలిండర్ రూ.503కే లభించనుంది. మిగతావారు దీన్ని రూ.803కు పొందొచ్చు అని పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పురీ తెలిపారు. మరోవైపు ప్రధాని అధ్యక్షతన గురువారం భేటీ అయిన కేంద్ర క్యాబినెట్.. ఉజ్వల రాయితీని 2025 మార్చి వరకు పొడిగించేందుకు ఆమోదం తెలిపింది. 2023 అక్టోబర్లోనే ప్రభుత్వం ఈ సబ్సిడీని రూ.200 నుంచి రూ.300కు పెంచింది.
ఏప్రిల్-మేలో సార్వత్రిక ఎన్నికలు జరగనున్న విషయం తెలిసిందే. గతకొన్నేళ్లలో గణనీయంగా పెరిగిన గ్యాస్ ధరలు ఎన్నికల ప్రచారంలో కీలకాంశంగా మారనున్నాయి. 2021 జులై నుంచి 2023 ఆగస్టు మధ్య 14.2 కిలోల సిలిండర్ ధర రూ.294 పెరిగింది. ప్రతిపక్ష కాంగ్రెస్.. అధికార పార్టీపై విమర్శలకు దీన్ని అస్త్రంగా మార్చుకుంది.

# ప్రభుత్వమా! మేలుకో



- నిరుద్యోగులను ఆదుకో
- డీయస్సీతో పాటు టెట్ నిర్వహించాలి
- 11న రాష్ట్ర వ్యాప్తంగా నిరుద్యోగుల ఆందోళన..చలో హైదరాబాద్
- నిర్యుగుల జేఏసీ సమావేశంలో ఎంపీ ఆర్.కృష్ణయ్య

తెలంగాణ బ్యూరోప్రతినిధిః డీయస్సీతో పాటు టెట్ నిర్వహించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, ఎంపీ ఆర్.కృష్ణయ్య రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈనెల 11న చలో హైదరాబాద్ ఆందోళన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు పిలుపునిచ్చారు. ఇందిరాపార్క్ వద్ద భారీ ఎత్తున ధర్నా జరపనున్నట్లు తెలిపారు. శుక్రవారం నిరుద్యోగ జాక్ చైర్మన్ నీలం వెంకటేష్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆర్.కృష్ణయ్య మాట్లాడారు.డీయస్సీ తోపాటు టెట్ నిర్వహించాలని నిర్వహించడం సాంప్రదాయం. గతంలో మన రాష్ట్రం ప్రతిసారి డీయస్సీతో పాటు నిర్వహించారు. పక్క రాష్ట్రాలైన కర్ణాటక, ఛత్తీస్గడ్, ఆంధ్రప్రదేశ్ లలో డీయస్సీతో పాటు టెట్ వేశారు. టెట్ పాస్ కాకుండా టీచర్ పోస్టు రాయడానికి అర్హత రాదు. వేయడానికి ప్రభుత్వానికి అభ్యంతరాలు ఏమీ లేవు. టెట్ డీఎస్సీ నోటిఫికేషన్ ఒకేసారి వేయడానికి ప్రభుత్వానికి అభ్యంతరాలు ఏమిటి అని ప్రశ్నించారు.నిర్వహించి ఆరు నెలలు గడిచింది. గత టెట్ పరీక్షలో కేవలం 10 శాతం మంది మాత్రమే పాసయ్యారు. 90 శాతం మంది ఫెయిలయ్యారు. బీఈడీ, డీఈడీ పాసైన వారు 7 లక్షల మంది ఉన్నారు. కానీ వారిలో టెట్ పాస్ అయిన వారు కేవలం 3 లక్షల మంది మాత్రమే ఉన్నారు. రాయటానికి 4 లక్షల మంది ఉన్నారు. గత నోటిఫికేషన్ తర్వాత రెండు బ్యాచ్ డీఈడీ, బీఈడీ పాసయ్యారు. అలాగే 90 శాతం మంది ఫెయిల్ అయినవారు ఉన్నారు. లేకలేక డీఎస్సీ నోటిఫికేషన్ వేస్తున్నారు. గత నోటిఫికేషన్ లో తక్కువ పోస్టులు యున్న కారణంగా చాలామందికి టెట్ రాయలేదు. గత టెట్ లో సిలబస్ మారినందున టెట్ లో అర్హత సాధించలేదు. చాలామంది టీచర్స్ కు ప్రమోషన్ పొందడం లేదు ఇప్పుడు టెట్ రాసి పాస్ అయితే ప్రమోషన్ అర్హత పొందుతారు. టెట్ వేయడం వలన ప్రభుత్వానికి మంచి పేరు వస్తుంది.నిరుద్యోగులు టెట్ వెయ్యనందుకు తీవ్ర ఆగ్రహం అసంతృప్తితో ఉన్నారు. ఒక అవకాశం కోల్పోతామని నిరుద్యోగులు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారు. ఒకేసారి వేస్తే ప్రభుత్వానికి ఇబ్బంది ఏమీలేదు. కావున వెంటనే టెట్ నోటిఫికేషన్ వేయాలని విజ్ఞప్తి చేస్తున్నామని తెలిపారు. స్కూల్ అసిస్టెంట్ పోస్టులు చాలా తక్కువగా యున్నది. చేసిన వాళ్ళు 4లక్షలకు పైగా యున్నారు. కాని పోస్టులు చాలా తక్కువ 2200 మాత్రమే స్కూల్ అసిస్టెంట్ పోస్టులు యున్నవి. 75శాతం ప్రమోషన్ల ద్వారా ఇవ్వరాదని దీనిని 25 శాతంకు తగ్గించాలని, మిగతా డైరెక్ట్ రికట్ మెంట్ కోటా కింద భర్తీ చేయాలని కోరారు. ఎందుకంటే . వారికి ఒస్తులకు అర్హత లేకుండా చేశారు. మిగిలినవి స్కూల్ అసిస్టెంట్ పోస్టులకు తప్ప మిగతా పోస్టులకు అర్హత లేదు. చాలా అన్యాయం జరుగుతుందన్నారు. ప్రస్తుతం 11 వేల టీచర్ పోస్టుల భర్తీకే డీఎస్సీ ప్రకటించారు. కానీ 24వేలకు పైగా టీచరు పోస్టులు ఉన్నాయి. టీచర్ పోస్టులు సంఖ్య కూడా తక్కువగా వేశారు. సంఖ్య విషయంలో అధికారులు ఆధారపడకుండా నిరుద్యోగుల సంఘాలు, ఉద్యోగ సంఘాలతో సమావేశం జరిపి చర్చలు జరపాలని కోరారు. ఈ క్రింది అంశాలను పరిగణలోకి తీసుకొని ఖాళీలు నిర్ణయించాలని విజ్ఞప్తి చేస్తారు.

# తెలంగాణలో బీజేపీ ఆపరేషన్ ఆకర్ష్

- బీఆర్ఎస్ నేతలకు గాలం వేస్తున్న కమలదళం
- టిక్కెట్ ఆశించి భంగపడ్డ వారిపై దృష్టి
- త్వరలో బీజేపీలో చేరనున్న మాజీ ఎంపీ సీతారాం నాయక్
- అదే బాటలో మరికొంత మంది నేతలు




బీజేపీ నేత, మాజీ సీఎం నల్లారి కిరణ్‌కుమార్‌రెడ్డి జలగంను కలిసి బీజేపీలోకి ఆహ్వానించగా.. ఆయన సుముఖత వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. వీళ్లతోపాటు.. మరికొందరు బీఆర్ఎస్ నేతలతోనూ బీజేపీ సంప్రదింపులు జరుపుతున్నట్లు సమాచారం.

తెలంగాణ బ్యూరోప్రతినిధిః లోక్సభ ఎన్నికల కోసం.. తెలంగాణలో తొమ్మిది స్థానాలకు అభ్యర్థుల్ని ప్రకటించిన బీజేపీ మిగతా చోట్ల బలమైన అభ్యర్థుల కోసం వేట కొనసాగిస్తోంది. ఈ క్రమంలో ఆపరేషన్ ఆకర్ష్ మొదలుపెట్టి.. ప్రతిపక్ష బీఆర్ఎస్ నేతలకు గాలం వేస్తోంది. ఆ పార్టీలోని కీలక నేతలను.. టికెట్ ఆశించి భంగపడ్డ వాళ్లను.. టికెట్ దక్కే ఆస్కారం లేనివాళ్లను తమ వైపు తిప్పుకునే యత్నం చేస్తోంది. తాజాగా.. శుక్రవారంనాడు మహబూబాబాద్ మాజీ ఎంపీ, బీఆర్ఎస్ సీనియర్ నేత సీతారాం నాయక్ ఇంటికి బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి వెళ్లారు. ఇటీవల బీఆర్ఎస్ మహబూబాబాద్ పార్లమెంటరీ సన్నాహక సమావేశంలో.. సిట్టింగ్ ఎంపీ మాలోత్ కవితకే టికెట్ ఉంటుందని ఆ పార్టీ అధినేత కేసీఆర్ ప్రకటించారు. దీంతో అప్పటిదాకా క్షేత్రస్థాయిలో క్రియాశీలకంగా కనిపించిన సీతారాం నాయక్ ఒక్కసారిగా సైలెంట్ అయిపోయారు. కాకతీయ యూనివర్సిటీలో ప్రొఫెసర్ అయిన సీతారాం నాయక్.. 2014 లోక్సభ ఎన్నికల్లో అప్పటి కేంద్రమంత్రి బలరాం నాయక్‌ను ఓడించారు. అయితే గత ఎన్నికల్లో కేసీఆర్ చెప్పడంతో ఆయన పోటీకి దూరంగా ఉన్నారు. ఆ స్థానంలో రెడ్యా నాయక్ తనయ, మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే కవిత మాలోత్‌కు బీఆర్ఎస్‌కు టికెట్ ఇవ్వగా.. ఆమెనెగ్గారు. ఈసారి ఎలాగైనా టికెట్ దక్కుతుందనే ఆశతో ఉన్న సీతారాం నాయక్‌కు అధిష్టానం ప్రకటన తీవ్ర అసంతృప్తి కలిగించింది. దీంతో తమ పార్టీలో చేర్చుకుని సీతారాం నాయక్‌కు ఎంపీ టికెట్ ఆఫర్ చేసే యోచనలో బీజేపీ ఉన్నట్లు స్పష్టమవుతోంది. సీతారాం నాయక్ లాంటి వాళ్లు బీజేపీలోకి వస్తే కాదంటామా?.. బీజేపీలో చేరాలన్నది ఇక ఆయనే నిర్ణయించుకోవాలి.. సీతారాం నాయక్‌ను కలిసిన అనంతరం కిషన్‌రెడ్డి చెప్పిన మాటలివి. బీఆర్ఎస్ కోసం అహర్నిశలు శ్రమించా. కానీ, అధిష్టానం పట్టించుకోలేదు. బీజేపీ నుంచి చేరాలనే ప్రతిపాదన వచ్చింది. కార్యకర్తలతో చర్చించి త్వరలో నిర్ణయం ప్రకటిస్తా అని మీడియాకు సీతారాం నాయక్ తెలిపారు. ఇక.. గులాబీ జెండా పట్టుకునే నాథుడే లేని రోజుల్లో ఆయన ఖమ్మంలో ఆ పార్టీ తరపున గెలిచిన ఏకైక వ్యక్తి జలగం వెంకటరావు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ఐదవ ముఖ్యమంత్రి అయిన జలగం వెంగళరావు తనయుడే ఈయన. అయితే కాలక్రమేణ రాజకీయాలు ఆయన్ని బీఆర్ఎస్‌కు దూరం చేశాయి. మొన్నటి అసెంబ్లీ ఎన్నికల్లో మరో పార్టీ తరపున పోటీ చేసినా.. రెండో స్థానానికే పరిమితం అయ్యారాయన. దీంతో ఆయన్ని బీజేపీలోకి తీసుకుని ఖమ్మం ఎంపీ టికెట్ ఆఫర్ చేయాలని బీజేపీ భావిస్తోంది.

### హైదరాబాద్ ఎంపీ టిక్కెట్ మాధవీలతకు ఇవ్వడంపై కరాటే కల్యాణి స్పందన

తెలంగాణ బ్యూరోప్రతినిధిః హైదరాబాద్ లోక్ సభ స్థానం టిక్కెట్ను బీజేపీ... డాక్టర్ కొంపెల్ల మాధవీలతకు ఇవ్వడంపై ప్రముఖ సినీ నటి కరాటే కల్యాణి స్పందించారు. మాధవీలతకు టిక్కెట్ ఇవ్వడంపై తనకు ఎలాంటి అభ్యంతరం లేదని స్పష్టం చేశారు. తాను బీజేపీ నుంచి తెలంగాణలో పోటీ చేయాలని భావించడం లేదన్నారు. బీజేపీ తరపున ఆంధ్రప్రదేశ్ నుంచి పోటీ చేయాలని అనుకుంటున్నానని వెల్లడించారు.అదే సమయంలో టిక్కెట్ల కేటాయింపుపై రాష్ట్ర నాయకత్వంపై ఆమె అసహనం వ్యక్తం చేశారు. పార్టీలో కష్టపడిన వారికి టిక్కెట్లు ఇవ్వకుండా షో చేస్తున్న వారికి టిక్కెట్లు ఇస్తున్నారని ఆరోపించారు. ఓ మహిళకు టిక్కెట్ ఇవ్వడం ఆనందమేనని మాధవీలతను ఉద్దేశించి అన్నారు. కానీ టిక్కెట్ కోసమే ఆమె పెద్ద ఎత్తున సోషల్ మీడియాలో ప్రచారం చేసుకున్నట్లుగా తెలుస్తోంద న్నారు. బీజేపీ రాష్ట్ర నాయకత్వంలో లుకలుకలు ఉన్నాయన్నారు. కష్టపడిన వారిని అధిష్ఠానం వరకు వెళ్లకుండా చూస్తున్నారన్నారు.

## మోడీ నోట మినీ స్కర్ట్ మాట

- శతాబ్దాల క్రితం చెక్కిన శిల్పాల్లోనూ నేటి ఫ్యాషన్ శైలి
- నేషనల్ క్రియేటర్స్ అవార్డుల ప్రదానోత్సవంలో ప్రధాని మోడీ
- ఎప్పటిలానే ఈసారి క్లీన్‌స్వీప్ ఖాయం



ఢిల్లీ : ఫ్యాషన్ రంగంపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఎంతోకాలంగా ఈ రంగానికి భారత్ ఓ ఆవిష్కర్తగా నిలుస్తోందన్నారు. ఈసందర్భంగా ఆధునికతకు - ప్రాచీన భారతీయ కళాత్మకతకు మధ్య సంబంధాన్ని వివరించారు. నేషనల్ క్రియేటర్స్ అవార్డుల ప్రదానోత్సవం సందర్భంగా విజేతలతో ముచ్చటిస్తూ.. శతాబ్దాల క్రితం చెక్కిన శిల్పాల్లోనూ నేటి ఫ్యాషన్ శైలి స్పష్టంగా కనిపిస్తోందన్నారు.
ప్రపంచంలో రెడీమేడ్ జమానా నడుస్తోంది. మినీ స్కర్టులను ఆధునికతకు చిహ్నంగా ఎంతోమంది భావిస్తారు. ఓసారి కోణార్క్ కు వెళ్తే.. అక్కడ మినీ స్కర్టులతో కూడిన శతాబ్దాల నాటి విగ్రహాలను చూడొచ్చు. ఇప్పుడు ధరించినట్లుగానే అప్పుడు కూడా శిల్పాల భుజాలపైనా పర్సులు కనిపిస్తాయి. అటువంటి వస్త్రధారణ శైలిపై అప్పట్లో శిల్పాలు చెక్కేవారికీ అవగాహన ఉండేది అని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఫ్యాషన్ విభాగంలో విజేతగా నిలిచిన జాన్వీ (19) సింగ్ అనే కంటెంట్ క్రియేటర్కు అవార్డు ప్రదానం చేసిన అనంతరం ఆమెతో ఈ విషయాలు చెప్పారు.

### కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తుంది



తెలంగాణ బ్యూరోప్రతినిధిః వరంగల్ ఎంజీఎం ఆస్పత్రిలో మంత్రి కొండా సురేఖ శుక్రవారం పర్యటించారు. మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఎంజీఎం ఆసుపత్రిలో నూతనంగా ఉద్యోగంలో చేరిన స్టాఫ్ నర్స్‌లకు మంత్రి టోపీలు ధరింపజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నామన్నారు. నర్సింగ్ ఉద్యోగాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. పేదల ఆసుపత్రికి వచ్చిన పేషంట్లకు అంకిత భావంతో సేవలు అందించాలని అన్నారు. కొంతమందికి వేతనాలు అందక ఇబ్బందులకు గురయ్యారని.. 10 సంవత్సరాల పాలనలో టీఆర్ఎస్ ప్రభుత్వం ఏ ఉద్యోగులను కూడా పట్టించుకోలేదని విమర్శించారు. బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రణాళిక లేకుండా వరంగల్ జైలును కూలగొట్టిందన్నారు. ఆస్పత్రి పేరుతో భవనాలు నిర్మించి.. ఎంజీఎంకు తీరని అన్యాయం చేశారని మండిపడ్డారు. అప్పు తెచ్చి డబ్బు వృధా చేశారని విమర్శించారు. ఎవరైన ఉద్యోగులను ఇబ్బందులకు గురి చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో అవినీతి, అక్రమాలు త్వరలోనే బయటకు తీస్తామన్నారు. ఎంజీఎం ఆసుపత్రి ని అన్ని రకాలుగా తీర్చిదిద్దుతామని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు.

## సీఎం రేవంత్‌పై ఎమ్మెల్సీ కవిత ఫైర్



తెలంగాణ బ్యూరోప్రతినిధిః ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మరోసారి విరుచుకుపడ్డారు. రేవంత్ రెడ్డి మూన్నెళ్ళ ముఖ్యమంత్రి అంటూ వ్యాఖ్యలు చేశారు. రేవంత్ రెడ్డి రేసు గుర్రం కాదని.. గుడ్డి గుర్రమని సెటైర్ విసిరారు. శుక్రవారం ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళలకు జరుగుతున్న అన్యాయం, జీవో3ని రద్దు చేయాలని డిమాండ్ చేస్తూ ఇందిరా పార్క్ వద్ద భారత్ జాగృతి ఆధ్వర్యంలో చేపట్టిన ధర్నా ముగిసింది. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ.. ప్రభుత్వ ఉద్యోగాల్లో మహిళల వాటా మహిళకు రావాలని.. గత ప్రభుత్వం అమలు చేసిన రిజర్వేషన్‌లు అమలు చేయాలని డిమాండ్ చేశారు.
రేవంత్ అధికారంలోకి వచ్చాక నిరుద్యోగులకు ఇచ్చిన మాట తప్పారన్నారు. ఒక అమ్మాయి చనిపోతే రాజకీయానికి వాడుకున్నారని మండిపడ్డారు. కోర్టు తీర్పు పేరు చెప్పి రేవంత్ రెడ్డి తప్పించుకున్నారన్నారు. జీవో 3 నిజమైతే 30వేల ఉద్యోగాల్లో ఎంత రిజర్వేషన్లు అమలు చేశారని ప్రశ్నించారు. నిరుద్యోగులు కన్ఫ్యూజ్‌లో ఉన్నారన్నారు. నిరుద్యోగులకు కాంగ్రెస ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. చరిత్రలో మహిళలతో పెట్టుకున్న వారు ఎవరు బాగుపడరని.. తమ పోరాటం మహిళలకే కానీ పురుషులకు అన్యాయం చేయాలని కాదన్నారు. హారిజాంటల్ పద్దతిలో రిజర్వేషన్ పద్ధతి అమలు చేయాలని కవిత డిమాండ్ చేశారు.

### బిడ్డా... మల్లారెడ్డీ, మళ్లీ పాలు అమ్మేస్థాయికి

## తీసుకువెళతాం: మైనంపల్లి హెచ్చరిక



తెలంగాణ బ్యూరోప్రతినిధిః మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే మల్లారెడ్డిపై మైనంపల్లి హన్మంతరావు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం ఆయన కండ్లకోయలో మీడియాతో మాట్లాడుతూ... భూకబ్జాదారు అయిన మల్లారెడ్డిని కాంగ్రెస్ పార్టీలోకి రానిచ్చేది లేదని తేల్చి చెప్పారు. ఆయన అన్యాయంగా దోచుకున్న సొమ్ము తిరిగి ఇస్తేనే పార్టీలోకి రానిస్తామని అల్టిమేటం జారీ చేశారు. మల్లారెడ్డి అహంకారంతో ముందుకు వెళుతున్నాడని... తాను ఏ పదవి కావాలంటే ఆ పదవి వస్తుందని వాగుతున్నారని... కానీ బిడ్డా, ఇలా వాగితే నీ వెంట పడుతా.... నువ్వు ఏ పాలు అయితే అమ్మావో... ఆ స్థాయికి తీసుకువెళతానని హెచ్చరించారు. పాలమ్మిన... పూలమ్మిన అని చెబుతుంటారు కదా... మళ్లీ ఆ స్థాయికి కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకువెళుతుందన్నారు. గత కేసీఆర్ పాలనలో మల్లారెడ్డి, ఆయన అల్లుడు మర్రి రాజశేఖర్ రెడ్డిలు రూ.25వేల కోట్ల విలువైన దాదాపు 1200 ఎకరాల భూమిని కబ్జా చేశారని ఆరోపించారు. ఇటీవల గుండ్లపోచంపల్లిలో మల్లారెడ్డి అక్రమ నిర్మాణాలను కూల్చడంలో మున్సిపల్ కమిషనర్, తహసీల్దారు కుమ్మక్కైనట్లుగా తెలుస్తోందన్నారు. దుండిగల్ మున్సిపల్ కమిషనర్ కేసీఆర్ బంధువు అని... అలాగే తహసీల్దారు మల్లారెడ్డికి తొత్తు అని ఆరోపించారు.
అందుకే మల్లారెడ్డి నిర్మాణాలను పాక్షికంగా కూల్చేశారన్నారు. త్వరలో కూల్చివేతల సమయంలో తానే అక్కడ నిలబడతానన్నారు. బుల్డోజర్లు, ప్రొక్లెయినర్లు పెట్టి అక్రమ నిర్మాణాలను మొత్తం కూల్చేస్తామన్నారు. ఈ అయిదేళ్లు తాను మల్లారెడ్డిని వెంబడిస్తానని హెచ్చరించారు. కూల్చివేతలు చేపట్టకుండా విద్యార్థులను రెచ్చగొట్టవద్దని హితవు పలికారు. ఎన్నికల సమయంలో విద్యార్థులు, వారి తల్లిదండ్రుల చేత దొంగ ఓట్లు నమోదు చేయించి అడ్డదారిలో ఎమ్మెల్యేగా గెలిచారని ఆరోపించారు.
ప్రజా సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ పార్టీ ధ్యేయం అన్నారు. అక్రమార్కులపై కచ్చితంగా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మల్లారెడ్డి ప్రయివేటు యూనివర్సిటీ తీసుకువచ్చి బీసీ, ఎస్సీ విద్యార్థులకు తీవ్ర అన్యాయం చేశారని మండిపడ్డారు. మల్లారెడ్డీ... ఇక నీ ఆటలు సాగవు... ఒకవేళ కాంగ్రెస్ పార్టీలో చేరాలంటే ఆక్రమించుకున్న భూములు తిరిగి ఇచ్చేయాలని షరతు పెట్టారు. డబ్బులతోనే అన్నీ నడవవని గుర్తుంచుకోవాలని సూచించారు.



# తనను నమ్మిన కాపులను పవన్ కల్యాణ్ నట్టేట ముంచాడు

విజయవాడ : తనను నమ్మిన కావులను పవన్ కల్యాణ్ నట్టేట ముంచాడని ఏపీఎఫ్ డీసీ చైర్మన్ పోసాని కృష్ణమురళి ఘాటుగా విమర్శించారు. ఒకనాడు చంద్రబాబును తిట్టిన పవన్ కల్యాణ్ ఇప్పుడు ఆయననే దేవుడు అంటున్నాడని మండిపడ్డారు. కమ్మ నాయకుడైన చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాలని కావులకు చెబుతున్నాడని అన్నారు. పవన్ కల్యాణ్ ను మరో రంగా అనుకున్నారు కానీ, ఇలా చంద్రబాబును ముఖ్యమంత్రిని చేసేందుకు ప్రయత్నిస్తుండడాన్ని కావులు భరించలేకపోతున్నారని వ్యాఖ్యానించారు. వీడు బతికుంటే మనకు రాజకీయ భవిష్యత్తు లేదు అని భావించి వంగవీటి రంగాను చంద్రబాబు రోడ్డుపై నరికి నరికి చంపించాడు. ఆ ఘటనతో కావుల్లో కంటతడి పెట్టనివాళ్లంటూ లేరు. ప్రజల్లో ఏ ఒక్కరు కూడా అన్నం ముట్టినవాళ్లు లేరు. అప్పట్లో రంగా గారిని అంతగా ప్రేమించేవాళ్లు. అల్లూరి సీతారామరాజును ఎలా పిరికిపందల్లా చంపారో, రంగా గారిని కూడా అలా చంపారు. ఇదంతా 1987-88 నాటి సంగతి. ఇప్పుడు మా రంగన్న ఉంటే నూటికి నూరు శాతం ముఖ్యమంత్రి అయ్యేవాడు అని నేడు కావులు అనుకుంటున్న తరుణంలో పవన్ కల్యాణ్ తెరపైకి వచ్చాడు. కావు సోదరుల వద్దకు వెళ్లి నేనున్నాను అన్నాడు... నేను పార్టీ పెట్టాను అన్నాడు... మీ అందరూ నాకు అండగా ఉంటే నేను ముఖ్యమంత్రిని అవుతాను అన్నాడు. ఆ మాట చెప్పి చంద్రబాబును, బాలకృష్ణను, నారా లోకేశ్ ను తిట్టిన తిట్టు తిట్టకుండా తిట్టాడు. చంద్రబాబును పచ్చి బూతులు తిట్టాడు. నారా లోకేశ్ ను అయితే చెప్పనక్కర్లేదు.

# నాన్న వర్ధంతి నాడు నిర్ణయం

**● కడపలో పోటీకి వైఎస్ సునీత సంసిద్ధం ● 15వ తేదీన వివేకా అనుచరులతో కీలక సమావేశం**

కడప : వచ్చే ఎన్నికల్లో కడప నుంచి రసవత్తర రాజకీయం ఖాయంగా కనిపిస్తోంది. వైఎస్ సునీత తన రాజకీయ ప్రకటన చేయడానికి ఏర్పాట్లు చేసుకుంటున్నారు. వైఎస్ వివేకా వర్ధంతి ఈ నెల పదిహేనో తేదీన కుటుంబసభ్యులు, ఆత్మీయులతో ప్రత్యేక సమావేశం నిర్వహించడానికి ఏర్పాట్లు చేసుకున్నారు. వులివెందులలో సమావేశం ఏర్పాటు చేయాలనుకున్నా.. ఫంక్షన్ హాల్ విషయంలో ఇబ్బందులు ఎదురు కావడంతో కడపకు మార్చుకున్నారు. పదిహేనో తేదీన కడపలో కుటుంబసభ్యులు.. ఆత్మీయులతో సమావేశం నిర్వహించిన తర్వాత ఎన్నికల్లో పోటీపై సునీత కీలక ప్రకటన చేసే అవకాశాలు ఉన్నాయి.

ఇటీవల ఢిల్లీలో మీడియా సమావేశం నిర్వహించిన సునీత తనకు ప్రజా మద్దతు కావాలని కోరారు. ప్రజా తీర్పు కావాలన్నారు. ఇందు కోసం ప్రజల్లోకి వెళ్లాలనుకుంటున్నానని ఏ రూపంలో వెళ్లాలనేది ఇంకా నిర్ణయించుకోలేదన్నారు. అయితే ఇప్పుడు ఎన్నికల్లో పోటీకి నిర్ణయం తీసుకున్నట్లుగా భావిస్తున్నారు. వులివెందుల అసెంబ్లీకా పార్లమెంట్ కా అన్నదానిపై స్పష్టతకు వచ్చారని పదిహేనో తేదీన ప్రకటిస్తారని భావిస్తున్నారు. పోటీ సునీత చేస్తారా.. ఆమె తల్లి చేస్తారా అన్నది కూడా ఆ రోజే స్పష్టత వచ్చే అవకాశం ఉంది. వైఎస్ సునీత లేదా ఆమె తల్లి తెలుగుదేశం పార్టీ నుంచి పోటీ చేయడానికి అంగీకారం తెలిపే అవకాశం కల్పించేందుకు ఆ పార్టీ రెడీగా ఉందన్న సంకేతాలు వచ్చాయి. అయితే ఓ పార్టీ తరవున పోటీ చేయాలా.. విపక్షాల మద్దతుతో స్వతంత్రంగా పోటీ చేయాలా అన్నదానిపైనా చర్చల జరువుతున్నారు.

అయితే స్వతంత్రంగా పోటీ చేస్తే అన్ని పార్టీల మద్దతు లభిస్తుందని అంచనా వేస్తున్నారు. షర్మిల కాంగ్రెస్ పార్టీలో చేరినా..ఆ పార్టీ నుంచి పోటీ చేస్తే ఇతర పార్టీలు మద్దతుగా నిలిచే అవకాశాలు ఉండవు. అదే ఇండిపెండెంట్ గా పోటీ చేస్తే అన్ని పార్టీలు మద్దతు తెలిపే అవకాశాలు ఉంటాయి. ఈ కోణంలోనూ సునీత చర్చలు జరువుతున్నారు. సునీత ఇంత వరకూ ఎప్పుడూ రాజకీయాల జోలికి రాలేదు. ఎప్పుడూ మీడియా ముందుకు కూడా రాలేదు. తండ్రిని హత్య చేసిన తర్వాత మాత్రమే ఆమె తెరపైకి వచ్చారు. న్యాయం కోసం పోరాడుతున్నారు. ఇటీవలి వరకూ రాజకీయంగా ఆమె ముందడుగు వేస్తారని ఎవరూ చెప్పలేదు. కానీ తన తండ్రి హంతకులకు సీఎం జగన్ మద్దతు ఇస్తున్నారని.. కాపాడుతున్నారని గట్టిగా నమ్ముతున్నందున రాజకీయ వేదికపైకి వచ్చి ప్రజల మద్దతు కోరేందుకు సిద్ధమవుతున్నారు.

గతంలో వైఎస్ వివేకానందరెడ్డి .. జగన్ సొంత పార్టీ పెట్టుకున్నప్పటికీ కాంగ్రెస్ లో ఉండిపోయారు . కాంగ్రెస్ తరవున ఉపఎన్నికల్లో పోటీ చేసినా ఓడిపోయారు. మళ్లీ ఇప్పుడు వివేకా కుటుంబమే .. వైఎస్ జగన్



పెట్టిన పార్టీకి వ్యతిరేకంగా పోటీ చేయబోతున్నారు. కానీ ఈ సారి కాంగ్రెస్ తరవున కాకుండా.. కొత్తగా ఆలోచిస్తున్నారు. అప్పట్లో రాజకీయం అయితే.. ఇప్పుడు న్యాయం కోసం పోరాడుతున్నట్లుగా సునీత.. ఎన్నికల్లో పోటీ చేయనున్నారు. ఎలా చూసినా ఈ సారి పులివెందుల అసెంబ్లీ, కడప లోక్సభలో కీలకమైన పోరు జరగడం ఖాయంగా కనిపిస్తోంది.



# బీసీ ఓట్లు కావాలి...కానీ సీట్లు ఇవ్వం

**● అగ్రకులాలకే పెద్దపీట వేస్తున్న కాంగ్రెస్ ● రాష్ట్రంలో 56% బీసీల జనాభా ● రెడ్డి సామాజిక వర్గానికే పెద్ద పీట వేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ● పార్టీ నుంచి గెలిచిన 64 మంది ఎమ్మెల్యేలలో బీసీలు 22 ● రాష్ట్ర మంత్రివర్గంలో కేవలం బీసీలు ఇద్దరే ● నామినేటెడ్ కోటాలోనూ 80 శాతం ఓసీల భర్తీ ● జనగణనలో కుల గణనకు ఓకే అంటున్న హస్తం పార్టీ ● రాజ్యాధికారంలో వాటా ఏదని ప్రశ్నిస్తున్న బీసీలు ● తెలంగాణలో 17 ఎంపీ సీట్లలో 10 మాకే ఇవ్వాలని బీసీల డిమాండ్**

తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః తెలంగాణలోఅధికారం చేపట్టిన కాంగ్రెస్ పార్టీ మరో సమరానికి సన్నద్ధమవుతోంది. బీఆర్ఎస్ పదేళ్ల పాలనకు చరమగీతం పాడిన రాష్ట్ర ప్రజల ఆకాంక్షమేరకు పాలన కొనసాగిస్తున్నట్లు ఆ పార్టీ నేతలు స్పష్టం చేస్తున్నారు. అన్ని వర్గాలకు పెద్దపీట వేస్తామంటున్న హస్తం నేతలు ఆ దిశగా అడుగులు వేయడం లేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

త్వరలో లోక్‌సభ ఎన్నికలు జరుగనున్నాయి. తెలంగాణలో 17 ఎంపీ సీట్లు. రాష్ట్రంలో బీసీల జనాభా 56శాతం.10 ఎంపీ సీట్లు మాకే కేటాయించాలని బీసీలు డిమాండ్ చేస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ నుంచి 64 మంది ఎమ్మెల్యేలు గెలుపొందగా..అందులో బీసీలు 22 మంది. రాష్ట్ర ముఖ్యమంత్రిగా అనుముల రేవంత్ రెడ్డి పదవీ బాధ్యతలను చేపట్టిన నాటి నుంచి తనదైన మార్కును చాటుకుంటున్నారు. ప్రభుత్వంలోని కీలక శాఖలను సైతం రెడ్డి సామాజిక వర్గానికే దక్కినాయనే విమర్శలు ఉన్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సర్కార్‌లో బీసీ మంత్రులు పొన్నం ప్రభాకర్ మరొకరు కొండా సురేఖ బీసీలు. సీఎం రేవంత్ రెడ్డితో పాటు ఉత్తమ్ కుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకటరెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఓసీ సామాజిక వర్గానికే చెందిన వారు కాగా..తుమ్మల నాగేశ్వర్ రావు కమ్మ, జూపల్లి కృష్ణారావు వెలమ సామాజిక వర్గానికి చెందిన వారు. మల్లు భట్టి విక్రమార్క, దామోదర రాజనర్సింహ ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన వారు కాగా..ఎస్టీ సామాజిక వర్గానికి చెందిన సీతక్క మంత్రిగా బాధ్యతలను నిర్వహిస్తున్నారు. ఇలా తన సర్కార్‌లో కాంగ్రెస్ అధిష్టానాన్ని సైతం మెప్పించిన రేవంత్ అగ్రకులాలకే పెద్దపీట వేశారు.

అలాగే నామినేటెడ్ పదవుల్లో సైత 80శాతానికి పైగా ఓసీలకే కేటాయించడం గమనార్హం. రాష్ట్ర జనాభాలో సగానికి పైగా ఉన్న బీసీలకు అత్యధిక ఎంపీ సీట్లు ఇవ్వాలని బీసీ సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. గత 45ఏళ్లుగా బీసీల డిమాండ్లపై జాతీయ బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు అలుపెరుగని పోరాటం చేస్తున్నారు. రాజ్యాధికారంలో వాటా సాధించడమే తన జీవిత లక్ష్యమని ఘంటాపథంగా తెలియజేస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వంలో బీసీలకు సరియైన ప్రాతినిధ్యం లేదని ఆయన ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

జన గణనలో కులగణనకు ఓకే అంటున్న ఆ పార్టీ నేతలు రాష్ట్రాధికారంలో సరియైన వాటా ఎందుకు ఇవ్వడం లేదని ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. గత 3నెలల క్రితం అధికారంలోకి వచ్చిన వెంటనే 6 గ్యారెంటీల అమలు పై దృష్టి సారించింది. పథకాల అమలు సరే..పాలనలో వాటా ఏదని ప్రశ్నిస్తున్నారు. అసెంబ్లీ ఎన్నికలకు ముందు కూడా బీసీలకు ఎక్కువ సీట్లు ఇవ్వాలని ఆ పార్టీలోని ఒక వర్గం నిరసన రాగం వినిపించిన సంగతి తెలిసిందే.

అలాగే మాజీ పీసీసీ అధ్యక్షుడు పొన్నాల లక్ష్మయ్య వంటి నేతలు పార్టీ నేతలై విమర్శలు చేసి ఆ పార్టీకి రాజీనామా చేసిన విషయం కూడా తెలిసిందే. బీసీ వ్యతిరేక పార్టీలను ఓడిస్తామని కృష్ణయ్య హెచ్చరిస్తున్నారు. సీట్ల కేటాయింపులో మరి కొన్ని రోజుల్లోనే క్లారిటీ రానుంది. ఏది ఏమైనా బీసీలకు పెద్దపీట వేయనుందా..సీఎం రేవంత్ రెడ్డి మరోసారి తన సామాజిక వర్గానికి అగ్రతాంబూలం అందిస్తారా అనేది వేచిచూడాల్సిందే.

# భక్తుల గుండెల్లో పాగా

శ్రీశైలం,మేజర్ న్యూస్:మహా శివరాత్రి బ్రహ్మోత్సవాల్లో శ్రీశైల మల్లికార్జునుడి వైభోగాన్ని చూసి భక్తజనం తరించిపోయింది. ఉత్సవాల్లో భాగంగా ఎనిమిదవ రోజు శ్రుకవారం లక్షలాది మంది భక్తజనం మధ్య నిర్వహించిన ప్రభోత్సవం,నందివాహనసేవ కనుల పండువగా సాగాయి.సాయంత్రం అశేష భక్తజనం నడుమ ప్రభోత్సవం నిర్వహించారు.శివరాత్రి తర్వాతి రోజు జరిగే రథోత్సవ నిర్వహణకు వీలుగా ముందస్తుగా ప్రభోత్సవం జరుపుతారు.పుష్పాలతో అలంకరించిన ప్రభపై ఉత్సవమూ ర్తులను ఉంచి గంగాధర మండపం నుంచి నంది మండపం వరకు ప్రభోత్సవాన్ని నిర్వహించారు. అనంతరం శ్రీభ్రమరాంబా సమేతుడైన మల్లికార్జునుడు నందివాహనంపై ఊరేగాడు. నందివాహనంపై కొలువైన ఆదిదంపతులను ఆలయ ప్రదక్షిణ ద్వారా ఊరేగింపు నిర్వహించారు. ఈ ఊరేగింపులో వివిధ జానపద కళాకారుల నృత్య ప్రదర్శనలు భక్తులను ఆకట్టుకున్నాయి.

**శివరాత్రి వేళ ఇల కైలాసమైన**

శ్రీగిరిలో బ్రహ్మోత్సవ సంబరాలు అంగరంగ వైభవంగా సాగాయి. మది మదిలో మల్లన్నను స్మరిస్తుండ గా..అడుగడుగునా భక్తి భావం ఉప్పొంగంగా..దేదీప్యమానంగా ఆధ్యాత్మిక వెలుగులు విరాజిల్లుతుండగా..ఉత్సవాలు నేత్రానుభరితంగా నిర్వహిస్తుండగా..శ్రీశైల క్షేత్రం పుల కించిపోయింది.నంది వాహనంపై విహరించిన మల్లన్న ఆతర్వాత పాగా కట్టుకుని పెళ్లి పీటలెక్కి భ్రామ రీని వివాహమాడగా భక్తకోటి మురిసిపోయింది.



**శ్రీశైలేశుడికి రుద్రాభిషేకం**

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రాత్రి 10 గంటల నుంచి స్వామివారికి లింగోద్భవ కాల మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం జరిపించారు. నిష్ణాతులైన 11 మంది అర్చకులు, వేద పండితులు మహాన్యాసపూర్వకంగా రుద్ర మంత్రాలను పఠిస్తుండగా జ్యోతిర్లింగ స్వరూపుడైన స్వామి వారికి అభిషేకం జరిపించారు. ఆలయ ప్రాంగణంలోని పవిత్రమైన మల్లికాగుండంలోని జలాలతో, పంచామృతాలతో,పలు పలోదకాలతో ఈ అభిషేకం నిర్వహించారు.



**వైభవం..బ్రహ్మోత్సవ కల్యాణం**

రాత్రి 12 గంటల సమయంలో స్వామిఅమ్మవార్ల కల్యాణోత్సవం కనుల పండువగా జరిగింది.

స్వామివారు పాలతెలుపు వలె పట్టువస్త్రాన్ని ధరించి,తలపై ఒకవైపు గంగమ్మను,మరోవైపు నెల వంకను,మెడలో రుద్రాక్షమాలను, నుదుట విభూది రేఖలను, పట్టువస్త్రాలను ధరించి పెండ్లికు మారునిగా ముస్తాబు కాగా.. ముదురు ఎరుపు రంగు పట్టువస్త్రాలను ధరించి,నుదుట కల్యాణ తిలకాన్ని, బుగ్గన చుక్కను,సూర్యాభరణాలను ధరిం చిన భ్రమరాంబాదేవి పెళ్లి కూతురుగా ముస్తాబై వెండి పల్లకీలో పెండ్లి మండపానికి చేరుకున్నారు.పెళ్లి పీటలపై వధూవరులు ఆశీనులు కాగా ఆలయ అర్చకులు,వేదపండితులు బంధువర్గంగా నిలిచి వివాహం జరిపించారు.ఆయా కార్యక్రమంలో దేవదాయ శాఖ మంత్రి కొట్టు సత్యనారాయణ,నంద్యాల జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.శ్రీనివాసులు, జాయింట్ కలెక్టర్ రాహుల్ కుమార్ రెడ్డి,ఎస్పీ రఘువీర్ రెడ్డి,శ్రీశైలం ఎమ్మెల్యే శిల్పా చక్రపాణిరెడ్డి,ఆల య చైర్మన్ రెడ్డివారి చక్రపాణిరెడ్డి,ఈఓ పెద్దిరాజు, ధర్మకర్తల మండలి సభ్యులు మధుసూదన్ రెడ్డి,హనుమంతా నాయక్,మఠం విరూపాక్షయ్య స్వామి,ధర్మరాజు,డా.కనకదుర్గ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రారంభమైన అఖండ జ్యోతి యాత్ర

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మహాశివరాత్రి పురస్కరించుకొని శ్రీ లక్ష్మీనరసింహస్వామి 30వ అఖండ జ్యోతి యాత్ర శుక్రవారం ఉదయం 10 గంటలకు బర్కత్పురా చౌరస్తాలోని యాదగిరి భవన్ నుండి అఖండ జ్యోతి పాదయాత్ర బయలుదేరింది. చార్మినార్ చౌరస్తా, ముషీరాబాద్, గాంధీ హాస్పిటల్, చిలకలుగూడ చౌరస్తా, మెట్టుగూడ, తార్నాక, హబ్సిగూడ, సుప్రభాత హోటల్ చౌరస్తా వద్ద స్థానిక ప్రజల స్వాగతం స్వీకరించి రాత్రి 9 గంటల వరకు హై స్కూల్ వద్ద చేరుకొని విడిది చేస్తారు. శనివారం ఉదయం ఏడు గంటలకు ఉప్పల్లో బయలుదేరి ఆర్టీసీ వర్క్ షాప్ వద్ద 11 30 నిమిషాలకు వీరాంజనేయ స్వామి దేవాలయం, మేడిపల్లి, నారపల్లి చేరుకుంటుంది. విశ్రాంతి అనంతరం మూడు 30 గంటలకు తిరిగి బయలుదేరి అన్నోజిగూడ ప్రాంతంలో రాత్రి 7 గంటల ఘట్కేసర్ చేరుకుంటుంది. గ్రామస్తుల స్వాగతం స్వీకరించి ఎనిమిది గంటల ప్రాంతంలో ఘట్కేసర్ లోని ఎదులాబాద్ రోడ్డు మంకాలమ్మ గుడి వద్ద చేరుకొని విడిది ఉంటుంది. ఆదివారం ఉదయం ఏడు గంటల ఘట్కేసర్ లో బయలుదేరి బీబీనగర్ రైల్వే క్రాసింగ్ పగిడిపల్లికి చేరుకుంటుంది శ్రీ రామాలయం వద్ద స్థానిక యువకుల భజన బృందం వారి సాంస్కృతి కార్యక్రమాలు భజన అనంతరం నల్గొండ క్రాస్ రోడ్డు వద్దకు భువనగిరి భక్త బృందం వారి స్వాగతాన్ని స్వీకరిస్తారు. పురవీధుల్లో ఊరేగింపు సాగిన అనంతరం వివేరా హోటల్ వద్ద విడిది చేస్తుంది సోమవారం ఉదయం ఏడు గంటలకు భువనగిరిలో బయలుదేరి మధ్యాహ్నం 11:30 నిమిషములకు రాయగిరి బస్టాండ్ వద్ద చేరుకుంటుంది విశ్రాంతి అనంతరం రెండు గంటలకు తిరిగి బయలుదేరి స్టేషన్ వద్ద 15 నిమిషాలు బయోటిక్ ఇండస్ట్రీ వారి స్వాగతాన్ని స్వీకరించి సాయంత్రం 5:30 నిమిషాలకు యాదగిరిగుట్ట చేరుకొని అఖండ జ్యోతిని దేవాలయ అధికారులకు అప్పగించిన అనంతరం వైష్ణవ సమాఖ్య కార్యాలయం వద్ద వేదగోష జరుగుతుందని నిర్వాహకులు తెలిపారు.

**అఖండ జ్యోతి కమిటీ**

అఖండ జ్యోతి యాత్ర కమిటీ చైర్మన్ గా సద్ది వెంకటరెడ్డి, గౌరవ అధ్యక్షులుగా ఎంపల్లి బుచ్చిరెడ్డి,



అధ్యక్షులుగా మక్కపాటి చంద్రశేఖర రావు, ఉపాధ్యక్షులుగా దుగ్యాల పవన్ కుమార్, గౌరవ సలహాదారులుగా దిడ్డి బాలాజీ, ఎగ్జిక్యూటివ్ ప్రెసిడెంట్ లు గా కాసుల సత్యనారాయణ గౌడ్, మారం లక్ష్మారెడ్డి, ప్రధాన కార్యదర్శిగా గుండు ముత్తయ్య గౌడ్, సహాయ కార్యదర్శిగా బీ రాకేష్ కుమార్, కోశాధికారిగా గణపతి ఆర్గనైజింగ్ సెక్రటరీగా పడాల శ్రీకాంత్ లు నియమితులయ్యారు.

### 2 నియోజకవర్గాలకు

# టీడీపీ ఇంఛార్జీల నియామకం



విజయవాడ: టీడీపీ - జనసేన - బీజేపీ పొత్తు వేళ టీడీపీ శుక్రవారం కీలక నిర్ణయం తీసుకుంది. ఆ పార్టీ అధినేత చంద్రబాబు తాజాగా 2 నియోజకవర్గాలకు ఇంఛార్జీలను ఖరారు చేశారు. ప్రకాశం జిల్లా దర్శి నియోజకవర్గానికి హర్షిణి విద్యా సంస్థల అధినేత గోరంట్ల రవికుమార్, రైల్వేకోడూరు నియోజకవర్గానికి ముక్కా రూపానందరెడ్డిని ఇంఛార్జీలుగా నియమించారు. ఈ మేరకు టీడీపీ రాష్ట్ర అధ్యక్షుడు అచ్చెన్నాయుడు ప్రకటించారు. మరోవైపు, టీడీపీ ఎన్డీఏలో చేరడం దాదావు ఖాయమైపోయింది. అధికారిక ప్రకటనే తరువాయి. గురువారం రాత్రి జరిగిన చర్చల్లో ఇరు పార్టీలు ఓ అవగాహనకు వచ్చినట్టు సమాచారం. ఇన్ని రోజులు సాగిన పొలిటికల్ సీరియల్కు ఇవాళ వుల్స్టాప్ పడనుంది. 2014 సీన్ ఆంధ్రప్రదేశ్లో వునరావృఎతం కానుంది. తెలుగుదేశం, జనసేన, బీజేపీ కలిసి పోటీ చేయనున్నాయి. సీట్ల సర్దుబాటుపై కూడా ఓ అవగాహనకు వచ్చాయని సమాచారం. మూడు పార్టీలు కలిసి అధికారిక ప్రకటన చేయనున్నాయి. 175 అసెంబ్లీ సీట్లన్న ఆంధ్రప్రదేశ్లో జనసేన, బీజేపీ కలిసి 30 స్థానాల్లో పోటీ చేసే ఛాన్స్ ఉంది. 25 పార్లమెంట్ సీట్లలో 8 సీట్లలో ఈ రెండు పార్టీలు పోటీ చేస్తే... మిగిలిన 17 స్థానాల్లో టీడీపీ పోటీ చేయనుంది. జనసేనకు ఇప్పటికే మూడు ఎంపీ స్థానాలు కేటాయించారు. అంటే ఐదు ఎంపీ స్థానాల్లో బీజేపీ పోటీ పడనుంది. అదే టైంలో 24 ఎమ్మెల్యే సీట్లలో జనసేన పోటీ చేయనుంది. ఆరు సీట్లు బీజేపీకి కేటాయించనున్నారు. అరకు, అనకాపల్లి, కాకినాడ, రాజమండ్రి, నరసాపురం, మచిలీపట్నం, తిరుపతి, రాజంపేట ఎంపీ స్థానాలను బీజేపీ, జనసేనకు కేటాయించినట్లు తెలుస్తోంది. మిగిలిన చోట్ల టీడీపీ అభ్యర్థులు పోటీకి దిగుతారు.

### తెలుగు రాష్ట్రాలకు

# మరో 2 వందేభారత్ రైళ్లు



విశాఖపట్నం : రైల్వే ప్రయాణికులకు మరో గుడ్ న్యూస్. తెలుగు రాష్ట్రాల్లో మరో 2 వందేభారత్ రైళ్లు అందుబాటులోకి రానున్నాయి. ఈ నెల 12న కొత్తగా 10 వందే భారత్ రైళ్లను ప్రధాని మోదీ వర్చువల్ గా ప్రారంభించనుండగా.. 2 రైళ్లు ఏపీ, తెలంగాణలో నడపనున్నారు. ఇప్పటికే సికింద్రాబాద్ - విశాఖకు ఓ వందేభారత్ ట్రైన్ నడుస్తుండగా.. ఇది ఉదయం విశాఖ నుంచి బయలుదేరి మధ్యాహ్నం సికింద్రాబాద్ చేరుకుంటుంది. తిరిగి మధ్యాహ్నం 3 గంటలకు సికింద్రాబాద్ నుంచి బయలుదేరి రాత్రి 11 గంటలకు విశాఖకు చేరుకుంటుంది. అయితే, రద్దీ, డిమాండ్ దృఎష్ట్యా ఈ రూట్ లో మరో వందేభారత్ రైలును కేటాయించారు. ఈ రైలు ఉదయం సికింద్రాబాద్ లో బయలుదేరి మధ్యాహ్నానికి విశాఖ చేరుకుంటుంది. అలాగే, విశాఖ నుంచి మధ్యాహ్నం బయలుదేరి రాత్రికి సికింద్రాబాద్ చేరకుంటుంది. అలాగే, విశాఖ - భువనేశ్వర్ కు వందేభారత్ రైలును అందుబాటులోకి తీసుకురానున్నారు. భువనేశ్వర్ నుంచి హౌరాకు ఓ రైలు తిరుగుతుండగా, మరో అదనపు రైలును విశాఖ - భువనేశ్వర్ రూట్ లో కేటాయించారు. ఇంకా ఇతర రూట్లలో మరో 8 రైళ్లను ప్రారంభం కానున్నాయి.

### అప్పుడొకలా... ఇప్పుడొకలా

# ముద్రగడ వ్యవహారం దారుణం



విశాఖపట్నం : ముద్రగడ పద్మనాభం వైసీపీలోకి వెళ్లినంత మాత్రాన కావులు వెళ్ళరని టీడీపీ మహిళా అధ్యక్షురాలు వంగలవూడి అనిత అన్నారు. శుక్రవారం మీడియాతో మాట్లాడుతూ.. జనసేన అధినేత పవన్ కళ్యాణ్ చాలా క్లారిటీతో ఉన్నారన్నారు. రాష్ట్ర భవిష్యత్ కోసం చంద్రబాబు - పవన్‌లు నిలబడ్డారని అన్నారు. గతంలో రాజ్యాధికారం కోసం పవన్ కళ్యాణ్‌కు ముద్రగడ సూచన చేశారని.. మరిప్పుడు కావులకు జగన్రా జ్యాధికారం ఇస్తానన్నారా.. ముద్రగడ చెప్పాలని డిమాండ్ చేశారు. అప్పుడొకలా ఇప్పుడొకలా ముద్రగడ వ్యవహరించడం దారుణమన్నారు. ముద్రగడ వైసీపీ కోవర్ట్ అని కావులకు తెలిసిందన్నారు. పోలీసులు - పరాధాలు లేకుండా బయటికి రాలేని పరిస్థితిలో జగన్ ఉన్నారని వ్యాఖ్యలు చేశారు. రక్తం పంచుకుని వుట్టిన చెల్లి కాలికి బలపం కట్టుకుని తిరుగుతుందని.. ముందు ఆమెకు సమాధానం చెప్పాలి జగన్ అని వంగలవూడి అనిత వ్యాఖ్యలు చేశారు.

# ఘనంగా ఉమెన్స్ డే సెలబ్రేషన్స్



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: అంతర్జాతీయ మహిళా దినోత్సవం వురస్కరించుకొని శుక్రవారం మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన మేడ్చల్ అర్బన్ జిల్లా మహిళా మోర్చా ఉపాధ్యక్షురాలు చెన్నమనేని స్రవంతి హాజరయ్యారు ఈ సందర్భంగా చెన్నమనేని స్రవంతి మాట్లాడుతూ మహిళా జీవితం త్యాగంతో ముడిపడి ఉందని, జీవితమంతా త్యాగమేనని తల్లిగా, చెల్లిగా, బిడ్డగా సమాజానికే మాతృఎమూర్తిగా మహిళ జీవితమని అభివర్ణించారు. మహిళ తనకి తెలియకుండానే పెళ్ళిచేసేసి, ఇక నుండి మేము కాదు, నీ భర్తే నీ సౌభాగ్యం! నీ అత్త మామలే నీ తల్లి దండ్రులంటూ, క్రతువులేవో చేసేసి, నీవు మా ఇంట మరణించావు, నీ ఇంటి పేరు, నీ ఇంటి నొదిలి కొత్త ఇంట్లో జీవనం సాగించమని, కన్నీళ్ళతో ఒక్క పళాన కొత్త ఇంటికి పంపేస్తే, బేలగా, భయంగా కొత్త ఇంటికెళ్ళి కావురం అంటే ఏమిటో తెలీకుండా , భర్త చిటికెన వేలు పట్టుకుని వెళ్ళే ఓ మహిళా! నీకు నమస్కారం! అంటూ ప్రబోధించారు. స్త్రీ అంత వరకూ ఎంత అల్లరి చేసినా నాన్న కాపాడడంతో ఇంట్లో అల్లరి చేసే ఓ చిట్టి తల్లీ నీ అల్లరికి పడినదా తాళం అని అభివర్ణించారు. వుట్టింట్లో ఎలా ఉన్నా నీకు జరిగింది స్వర్గం అని ప్రతి మహిళ అనుకుంటుందన్నారు. అత్తింట్లో ఆరు దాటుతోందంటూ అత్తమ్మ గర్జనలలో చెదిరేనా నీ స్వప్నం ప్రతిబింబిస్తుందన్నారు.

# మహిళా లోకానికి వందనం : మాజీ ఎమ్మెల్యే శివ



తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: మహిళలకు ఉపాధి కల్పించి వారి జీవితాల్లో వెలుగు నింపటమే శివ స్వచ్ఛంద సేవా సంస్థ ధ్యేయమని ఉండి మాజీ ఎమ్మెల్యే, శివ స్వచ్ఛంద సేవా సంస్థ అధినేత వేటుకూరి వెంకట శివరామరాజు అన్నారు. భీమవరంలోని ఆయన కార్యాలయం వద్ద అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని వురస్కరించుకుని శుక్రవారం సాయంత్రం ఉండి నియోజకవర్గంలోని పలు పేద మహిళలకు కుట్టు మిషన్లు అందించే కార్యక్రమాన్ని శివరామరాజు నిర్వహించారు. ఈ సందర్భంగా శివరామరాజు మాట్లాడుతూ తనకు మహిళలంటే అత్యంత గౌరవమని అందుకే ప్రతి ఏటా మహిళా దినోత్సవం రోజున స్త్రీలను గౌరవించే కార్యక్రమాలు చేపడుతున్నామన్నారు. దీనిలో భాగంగానే ఈ ఏడాది మహిళల కుటుంబాలు ఆర్థికంగా బలోపేతం అయ్యేవిధంగా కుట్టు మిషన్లు అందించడం జరిగిందన్నారు. ఇలా చేయటం తనకెంతో ఆనందాన్ని కలిగించిందన్నారు.

ఒకవైపు నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ బృందం కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలో పర్యటిస్తున్న నేపథ్యంలో అక్కడ ముంపు గ్రామాల వ్యవహారంపై చర్చ సాగుతోంది. వాస్తవానికి మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజ్‌లపై కేంద్ర బృందం దృష్టి సారించింది.కానీ తాజాగా ముంపు గ్రామాల సమస్య కూడా తెరపైకి వచ్చింది. వేలాది ఎకరాలు బ్యాక్ వాటర్ వరదతో పంట ముంపుకు గురి కావడం ఆందోళన కలిగిస్తున్నది. దీనికి సంబంధించి గత ప్రభుత్వం గానీ, ప్రస్తుత ప్రభుత్వంగానీ పరిష్కరించేందుకు పెద్దగా ఆసక్తి చూపలేదని విమర్శలు ఉన్నాయి. ఒకవైపు గ్రామాలకు చెందిన రైతులు ఆందోళన చెందుతున్నప్పటికీ వ్యవసాయ శాఖ ప్రతిపాదించిన నష్టపరిహారం కూడా అందకపోవడం మరింతగా రైతుల గగ్గోలుకు కారణమైంది. ఇటీవల ఈ ప్రాంతానికి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తమ గోడును వెళ్ళబోసుకునేందుకు చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. దీంతో రైతాంగం ఆవేదన చెందుతున్నది. ముఖ్యంగా తెలంగాణ సరిహద్దులో మరియు మహారాష్ట్ర సరిహద్దులో, అదేవిధంగా మేడిగడ్డ బ్యారేజ్ పరిధిలో , అన్నారం బ్యారేజ్ , సుందిళ్ల,పరిధిలో కూడా అనేక గ్రామాలలోని వ్యవసాయ భూములు బ్యాక్ వాటర్‌తో ముంపుకు గురవుతుండగా, చేతికి వచ్చే పంటలు సైతం నష్టపోవాల్సి వస్తున్నది. ఇప్పటికే దీనికి సంబంధించి శాశ్వత పరిష్కారాన్ని కనుగొనాలని రైతులు కోరుతున్నారు. ప్రాణహిత నుంచి ఉపనదుల నీటిని కాళూశ్వరంకు తెచ్చే క్రమంలో బ్యాక్ వాటర్‌పై డిజైనింగ్‌లో లోపం ఉందని సాంకేతిక నిపుణులు అంటున్నారు. సమస్య ఉన్నప్పటికీ మరోవైపు ప్రభుత్వం ఆ దిశగా పరిష్కారానికి ప్రత్యేక శ్రద్ధ కనబరచకపోవడం చర్చనీయాంశమైంది.



## అన్నదాత వేదన

# అరణ్య రోదన

- కాళేశ్వరం ఆయకట్టులో రైతన్న విలవిల
- ముంపు గ్రామాలపై సర్కారు శీతకన్ను
- చేతికొస్తున్న పంట నీటిపాలు
- నష్టపరిహారం సైతం ఉత్తమాటే
- కాళేశ్వరం ఎపిసోడ్‌లో మరో కోణం
- బ్యారేజీల పైనే పాలకుల దృష్టి
- బ్యాక్ వాటర్‌తో రైతన్న గగ్గోలు
- ప్రభుత్వం మారిన నేపథ్యంలో మసకబారిన కాళేశ్వరం ప్రాజెక్ట్



కాళేశ్వరం 9 కహానీ





ప్రభుత్వం మారిన నేపథ్యంలో మసకబారిన కాళేశ్వరం ప్రాజెక్ట్ వ్యవహారానికి సంబంధించి మరో కోణం వెలుగు చూసింది. ఇప్పటికే ఈ ప్రాజెక్టుకు సంబంధించి భిన్నవాదనలు వినవస్తున్న నేపథ్యంలో రాజకీయ దుమారం చెలరేగుతున్నది. ఈ నేపథ్యంలోనే ప్రాణహిత– కాళేశ్వరం నదీ పరివాహక ప్రాంతంలోని ముంపుగ్రామాలలో ఉన్న రైతాంగం త్రిశంకు స్వర్గంలో కొట్టుమిట్టాడుతున్నారు. ప్రతి ఏటా చేతికి పంటకు వచ్చిన పొలాలు నీట మునుగుతున్నప్పటికీ ఒకవైవు అధికార పక్షం కానీ, మరోవైవు ప్రధాన ప్రతిపక్షం కానీ పట్టించుకున్న పాపాన పోలేదు. ఫలితంగానే చేతికి పంట అందక, మరోవైవు నష్టపరిహారానికి కూడా నోచుకోలేని దుస్థితి నెలకొంది. తెలంగాణ సరిహద్దు ప్రాంతంలో అన్నారం బ్యారేజీ మరియు మేడిగడ్డ బ్యారేజీ పరిధిలో దాదావు 50 వేల ఎకరాల ఆయకట్టు బ్యాక్ వాటర్ ఫలితంగా నీట మునుగుతున్నది. అదేవిధంగా అవతలి వైవు మహారాష్ట్ర పరిధిలోని కొన్ని గ్రామాలు కూడా ముంవుకు గురవుతున్నప్పటికీ ప్రభుత్వం వద్ద తరుణోపాయం లేకపోవడం విడ్డూరం. రైతుల వేదన అరణ్యరోదనగా మారుతున్నప్పటికీ రాష్ట్ర సరిహద్దులో ఉన్న ఈ ప్రాజెక్టు రైతాంగానికి ప్రభుత్వం తరఫున ఎలాంటి సహాయ



సహకారాలు అందడం లేదు. ప్రపంచంలోనే అతిపెద్ద లిఫ్ట్ ఇరిగేషన్ పథకం ఆయన కాళేశ్వరం ఆయకట్టు పరిధిలో పాలకులపాపం రైతాంగానికి శాపంగా పరిణిస్తున్నది. లక్ష కోట్లకు పైగా పెట్టుబడితో నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు తమ ప్రాంతంలో ఉన్నందుకు గర్వపడాలో, శాపంగా పరిణమించినందుకు బాధపడాలో అవగతం కావడం లేదని ఆయకట్టు రైతులు ఆందోళన చెందుతున్నారు.

వాస్తవానికి తుమ్మిడిహెట్టి నుంచి సముద్రమట్టానికి 148 మీటర్ల ఎత్తు నుంచి గోదావరి నది ప్రవహించే కాళేశ్వరం వరకు మారిన డిజైన్ నేపథ్యంలో నీటి ప్రవాహ ఒత్తిడి అధికంగా ఉంటుంది. పలు ఉపనదులు కలిసి తుమ్మిడిహెట్టి గుండా కాళేశ్వరం సగమ వద్ద కలుస్తున్నాయి. అయితే గ్రావిటీ ద్వారా నీళ్లు వస్తున్నప్పటికీ, ప్రవాహ వేగం అధికంగా ఉండడం, ఎల్లంపల్లి గుండా కాళేశ్వరం కు సైతం నీళ్లు రావడం ఫలితంగా ఆయకట్టు రైతాంగానికి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. ప్రత్యేకించి తుమ్మిడి హెట్టి, కాళేశ్వరం మధ్య ప్రవాహ వేగం అధికంగా ఉండడంతో బ్యాక్ వాటర్ వెనక్కి తన్నుకు పోయి వ్యవసాయ భూములలో చేరుకుంటుంది. ఫలితంగానే వేలాది ఎకరాల భూమి ముంవు ప్రాంతాలుగా మారుతున్నాయి. దీనికి సంబంధించి ప్రభుత్వం వద్ద ఎలాంటి ప్రణాళికలు లేకపోవడం అద్దం పడుతున్నది. ఇప్పటికే వందలకొద్ది విజ్ఞప్తులు ప్రభుత్వానికి అందాయి. ఇరిగేషన్ శాఖ బ్యాక్ వాటర్ ముంవు పరిష్కారానికి కృాఎషి చేయకపోవడంతో పరిస్థితులు రోజు రోజుకు తీసికట్టుగా మారిపోయాయి. ఒకవైపు పాలకులు పట్టించుకోక పోవడం, వ్యవసాయ శాఖ ముంవు ప్రాంతాలలో సర్వే చేసి నష్టపరిహారం కోసం ప్రభుత్వానికి నిత్యం నివేదికలు పంపడం షరా మామూలైపోయింది. అయినప్పటికీ సంవత్సరాలు గడుస్తున్నప్పటికీ నష్టపరిహారం విషయంలో కూడా కనీసం ప్రభుత్వం నుంచి స్పందన లేకపోవడం తో ఆయకట్టు రైతాంగం లబోదిబోమంటున్నారు. ఎన్నికల సమయంలో దీనికి సంబంధించి ప్రస్తుతం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కూడా నిర్దిష్టమైన హామీలు ఇచ్చారు. అయితే అధికారంలోకి వచ్చిన అనంతరం కేవలం బ్యారేజీలపై మాత్రమే ఫోకస్ పెట్టారు. నష్టపోతున్న ఆయకట్టు రైతాంగం ముంవు బాధితుల విషయమై దృాఎష్టి సారించడం లేదు. ఇప్పటికే దీనికి సంబంధించి ప్రభుత్వానికి సైతం విజ్ఞప్తులు, ఫిర్యాదులు అందుతూనే ఉన్నాయి. ఇరిగేషన్ శాఖ మాత్రం ఫ్లడ్ ఫ్లో బాధితులకు స్పందించకపోవడంతో పరిస్థితులు మరింతగా జటిలంగా మారుతున్నాయి. పరిస్థితులు చేయి దాటి పోయిన పక్షంలో అన్నదాత ఆందోళన పథలో పైనుంచి పయనించేందుకు సిద్ధమవుతున్నారు.

ప్రాధాన్యత ప్రాతిపదికన మేడిగడ్డ బ్యారేజీ , సుందిళ్ల మరియు అన్నారం బ్యారేజీలో పరిధిలోని ముంవుకు గురవుతున్న రైతాంగం బాధలను పట్టించుకోవాలని వారు కోరుతున్నారు. దీనికి సంబంధించి ఇటీవల మేడిగడ్డ ప్రాంతాన్ని పర్యటించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని సైతం కలవడానికి చేసిన ప్రయత్నాలు ఫలించలేదు. ఈ పరిణామాలు ఇలా ఉండగానే కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించిన గత ప్రభుత్వం కూడా దేవునికి సంబంధించి స్పందించకపోవడం మరో విశేషం. వాస్తవానికి తుమ్మిడి హెట్టి వద్ద 148 మీటర్ల ఎత్తు నుంచి వేమునపల్లి ద్వారా ప్రాణహిత కాళేశ్వరం సంగమంగా మారుతున్నాయి. అయితే కాళేశ్వరం వద్ద 100 మీటర్ల గ్రావిటీ మాత్రమే ఉండడంతో ఎగువ ప్రాంతం నుంచి నీటి ప్రవాహ వేగం ఎక్కువగా ఉంటుంది. ఫలితంగానే అన్నారం బ్యారేజీ మరియు మేడిగడ్డ బ్యారేజీ పరిధిలోని ప్రాంతాలకు ఎక్కువగా నష్టం వాటిల్లుతోంది. ఎల్లంపల్లి గుండా కాళేశ్వరం సంగమ వద్దకు కూడా నీరు చేరుకుంటున్న నేపథ్యంలో తుమ్మిడిహెట్టి రూటులో ఎగువకు నీరు తిరిగి వెళ్లలేని స్థితిలో ఆయకట్టులోకి ప్రవేశిస్తుంది.

పెద్ద ఎత్తున తన్నుకొస్తున్న నీటితో మరోవైవు చేతికొచ్చిన పంటలు సైతం పాడైపోతున్నాయి. ఫలితంగా తాము ఆర్థికంగా నష్టపోతు భవిష్యత్తు ప్రశ్నార్థకంగా మారుతున్నదని రైతాంగం ఆందోళన చెందుతున్నది.

### ఇది డెడ్ ప్రాజెక్ట్: మంత్రి ఉత్తమ్‌కుమార్ రెడ్డి



ఇదిలా ఉండగా కాళేశ్వరం ప్రాజెక్టు పై ఇప్పటికే రాష్ట్ర ప్రభుత్వానికి స్పష్టత వచ్చేసింది. భవిష్యత్తులో ఈ ప్రాజెక్టును కొనసాగిస్తే వైట్ ఎలిఫెంట్ గా మారుతుందనే ఆందోళన నెలకొన్నది. ఇదే విషయాన్ని రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి స్పష్టం చేశారు. ఈ సందర్భంగా ఆయన ప్రాజెక్టు నిర్మాణం నేపథ్యంలో వునరావాసం, వరద ముంవు, బ్యాక్ వాటర్ వంటి రైతాంగ ప్రయోజనాలను ఘోరంగా విస్మరించడం జరిగిందని, ఇది క్షమించరాని నేరమని కూడా కుమార్ రెడ్డి పేర్కొన్నారు. అందువల్ల ఈ ప్రభుత్వం వరద ప్రభావం పలు గ్రామాల భవిష్యత్తుకు సంబంధించి యుద్ధ ప్రాతిపదికన సముచితమైన నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర ముఖ్యమంత్రిని మరియు రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి కూడా రైతులు కోరుతున్నారు.

### ఎన్ డి ఎస్ ఏ పరిధి బ్యారేజీల వరకే పరిమితమా!

ఇదిలా ఉండగా కాళేశ్వరం ప్రాజెక్టు పై సమగ్ర సర్వే చేయడానికి నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ రంగంలోకి దిగింది. మొత్తం మూడు రోజులపాటు కాళేశ్వరం పరిధిలో ఎన్ డి ఎస్ ఏ బృాఒందం పర్యటిస్తోంది. అయితే తుమ్మిడి హెట్టి నుంచి ప్రాణహిత కాళేశ్వరం సగమ మధ్య ప్రాంతంలో ముంవుకు గురవుతున్న ప్రాంతాలపై కూడా దృాఎష్టి సారించాలని డిమాండ్ ఉంది. అప్పుడే బాధిత రైతాంగానికి న్యాయం జరుగుతుందనే అభిప్రాయం లేకపోలేదు. తమ పరిశోధనలో భాగంగా నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ బృాఎందం తమ ప్రాంతాల్లో కూడా సందర్శించాలని, ప్రభుత్వానికి నిర్దిష్టమైన నివేదికను దించాలని, అప్పుడే తమ కూడా న్యాయం జరుగుతుందని అన్నదాతలు పేర్కొంటున్నారు.

### పచ్చటి పొలాలు ధ్వంసం – రైతన్నల కన్నీటి గోడు

వాస్తవానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గోదావరినదిపై ఎంతో ప్రతిష్టాత్మకంగా కాళేశ్వరం ప్రాజెక్టును నిర్మించింది. కానీ నది తీర గ్రామాల్లోని రైతాంగానికి మాత్రం ప్రాజెక్టు శాపంలా మారింది. నీళ్లతో జీవం పోయాల్సిన గోదావరి నది ఉప్పొంగి ప్రజల ఆకలితీర్చే పచ్చటి పంట పొలాలను, సారవంతమైన భూములను ధ్వంసం చేస్తూ వారి కన్నీళ్లకు కారణమవుతోంది. కాళేశ్వరం ప్రాజెక్టు వరద ముంవుతో జిల్లాలోని రైతాంగం ఇప్పటికే విలవిలాడుతున్నారు. ఏటా ప్రాజెక్టు పరిధిలోని పంవు హౌస్లు, బ్యారేజీల బ్యాక్వాటర్ కారణంగా జిల్లాలోని వేలాది ఎకరాల్లో పంటలు నష్టపోతుండటంతో అన్నదాతలు ఆందోళన చెందుతున్నారు. లక్షలాది రూపాయల పెట్టుబడులతో ఆరుగాలం కష్టించి పంటలు పండించే రైతుల పాలిట కాళేశ్వరం నీళ్లు కన్నీళ్ళు మారుతున్నాయి. ఖరీఫ్, రబీ సీజన్లో లక్షలాది క్యూసెక్ల వాటర్ వరద రూపంలో పంట పొలాలను నిండా ముంచుతున్నాయి. గత నాలుగు సంవత్సరాలు వరుసగా వరద ముంవుతో పంటలు నష్టపోతూ రైతులు అర్థికంగా చితికిపోతున్నారు. లక్షలాది రూపాయల పెట్టుబడులతో గోదావరినది ప్రభావిత ప్రాంతాల్లో రైతులు సాగు పంటలు ఏటా గోదావరినది పాలే అవుతున్నాయి. గోదావరి నదిపై నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు పరిధిలో ఎల్లంపల్లి బ్యారేజీ, పార్వతి బ్యారేజీ, పంవుహౌస్, సరస్వతి పంవుహౌస్, బ్యారేజ్, లక్ష్మి బ్యారేజ్ లు ఉన్నాయి.పంవుహౌస్ల బ్యాక్వాటార్ కారణంగా జిల్లాలోని మంథని, రామగిరి, రామగుండం, పాలకుర్తి, భూపాలపల్లి జిల్లా కాటారం, మహదేవపూర్, పలిమెల, గోదావరి నదికి అవతలివైవు ఉన్న జైవూర్, చెన్నూరు మండలాల్లో ప్రతి సీజన్లో వేలాది ఎకరాల్లో వరి, పత్తి, మిర్చి పంటలు దెబ్బతింటున్నాయి. వేలాది ఎకారాల పంట పొలాల్లో ఇసుక మేటలు వేస్తున్నాయి. వరద దాడికి భూమికి కోతకు గురతువున్నాయి. దీంతో భూములు వ్యవసాయానికి పనికిరాకుండా పోతున్నాయి. వీటిని తిరిగి మళ్లీ వ్యవసాయానికి అనుగుణంగా తీర్చదిద్దడానికి రైతులపై ప్రతి ఎకరాకు వేలాది రూపాయల ఆర్థికభారం పడుతోంది. ప్రాజెక్టు పరిధిలోని వివిధ పంవుహౌస్లో బాహుబలి మోటార్లను ఆన్చేస్తే కొనసాగే బ్యాక్వాటర్ ప్రవాహంతోపాటు వర్షాకాలంలో కురిసే వర్షం నీరు కలిసిపోయి బ్యారేజీలు, పంవుహౌస్ల సమీపాల్లోని ప్రభావిత గ్రామాలకు చెందిన వేలాది ఎకరాల్లోని పంట పొలాలు ముంవుకు గురవుతున్నాయి. వరదనీటి ముంవుతో తమ పంటలు ఏటా దెబ్బతింటున్నాయని, నీటిలో నారు మునిగి ఉండటం వలన పంట దిగుబడి తగ్గిపోతోందని రైతులు ఆందోళన చెందుతున్నారు. ఖరీఫ్ సీజన్లో జూలై, ఆగస్టు నెలల్లో, రబీ సీజన్లో ఫిబ్రవరి, మార్చి నెలల్లో సైతం ఇదేవిధంగా కాళేశ్వరం ప్రాజెక్టు కారణంగా తమ పంటపొలాలు ముంవునకు గుర్రై పంటలు నష్టపోతున్నామని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నీరంతా ఇతర జిల్లాలకు తరలివెళ్తుంటే ఇక్కడి రైతులు మాత్రం ముంవు బారిన పడి ఆర్థికంగా చితికిపోతున్నారు.

### ముఖ్యమంత్రి దృష్టి సారించేనా

ఎన్నికలలో ప్రధాన అస్త్రంగా మారి న కాళేశ్వరం ప్రాజెక్టు వ్యవహారం ఇప్పటికీ వివాదాస్పదంగానే మారు తున్నది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బ్యాక్ వాటర్ వరద రూపంలో తన్నుకు రావడంతో నష్టపోతున్న రైతంగం పట్ల దృాఎష్టి సారించాలని డిమాండ్ తెరపైకి వచ్చింది. అదేవిధంగా కాళేశ్వరం పై క్షేత్రస్థాయిలో పర్యటిస్తున్న నేషనల్ డ్యాం సేఫ్టీ అథారిటీకి కూడా ఆ దిశగా ఆదేశాలు ఇవ్వాలని అన్నదాత కోరుతున్నారు. ఇప్పటికే నేషనల్ డ్యామ్ సేఫ్టీ అథారిటీ మానవ మనుగడకు, భవిష్యత్తు తరాలకు ఈ ప్రాజెక్టు ముప్పుగా పరిణమిస్తుంది అని ప్రాథమిక నివేదికలో స్పష్టం చేసింది. పర్యావరణ పరిరక్షణ కూడా క్లిష్టమవుతుందని పేర్కొనడం జరిగింది. ప్రాథమిక నివేదికలో మానవకోణాన్ని కూడా డ్యామ్ సేఫ్టీ బృాఎందం స్పృాఎశించింది. పూర్తిస్థాయి నివేదికలో కూడా ఇదే అంశానికి బాగా ప్రాధాన్యత ఇవ్వాలని, ఆ దిశగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవ తీసుకోవాలని కోరుతున్నారు.

**వి. వీరాంజనేయులు, తెలంగాణ బ్యూరో ప్రతినిధి, హైదరాబాద్.**

**గోనె సుధాకర్ రెడ్డి, మేజర్ న్యూస్, కాటారం, జయశంకర్ భూపాలపల్లి జిల్లా.**

## రాజకీయాల్లోకి టీమిండియా స్టార్ పేసర్.. బీజేపీ అభ్యర్థిగా పోటీ!



టీమిండియా స్టార్ పేసర్ మహమ్మద్ షమీ రాజకీయాల్లోకి అడుగుపెడుతున్నాడా? అంటే అవుననే సమాధానం వినిపిస్తోంది. బీజేపీ పార్టీ తరపున లోక్సభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు మహమ్మద్ షమీ సిద్దమవుతున్నట్లు నేషనల్ మీడియాలో ప్రచారం జరుగుతోంది. తాజాగా అతను కేంద్ర హోంమంత్రి, బీజేపీ కీలక నేత అమిత్ షాను కలవడం ప్రాధాన్యతను సంతరించుకుంది.
వచ్చే లోక్సభ ఎన్నికల్లో బెంగాల్ నుంచి పోటీ చేయాలని మహమ్మద్ షమీని బీజేపీ పెద్దలు కోరినట్లు సమాచారం. ముస్లింల ఓట్లను తమవైపు తిప్పుకునేందుకు బీజేపీ షమీని అస్త్రంగా వాడుకోవాలని భావిస్తోందని ప్రచారం జరుగుతోంది. ముఖ్యంగా బెంగాల్లో ముస్లింలు ఎక్కువగా ఉండే నియోజకవర్గాల్లో ఒకటైన బసీర్హట్ నుంచి షమీని పోటీ చేయించాలని బీజేపీ నిర్ణయించినట్లు తెలుస్తోంది.అయితే ఈ వార్తలపై మహమ్మద్ షమీ కానీ.. బీజేపీ పార్టీ కానీ ఎలాంటి అధికారిక ప్రకటన చేయలేదు. కానీ షమీ ఎన్నికల్లో పోటీ చేసేందుకు సిద్ధమవుతున్నాడని నేషనల్ మీడియా కోడై కూస్తోంది. చీలమండ గాయంతో భారత జట్టుకు దూరమైన మహమ్మద్ షమీ ఇటీవలే సర్జరీ చేయించుకొని విశ్రాంతి తీసుకుంటున్నాడు.భారత్ వేదికగా జరిగిన వన్డే ప్రపంచకప్ 2023లో అసాధారణ ప్రదర్శన కనబర్చిన షమీ.. 24 వికెట్లు పడగొట్టి పలు రికార్డులను తన పేరిట లిఖించుకున్నాడు. ఆ టోర్నీ తర్వాత షమీ ఒక్క మ్యాచ్ కూడా ఆడలేదు. సర్జరీ కారణంగా ఐపీఎల్ 2024 సీజన్కు కూడా దూరమయ్యాడు. ఈ క్రమంలోనే క్రికెట్ కెరీర్కు గుడ్బై చెప్పి రాజకీయాల్లోకి రావాలని అతని సన్నిహితులు సలహాలు ఇస్తున్నట్లు తెలుస్తోంది.అయితే రాజకీయాల్లోకి వస్తే ప్రొఫెషనల్ క్రికెట్కు దూరంగా ఉండాలి. దేశవాళీ క్రికెట్ ఆడే అవకాశం ఉన్నా.. ఐపీఎల్తో పాటు అంతర్జాతీయ క్రికెట్కు గుడ్బై చెప్పాల్సి ఉంటుంది. కాబట్టి షమీ ఎన్నికల్లో పోటీ చేయడని అతని అభిమానులు కామెంట్ చేస్తున్నారు. క్రికెటర్గా సక్సెస్ అయిన షమీ.. ఓ భర్తగా మాత్రం తన కాపురాన్ని నిలబెట్టుకోలేకపోయాడు. తన మాజీ సతీమణి హసిన్ జహాన్కు షమీ విడాకులు ఇచ్చాడు.

### బాబర్ రికార్డు బద్దలు

# భారత్ మొనగాడు రోహిత్



ఇంగ్లాండ్ తో జరుగుతున్న ఆఖరి టెస్టులో టీమ్ఇండియా కెప్టెన్ రోహిత్ శర్మ , శుభ్మన్ గిల్ అదరగొట్టారు. ఇద్దరూ అద్భుత సెంచరీలతో ఆకట్టుకున్నారు. రోహిత్ 140 బంతుల్లో 10 ఫోర్లు, మూడు సిక్సర్లతో శతకాన్ని అందుకోగా... దూకుడుగా ఆడిన గిల్ 10 ఫోర్లు, అయిదు సిక్సులతో వంద పరుగుల మైలురాయిని అందుకున్నాడు. ఓవర్నైట్ స్కోర్ 135-1తో రెండో రోజు ఇన్నింగ్స్ ఆరంభించిన భారత్ భారీ స్కోర్ దిశగా పయనిస్తోంది.రోహిత్, గిల్ అవుటైనా సర్ఫరాజ్, తొలి టెస్ట్ ఆడుతున్న పడిక్కల్... టీమిండియాను భారీ స్కోరు దిశగా తీసుకెళ్తున్నారు. ఈ శతకంతో టీమిండియా సారధి రోహిత్శర్మ పలు రికార్డులను తన పేరిట లిఖించుకున్నాడు.
హిట్మ్యాన్ రికార్డుల జోరు : రోహిత్ శర్మకు టెస్టుల్లో ఇది 12వ శతకం. ఓవరాల్గా అంతర్జాతీయ క్రికెట్లో ఇది 48వ సెంచరీ. ప్రపంచ టెస్టు చాంపియన్షిప్ చరిత్రలో అత్యధిక సెంచరీలు బాదిన క్రికెటర్ల జాబితాలో రోహిత్ శర్మ నాలుగో స్థానానికి ఎగబాకాడు. డబ్ల్యూటీసీ ప్రవేశపెట్టిన తర్వాత తాజా శతకంతో కలిపి హిట్మ్యాన్ ఖాతాలో మొత్తం 9 సెంచరీలు ఉన్నాయి. రూట్ 13 శతకాలతో అగ్రస్థానంలో ఉండగా... మార్నస్ లబుషేన్ 11, కేన్ విలియమ్సన్ 10 తర్వాతి స్థానాల్లో ఉన్నారు. రోహిత్ శర్మ తొమ్మిది శతకాలతో నాలుగో స్థానంలో ఉన్నాడు. రోహిత్ తర్వాత పాక్ స్టార్ బాబర్ ఆజం ఎనిమిది సెంచరీలతో అయిదో స్థానంలో ఉన్నాడు. రోహిత్శర్మ మరో రికార్డును కూడా తన పేరిట లిఖించుకున్నాడు. ఓపెనర్గా అంతర్జాతీయ క్రికెట్లో ఎక్కువ శతకాలు బాదిన వారి జాబితాలో 43 సెంచరీలతో రోహిత్ మూడో స్థానంలో నిలిచాడు. ఓపెనర్లుగా వార్నర్(49), సచిన్(45) తర్వాత స్థానంలో రోహిత్ నిలిచాడు. ఇంగ్లాండ్పై ఓపెనర్గా అత్యధిక సెంచరీలు బాదిన భారత క్రికెటర్గా సునీల్ గావస్కర్ సరసన రోహిత్ నిలిచాడు. వీరిద్దరూ నాలుగో సెంచరీలు చేశారు.
సిక్సర్ల రికార్డు కూడా : అంతర్జాతీయ క్రికెట్లో సిక్సులు కొట్టడంతో తనను మించిన మొనగాడు మరొకరు లేరని టీమిండియా సారధి రోహిత్శర్మ మరోసారి నిరూపించాడు. ఇప్పటికే సిక్సర్ల కింగ్గా పేరు గడించిన హిట్మ్యాన్ మరో అరుదైన రికార్డును తన పేరిట లిఖించుకున్నాడు. ప్రపంచ టెస్టు ఛాంపియన్ షిప్లో 50 సిక్సర్లు బాదిన తొలి భారత ఆటగాడిగా రోహిత్శర్మ చరిత్ర సృష్టించాడు. ఇంగ్లాండ్తో ధర్మ శాల వేదికగా జరుగుతున్న ఐదో టెస్టులో హిట్మ్యాన్ ఈ ఘనత సాధించాడు. మార్క్వుడ్ బౌలింగ్లో సిక్స్ కొట్టడంతో డబ్ల్యూటీసీలో 50 సిక్సర్ల మైలురాయిని రోహిత్ చేరుకున్నాడు. రోహిత్ తరువాతి స్థానంలో రిషబ్ పంత్ ఉన్నాడు. అతడు 38 సిక్సర్లు బాదాడు. ఓవరాల్గా ప్రపంచ టెస్టు ఛాంపియన్షిప్లో అత్యధిక సిక్సర్లు కొట్టిన రికార్డు ఇంగ్లాండ్ కెప్టెన్ బెన్ స్టోక్స్ పేరిట ఉంది. ఇప్పటి వరకు అతడు 78 సిక్సర్లు కొట్టాడు. బెన్ స్టోక్స్ 78 సిక్సర్లతో టెస్ట్ ఛాంపియన్షిప్లో అత్యధిక సిక్సర్లు కొట్టిన జాబితాలో అగ్రస్థానంలో ఉండగా... 50 సిక్సర్లతో రోహిత్ తర్వాతి స్థానంలో ఉన్నాడు. 38 సిక్సర్లతో రిషబ్పంత్ తర్వాతి స్థానం లో.... 29 సిక్సర్లతో బెయిర్ స్టో నాలుగో స్థానంలో ఉన్నారు. 29 సిక్సర్లతో జైస్వాల్ అయిదు, 25 సిక్సర్లతో ట్రానిస్ హెడ్ ఆరో స్థానంలో ఉన్నారు.

## ఆ క్షణాలు ఎంతో ప్రత్యేకం..

### మహిళా దినోత్సవంపై సచిన్ స్పెషల్ ట్వీట్



ప్రపంచ మహిళా దినోత్సవం సందర్భంగా మాస్టర్ బ్లాస్టర్ సచిన్ టెండూల్కర్ స్పెషల్ ట్వీట్ చేశారు. ఈ ట్వీట్ ఇప్పుడు తెగ వైరల్ అవుతోంది. సచిన్ చేసిన ఆ స్పెషల్ ట్వీట్లో ఏముందంటే.. 'ప్రపంచవ్యాప్తంగా మహిళా క్రీడాకారుల సంఖ్య పెరుగుతోంది. 2008లో 26/ 11 ఘటన తర్వాత ఇంగ్లండ్తో సిరీస్లో ఆ జట్టుపై విజయం సాధించినప్పుడు ఓ ఆసక్తికర సంఘటన చోటు చేసుకుంది. టీమిండియా గెలవగానే ఓ మహిళా గ్రౌండ్ స్టాఫ్ వచ్చి అభినందించారు. ఆ క్షణాలు చాలా ప్రత్యేకం. ఆ క్షణాలు మదిలో ఎప్పటికీ మధుర జ్ఞాపకాలుగా అలా మిగిలిపోతాయి. ఆ తర్వాత ఏళ్లు గడిచాయి. తిరిగి 2024లో ఏకంగా ఓ మహిళ పిచ్ క్యురేటర్ అయ్యారు. జసింత కళ్యాణ్ అనే మహిళ భారత్కు మొదటి పిచ్ క్యురేటర్గా బాధ్యతలు నిర్వర్తిస్తున్నారు.
అడ్డంకులను దాటుకుని రోల్ మోడల్స్గా నిలుస్తున్న మహిళలను ప్రోత్సహిద్దాం' అని సచిన్ తన ట్వీట్లో పేర్కొన్నారు.

### దుమ్మురేపిన పడిక్కల్..

## సిక్సర్తో హాఫ్ సెంచరీ



ధర్మశాల వేదికగా ఇంగ్లండ్తో జరుగుతున్న ఆఖరి టెస్టులో టీమిండియా ఆధిపత్యం చెలాయిస్తోంది. ఇంగ్లండ్ బౌలర్లను సమర్థవంతంగా ఎదుర్కొంటూ భారీస్కోరు దిశగా సాగుతోంది. భారత బ్యాటర్లు సమష్టిగా పరుగులు సాధిస్తున్నారు. టాప్-5 బ్యాటర్లు 50+ స్కోరు సాధించడం విశేషం.
అరంగేట్ర ప్లేయర్ దేవదత్ పడిక్కల్ (65; 103 బంతుల్లో) అర్ధశతకంతో చెలరేగాడు. షోయబ్ బషీర్ బౌలింగ్లో సిక్సర్తో హాఫ్ సెంచరీ మార్కు అందుకున్నాడు. అయితే నాలుగో స్థానంలో బ్యాటింగ్కు వచ్చిన పడిక్కల్ అనుకూల పరిస్థితుల్లో క్రీజులోకి రాలేదు. సెంచరీలతో కదం తొక్కిన రోహిత్ శర్మ (103; 162 బంతుల్లో), శుభ్మన్ గిల్ (110; 150 బంతుల్లో) వరుస ఓవర్లలో ఔటైన స్థితిలో బ్యాటింగ్కు వచ్చాడు. ఇంగ్లండ్ తిరిగి పోటీలోకి వచ్చిన స్థితిలో ఒత్తిడిని జయిస్తూ పడిక్కల్ బ్యాటింగ్ చేశాడు. సర్ఫరాజ్ ఖాన్తో కలిసి ఇన్నింగ్స్ చక్కదిద్దాడు. నాలుగో వికెట్కు 97 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పాడు. తొలుత పడిక్కల్ సాధికారికంగా ఆడలేదు. రెండు సార్లు బ్యాట్కు ఎడ్జ్ తీసుకుని స్లిప్లోకి వెళ్లింది. కానీ అదృష్టంతో అవి బౌండరీలుగా మారాయి.అనంతరం కుదురుకోవడానికి కాస్త సమయాన్ని తీసుకున్న పడిక్కల్ తర్వాత వన్డే తరహాలో బ్యాటింగ్ చేశాడు. ప్రతిబంతిని దాడికి ప్రయత్నించకుండా ఆటను అర్థం చేసుకుంటూ బ్యాటింగ్ చేశాడు. ఈ క్రమంలో 83 బంతుల్లో హాఫ్ సెంచరీ సాధించాడు. లాంగాన్ మీదుగా భారీ సిక్సర్తో అర్ధశతకం సాధించాడు. అనంతరం ప్రశాంతతో బ్యాటును ఎత్తి సింపుల్గా సెలబ్రేట్ చేసుకున్నాడు. అయితే షోయబ్ బషీర్ బౌలింగ్లోనే పడిక్కల్ ఔటయ్యాడు.ప్రస్తుతం భారత్ 101.1 ఓవర్లకు ఏడు వికెట్లు కోల్పోయి 427 పరుగులు చేసింది. క్రీజులో కుల్దీప్ యాదవ్, రవిచంద్రన్ అశ్విన్ ఉన్నారు. భారత బ్యాటర్లలో యశస్వీ జైస్వాల్ (57; 58 బంతుల్లో), సర్ఫరాజ్ ఖాన్ (56; 60 బంతుల్లో), ధ్రువ్ జురెల్ (15; 25 బంతుల్లో), జడేజా (15; 50 బంతుల్లో) పరుగులు చేశారు. ఇంగ్లండ్ బౌలర్లలో షోయబ్ బషీర్ నాలుగు వికెట్లు, అండర్సన్, బెన్ స్టోక్స్, టామ్ హార్ట్లీ తలో వికెట్ సాధించారు.తొలి ఇన్నింగ్స్లో ఇంగ్లండ్ 218 పరుగులకు ఆలౌటైన విషయం తెలిసిందే. కుల్దీప్ యాదవ్ అయిదు వికెట్లు, రవిచంద్రన్ అశ్విన్ నాలుగు వికెట్లు సాధించారు.

# స్టార్ క్రికెటర్ వీడ్కోలు

- ఆఫ్ఘనిస్థాన్ క్రికెటర్ నూర్ అలీ జద్రాన్ సంచలన నిర్ణయం
- ముగిసిన 15 ఏళ్ల అంతర్జాతీయ కెరీర్



అఫ్గానిస్థాన్ స్టార్ ప్లేయర్ నూర్ అలీ జద్రాన్ సంచలన నిర్ణయం తీసుకున్నాడు. 15 ఏళ్ల సుదీర్ఘ అంతర్జాతీయ కెరీర్కు వీడ్కోలు పలికాడు. 35 ఏళ్ల ఈ ఓపెనర్ ఒక సెంచరీ, ఏడు అర్ధసెంచరీలు సాధించాడు. అఫ్గాన్ తరవున జద్రాన్ రెండు టెస్టులు, 51 వన్డేలు, 23 టీ20 మ్యాచ్ లు ఆడాడు . 2009లో ఐసీసీ క్రికెట్ ప్రపంచ కప్ క్వాలిఫయర్స్లో స్కాట్లాండ్తో జరిగిన మ్యాచ్లో తొలిసారి జద్రాన్ అ ఫ్గాన్ తరవున బరిలోకి దిగాడు. ఫస్ట్ మ్యాచ్లో 28 బంతుల్లో 45 పరుగులు చేసిన జద్రాన్.. గత వారం ఐర్లాండ్తో తన చివరి టెస్టు మ్యాచ్ ఆడాడు. ఐర్లాండ్తో ఏకైక టెస్టులో అతడు చివరిసారి అఫ్గనిస్థాన్కు ప్రాతినిధ్యం వహించాడు. సుదీర్ఘ కెరీర్కు వీడ్కోలు పలికిన జద్రాన్కు అఫ్గాన్ క్రికెట్ బోర్డు శుభాకాంక్షలు తెలిపింది.
సుదీర్ఘ కెరీర్... : టీ20ల్లో అరంగేట్రం చేసిన జద్రాన్.. టీ20 వరల్డ్ కప్లో భారత్పై హాఫ్ సెంచరీ బాదాడు. అనంతరం 2023లో మళ్లీ జట్టులోకి వచ్చిన జద్రాన్.. ఆసియా గేమ్స్లోనూ ఆడాడు. అతడి అద్భుత ప్రదర్శనతో అఫ్గన్ జట్టు ఫైనల్కు దూసుకెళ్లింది. 35 ఏళ్ల ఓపెనర్ తన కెరీర్ లో ఒక సెంచరీ, ఏడు అర్ధ సెంచరీలతో సహా 1216 వన్డే పరుగులు చేశాడు. అంతర్జాతీయ క్రికెట్ లోకి 2010లో తన టీ20 అరంగేట్రం చేశాడు. చివరిసారిగా 2023లో టీ20 మ్యాచ్ ఆడాడు. ఆసియా క్రీడలలో టీ20 మ్యాచ్ ల కోసం ఆఫ్ఘనిస్తాన్ జట్టులోకి వచ్చాడు. ఆసియా క్రీడలలో శ్రీలంక, పాకిస్తాన్పై వరుసగా 51, 39 పరుగులు చేశాడు. భారత్ తో జరిగిన ఫైనల్ మ్యాచ్ వర్షం కారణంగా రద్దు కావడంతో ఇక్కడ టాప్ లో నిలిచిన భారత్ టోర్నీ టైటిల్ ను గెలుచుకుంది.
ఆ ఇద్దరూ ఐపీఎల్ ఆడతారా..
ఆఫ్గాన్ క్రికెటర్లు ముజీబుర్ రెహ్మాన్, నవీనుల్ హక్, ఫజల్ హక్ ఫరూఖీలకు అఫ్గాన్ క్రికెట్ బోర్డు దిమ్మతిరిగే షాక్ ఇచ్చింది. వచ్చే రెండేళ్ల పాటు లీగుల్లో ఆడడం కోసం ఈ ఆటగాళ్లకు నిరభ్యంతర పత్రాలు ఇవ్వకూడదని అఫ్గానిస్థాన్ క్రికెట్ బోర్డు భావిస్తోంది. దీంతో ఈ ముగ్గురు ఆటగాళ్లు ఐపీఎల్లో ఆడడం సందిగ్ధంలో పడింది. అఫ్గాన్ జట్టు ప్రయోజనాల కంటే కూడా సొంత ప్రయోజనాలకే వీరు ప్రాధాన్యం ఇస్తున్నారని అఫ్గాన్ క్రికెట్ బోర్డు భావిస్తున్నట్లు తెలుస్తోంది. జనవరి 1 నుంచి మొదలయ్యే వార్షిక సెంట్రల్ కాంట్రాక్టు నుంచి తమను తప్పించాలని ఈ ముగ్గురు ఆటగాళ్లు ఏసీబీని కోరడంతో ఈ వివాదం మొదలైంది. ఈ ముగ్గురి కాంట్రాక్టులపై నిర్ణయాన్ని వాయిదా వేసిన ఏసీబీ.. వీళ్లపై విచారణకు ఓ కమిటీని కూడా నియమించింది. ఈ నెలలో జరిగిన ఐపీఎల్ వేలంలో ముజీబ్ను రూ.2 కోట్లకు కోల్కతా తీసుకుంది. నవీనుల్ను లఖ్నవూ, ఫరూఖీని సన్రైజర్స్ అట్టిపెట్టుకున్నాయి. ఇప్పుడు వీరికి ఎన్ఓసీ వస్తుందా లేదా అన్నది ఆసక్తికరంగా మారింది. ఐపీఎల్ ఎంతోమంది ఆటగాళ్ల జీవితాలను మలుపుతిప్పింది. ఈ లీగ్లో ఆడితే డబ్బుకు డబ్బు, మంచి క్రేజ్ కూడా సంపాదించుకుకోవచ్చని ఆటగాళ్లు భావిస్తుంటారు. ప్రపంచంలోనే ధనిక లీగ్లో ఆడాలని ఆటగాళ్లు కలలు కంటుంటారు. తనకు ప్రపంచ అతిపెద్ద క్రికెట్ లీగ్ అయిన ఇండియన్ ప్రీమియర్ లీగ్లో ఆడాలని ఉందని పాక్ పేసర్ హసన్ అలీ అన్నాడంటే ఈ లీగ్ ప్రాముఖ్యత తెలుసుకోవచ్చు. ఇంతటి ప్రతిష్టాత్మకమైన లీగ్లో ఆడాలని భావిస్తున్న అఫ్గానిస్థాన్ క్రికెటర్లకు షాక్ తగిలింది.

### మార్చి 16 నుండి

## గేమ్పాయింట్ పికిల్బాల్ ఛాంపియన్షిప్

హైదరాబాద్, : తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా పికిల్బాల్ను ప్రోత్సహించే ప్రయత్నంలో భాగంగా, గేమ్పాయింట్ మార్చి 16-17, 2024 తేదీలలో తమ జిపి హైటెక్ సిటీ కోర్టులలో పికిల్బాల్ ఛాంపియన్షిప్ను నిర్వహించనుంది.పికిల్బాల్, టెన్నిస్, టేబుల్ టెన్నిస్ మరియు బ్యాడ్మింటన్ అంశాలను మిళితం చేసే రాకెట్ క్రీడ, ప్రపంచవ్యాప్తంగా గణనీయమైన ట్రాక్ను పొందింది మరియు ఆల్-ఇండియా పికిల్బాల్ అసోసియేషన్ డేటా ప్రకారం, భారతదేశంలోని 16 రాష్ట్రాలలో దాదాపు 3000 మంది నమోదిత క్రీడాకారులు ఈ ఆటను ఆడుతున్నారు. నిర్వహించిన ఒక అధ్యయనం ద్వారా 2023 ఏపిపి పికిల్బాల్ పార్టిసిపేషన్ రిపోర్ట్లోని సంఖ్యలు గత సంవత్సరంలో కనీసం ఒక్కసారైనా 36.5 మిలియన్ల మంది ప్రజలు పికిల్బాల్ ఆడారని, దాని వేగవంతమైన వృద్ధి మరియు ప్రజాదరణను నొక్కిచెబుతున్నారు.ప్రముఖ స్పోర్ట్స్ సర్వీస్ ప్రొవైడర్ అయిన గేమ్పాయింట్ ఇప్పటి వరకు హైదరాబాద్లో మూడు ప్రీమియం పికిల్బాల్ కోర్టులను ఆవిష్కరించింది, క్రీడలపై పెరుగుతున్న ఆసక్తిని తీర్చడానికి. మా అత్యాధునిక కోర్టులను ప్రారంభించినప్పటి నుండి హైదరాబాద్లో మాత్రమే, చాలా మంది క్రీడా ఔత్సాహికులు పికిల్బాల్లో పాల్గొనడం చూశాము, ఎందుకంటే ఈ క్రీడ మంచి ఫిట్నెస్ నియమావళిని అందించడమే కాకుండా అత్యంత వినోదభరితంగా మరియు నైపుణ్యం ఆధారంగా కూడా ఉంటుంది అని గేమ్పాయింట్ సహ వ్యవస్థాపకుడు అన్నారు. సిద్ధార్థ రెడ్డి.పురుషుల డబుల్స్, మిక్స్డ్ డబుల్స్ మరియు 35+ పురుషుల డబుల్స్ అనే మూడు విభాగాలకు సాయంత్రం దీపాల వెలుగులో పోటీ నిర్వహించబడుతుంది, నిర్వాహకులు పికిల్బాల్ ఔత్సాహికులకు రాకెట్లు/పాడిల్స్ అందిస్తారు.ఈ రెండు రోజుల ఛాంపియన్షిప్ ప్రారంభం మాత్రమే, ఇది హైదరాబాద్ మరియు చుట్టుపక్కల ఉన్న పికిల్బాల్ ఔత్సాహికులందరికీ వారి నైపుణ్యాలను ప్రదర్శించడానికి ఒక వేదికను అందిస్తుంది. ముందుకు వెళుతున్నప్పుడు, గేమ్పాయింట్ తెలంగాణా పికిల్బాల్ అసోసియేషన్ సహకారంతో గేమ్ను ప్రోత్సహించడానికి మరియు కొత్త ప్రతిభను వెలికితీసేందుకు ఇటువంటి అనేక ఈవెంట్లను నిర్వహించాలని లక్ష్యంగా పెట్టుకుంది, అని సిద్ధార్థ రెడ్డి జోడించారు. ఛాంపియన్షిప్ కోసం రిజిస్ట్రేషన్ ఫీజు రూ. 500 మరియు రిజిస్ట్రేషన్కు చివరి తేదీ మార్చి 13. ఛాంపియన్షిప్ మొత్తం రూ. 15000 బహుమతిని కలిగి ఉంటుంది.

# బాలకృష్ణ, బాబీ కొల్లి కాంబోలో ఎన్‌డికె109





భారతదేశంలో అత్యంత ప్రజాదరణ కలిగిన కథానాయకులలో నందమూరి బాలకృష్ణ ఒకరు. ఆయన సినిమాలు మాస్, స్టైలిష్, యాక్షన్ సన్నివేశాల కలబోతతో సంపూర్ణ వినోదాన్ని పంచేలా ఉంటాయి. అద్భుతమైన మాస్ డైలాగ్ డెలివరీ మరియు రాయల్ లుక్స్ కారణంగా అభిమానులు ఆయనను 'నటసింహ' అని ప్రేమగా పిలుస్తారు. ఇటీవల వరుస విజయాలతో దూసుకుపోతున్న బాలకృష్ణ, ఇప్పుడు బ్లాక్ బస్టర్ డైరెక్టర్ బాబీ కొల్లితో చేతులు కలిపారు. రచయిత, దర్శకుడు బాబీ తన సినిమాల్లో హీరోలను కొత్తగా చూపిస్తుంటారు. అభిమానులతో పాటు సాధారణ ప్రేక్షకులు మెచ్చేలా ఆయన హీరోల పాత్రలను మలిచే తీరు మెప్పిస్తుంది. ఇప్పుడు బాలకృష్ణతో ఆయన కలిసి పని చేస్తుండటం.. సినీ ప్రియుల్లో మరియు నందమూరి అభిమానుల్లో ఉత్సాహాన్ని నింపింది. వీరి కాంబినేషన్ లో కూల్ మాస్ యాక్షన్ బ్లాక్ బస్టర్ రావడం ఖాయమనే అంచనాలు అందరిలో నెలకొన్నాయి. మార్చి 8న మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని '109'(వర్కింగ్ టైటిల్) నుండి చిత్ర బృందం ఫస్ట్ గ్లింప్స్ ను విడుదల చేసింది. బాలకృష్ణ-బాబీ కాంబినేషన్ కారణంగా ఇప్పటికే ఏర్పడిన భారీ అంచనాలను.. ఈ గ్లింప్స్ మరో స్థాయికి తీసుకెళ్లేలా ఉంది. యాక్షన్ సీక్వెన్స్‌తో రూపొందించిన గ్లింప్స్‌లో నందమూరి బాలకృష్ణను దర్శకుడు బాబీ నేచురల్ బోర్న్ కింగ్‌గా చూపించారు. కూల్గా, ప్రశాంతంగా కనిపిస్తూనే తనదైన శైలిలో పవర్ ఫుల్ డైలాగ్‌తో అదరగొట్టారు బాలయ్య. ఈ సినిమాలో నందమూరి బాలకృష్ణ కూలెస్ట్ మరియు క్రూయలెస్ట్‌గా కనిపిస్తారని ఇప్పటికే మేకర్స్ తెలిపారు. తాజాగా విడుదలైన గ్లింప్స్ దానికి రుజువులా ఉంది. బాలకృష్ణ తన టూల్ బాక్స్ ఆయుధాలతో పాటు మాన్షన్ హౌస్ ఆల్కహాల్ బాటిల్ ని తీసుకెళ్లడం మనం చూడవచ్చు.

# మహా శివరాత్రి సందర్భంగా కన్నప్ప



మహా శివ రాత్రి పర్వదినాన కన్నప్ప ఫస్టుక్ను విడుదల చేశారు. కన్నప్పగా విష్ణు మంచు అందరినీ ఆకట్టుకునేలా ఈ పోస్టర్లో కనిపిస్తున్నారు. ఇన్ని రోజులుగా కన్నప్ప నుంచి రిలీజ్ చేసిన కంటెంట్ ఒకెత్తు అయితే.. ఈ ఫస్ట్ లుక్ పోస్టర్ మరో ఎత్తు అన్నట్టుగా సినిమాపై మరింత హైప్ పెరిగింది. కన్నప్ప ఓ దృశ్యం కావ్యంగా ప్రేక్షకుల ముందుకు రాబోతోంది. ఒక ధైర్యవంతుడైన యోధుడు, శివుని భక్తుడైన కన్నప్ప కథను తెరపైకి తీసుకొస్తున్నారు. కన్నప్ప అచంచలమైన విశ్వాసం తరతరాలుగా అందరిలోనూ స్ఫూర్తిని నింపుతూ ఉంటుంది. విష్ణు మంచు ఇంత గొప్ప పాత్రను అంతే గొప్పగా పోషిస్తున్నారు.

# భైరవగా ప్రభాస్



విజనరీ డైరెక్టర్ నాగ్ అశ్విన్ దర్శకత్వంలో ప్రతిష్టాత్మకంగా రూపొందుతున్న ఎపిక్ సాగా కల్కి 2898 ఏ.డి. మహా శివరాత్రి శుభ సందర్భాన్ని పురస్కరించుకుంటూ ప్రపంచవ్యాప్తంగా వున్న ప్రేక్షకులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న ఈ చిత్రంలో ప్రభాస్ పాత్ర పేరును 'భైరవ'గా పరిచయం చేశారు మేకర్స్.కల్కి 2898 ఎడి టీమ్ సోషల్ మీడియాలో ఇదే విషయాన్ని అనౌన్స్ చేస్తూ.. కాశీ భవిష్యత్తు వీధుల నుంచి 'భైరవ'ని పరిచయం చేస్తున్నాము" అని పేర్కొన్నారు. ప్రభాస్ దృఢమైన శరీరాకృతితో కాల భైరవ వలె విధ్వంసకరంగా కనిపిస్తుండగా, బ్యాగ్రౌండ్‌లో భవిష్యత్తు కాశీ కనిపిస్తోంది. ఆధ్యాత్మిక భూమిని అటువంటి స్థితిలో చూడటం అన్‌బిలీవబుల్ గా వుంది. ప్రభాస్ స్పోర్ట్స్ పోనీటైల్ తో కనిపించారు. అతని డ్రెస్సింగ్ స్టైల్ కూడా బాగా అడ్వాన్స్డ్ ఉంది. టెక్నో షేడ్స్ ధరించడంతో పాటు చేతిపై పచ్చబొట్టు ఉంది. కల్కి 2898 ఎడి కథ 3101 బిసిఇలో మహాభారత పురాణ సంఘటనల నుండి 2898 ఎడి కాలల మధ్య వుంటుంది. వైజయంతీ మూవీస్పై అశ్వినీదత్ ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న ఈ చిత్రం షూటింగ్ ప్రస్తుతం ఇటలీలో జరుగుతోంది. అద్భుతమైన ప్రదేశాలలో ప్రభాస్, దిశా పటానీలపై ఒక పాటను చిత్రీకరిస్తున్నారు.

# అల్లరి నరేష్ చేతుల మీదుగా తెప్ప సముద్రం టీజర్

శ్రీ మణి ఎంటర్టైన్మెంట్స్ పతాకంపై బిగ్ బాస్ ఫేమ్ అర్జున్ అంబటి, చైతన్య రావు హీరోలుగా కొరమీను ఫేమ్ కిశోరి దాత్రక్ హీరోయిన్ గా రవి శంకర్ ప్రధాన పాత్రలో నటించిన చిత్రం తెప్ప సముద్రం. సతీష్ రాపోలు దర్శకత్వంలో నీరుకంటి మంజుల రాఘవేందర్ గౌడ్ ఈ చిత్రాన్ని నిర్మించారు. ఈ చిత్రానికి పి.ఆర్ మ్యూజిక్ అందించాడు. అయితే శివరాత్రి సందర్భంగా తెప్ప సముద్రం చిత్రం టీజర్ ను హీరో



అల్లరి నరేష్ గారు విడుదల చేశారు. టీజర్ చూస్తే అమ్మాయిలు మర్డర్ మిస్టరీ వెనుక దాగున్న ఆ రాక్షసుడు ఎవరు అనే కోణంలో ఆద్యంతం ఒక మిస్టరీగా మన ముందుకు తీసుకురావడం జరిగింది. 2015 లో తెలంగాణాలోని హాజీపూర్ లో సంచలనం సృష్టించిన బావిలో స్కూల్ పిల్లల హత్యలు సంఘటన గుర్తుకు తెచ్చేలా ఉంది. మరి కొంత క్లారిటీ రావాలంటే ట్రైలర్ రిలీజ్ అయిందాక వెయిట్ చేయాల్సిందే.


# ఓదెల 2 నుంచి శివశక్తిగా తమన్నా



సూపర్‌హిట్ ఓటీటీ చిత్రం ఓదెల రైల్వే స్టేషన్కి సీక్వెల్ అయిన ఓదెల 2 చిత్రం ఇటీవలే కాశీలో గ్రాండ్‌గా ప్రారంభమైయింది. అశోక్ తేజ దర్శకత్వంలో సంపత్ నంది క్రియేటర్ గా రూపొందుతున్న ఈ చిత్రాన్ని మధు క్రియేషన్స్, సంపత్ నంది టీమ్వర్క్స్ బ్యానర్లపై డి మధు హై బడ్జెట్ తోనిర్మిస్తున్నారు. మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని, ఈ చిత్రంలో శివశక్తి పాత్రలో నటిస్తున్న తమన్నా ఫస్ట్ లుక్ పోస్టర్ను మేకర్స్ విడుదల చేశారు. ఈ పాత్ర కోసం తమన్నా కంప్లీట్‌గా ట్రాన్స్ ఫర్మేషన్ అయ్యారు. నాగ సాధువులా వేషం ధరించి, ఒక దండము, మరో చేతిలో డమరుడు, నుదుటిపై పసుపు బొట్టు, దానిపై కుంకుమ బిందువుతో శివశక్తిగా అద్భుతంగా దర్శనమిస్తున్నారు. కాశీ ఘాట్లపై నడుస్తూ, ఆమె కళ్ళు మూసుకుని దేవుడిని ప్రార్థిస్తూ కనిపిస్తున్నారు. ఇది అన్‌బిలివబుల్ మేక్ఓవర్, ఫస్టుక్ అందరినీ ఆకట్టుకుంది. నిజంగా శివరాత్రికి ఇది పర్ఫెక్ట్ ట్రీట్. ఓదెల 2 గ్రామం చుట్టూ కేంద్రీ కృతమై, సంస్కృతి, సంప్రదాయాలతో పాటు ఓదెల మల్లన్న స్వామి తన గ్రామాన్ని దుష్ట శక్తుల నుండి ఎలా రక్షిస్తాడనే అంశాలు చాలా అద్భుతంగా వుండబోతున్నాయి.

# కింగ్ కుబేర ఫస్ట్ లుక్

నేషనల్ అవార్డ్ విన్నింగ్ డైరెక్టర్ శేఖర్ కమ్ముల తన ప్రతిష్టాత్మక ప్రాజెక్ట్ను భారతీయ సినిమాలోని ఇద్దరు బిగ్గెస్ట్ స్టార్స్- నేషనల్ అవార్డ్ విన్నర్ ధనుష్, కింగ్ నాగార్జున అక్కినేనితో రూపొందిస్తున్నారు.



శ్రీ నారాయణ్ దాస్ కె నారంగ్ ఆశీస్సులతో, శ్రీ వెంకటేశ్వర సినిమాస్ ఎల్ఎల్పి అమిగోస్ క్రియేషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ పై సునీల్ నారంగ్, పుస్కుర్ రామ్ మోహన్‌రావు ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. సోనాలి నారంగ్ ఈ చిత్రాన్ని సమర్పిస్తున్నారు. మహా శివరాత్రి శుభ సందర్భంగా, మేకర్స్ సినిమా టైటిల్ను రివిల్ చేశారు, ఫస్ట్ లుక్ పోస్టర్ను కూడా విడుదల చేశారు. అత్యంత సంపన్నుడైన దేవుడు పేరు 'కుబేర' అనే టైటిల్ను ఈ చిత్రానికి పెట్టారు. అయితే ధనుష్ లుక్ టైటిల్కి భిన్నంగా ఉంది. బ్యాక్ డ్రాప్ శివుడు అన్నపూర్ణ దేవి నుంచి భిక్ష తీసుకుంటున్నట్లు చూపిస్తుంది, ధనుష్ ఇమేజ్ ముందు నిలబడి, మెస్సి అవతారంలో, చిరిగిన బట్టలతో కనిపిస్తున్నారు. టైటిల్కు భిన్నంగా ధనుష్ పాత్రను ప్రజెంట్ చేసి ఫస్ట్ లుక్ పోస్టర్తో శేఖర్ కమ్ముల ఆసక్తిని కలిగించారు. దీంతో సినిమా ధనుష్ ఎలాంటి పాత్రలో నటిస్తున్నారో అనే క్యూరియాసిటీ పెరిగింది. నాగార్జున పాత్ర గురించి తెలుసుకోవాలని అభిమానులు ఆసక్తిగా ఉన్నారు.

# కలి షూటింగ్ పూర్తి..




యంగ్ హీరోలు ప్రిన్స్, నరేష్ అగస్త్య నటిస్తున్న సినిమా కలి. ఈ చిత్రాన్ని ప్రముఖ కథా రచయిత కె.రాఘవేంద్ర రెడ్డి సమర్పణలో రుద్ర క్రియేషన్స్ సంస్థ నిర్మిస్తోంది. శివ శేషు దర్శకత్వం వహిస్తున్నారు. లీలా గౌతమ్ వర్మ నిర్మాతగా వ్యవహరిస్తున్నారు. సైకలాజికల్ థ్రిల్లర్ కథతో తెరకెక్కుతున్న ఈ సినిమా షూటింగ్ పూర్తి చేసుకుంది. ఇవాళ మహా శివరాత్రి సందర్భంగా శుభాకాంక్షలతో స్పెషల్ పోస్టర్ రిలీజ్ చేశారు మేకర్స్. ఈ పోస్టర్ ఆసక్తికరంగా ఉండి సినిమా మీద క్యూరియాసిటీ క్రియేట్ చేస్తోంది... ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుపు కుంటున్న ఈ సినిమాను ఏప్రిల్ ద్వితియార్థంలో విడుదల చేయటానికి నిర్మాత సన్నాహాలు చేస్తున్నారు. కలి పాత్ర చుట్టూ అల్లుకున్న ఈ కొత్త కథాంశం సినిమా ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని అందిస్తుందని మూవీ టీమ్ చెబుతున్నారు.

# పాప ట్రైలర్ లాంచ్



కవిన్, అపర్ణ దాస్, మోనిక చిన్నకోట్ల, ఐశ్వర్య, భాగ్యరాజ్ మరియు వి టి వి గణేష్ ముఖ్య పాత్రల్లో గణేష కె బాబు దర్శకత్వంలో ఎస్ అంబేత్ కుమార్ సమర్పణలో తమిళంలో బ్లాక్ బస్టర్ గా నిలిచిన దా..దా.. మూవీ నీరజ సమర్పణలో పాన్ ఇండియా మూవీస్, జెకె ఎంటర్టైన్మెంట్స్ పై ఎం. ఎస్. రెడ్డి గారు నిర్మాతగా తెలుగులో పా..పా.. గా రిలీజ్ చేయబోతున్నారు. ఈ సినిమా కి సంబంధించిన ట్రైలర్ లాంచ్ ఈవెంట్ నేడు బ్లాక్ బస్టర్ డైరెక్టర్ త్రినాథ రావు నక్కిన గారి చేతుల మీదుగా ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ముఖ్యఅతిథి గా విచ్చేసిన డైరెక్టర్ త్రినాథరావు నక్కిన గారు మాట్లాడుతూ : సాధారణం గా ప్రతి సినిమాకి ట్రైలర్ చూపిస్తే వచ్చి మాట్లాడి వెళ్ళిపోతుంటాం. ఈ సినిమా తమిళంలో బ్లాక్ బస్టర్ గా నిలిచిన దా..దా.. తెలుగులో పా..పా.. గా మన ముందుకు తీసుకొస్తున్నారు. ఈ దా..దా.. సినిమాని తమిళంలో ప్రొడ్యూసర్ ఎం.ఎస్. రెడ్డి గారు నాకు చూపించడం జరిగింది. దా..దా.. అంటే నాన్న తెలుగులో పా..పా.. అంటే ఏంటి అన్నాను పా..పా.. అంటే కూడా నాన్న అన్నారు. ఈ సినిమా రైటర్ మరియు డైరెక్టర్ గణేష్ కె బాబు ప్రతి సీను చాలా బాగా రాసుకున్నాడు. ఏదైతే రాసుకున్నాడో ఎగ్జాక్ట్ గా అదే తీశాడు. తన రైటింగ్ స్టైల్ చాలా బాగా నచ్చింది. ఇది ఒక నాన్న కథ మాత్రమే కాదు ఒక స్నేహితుడు కథ ఒక ఒక అమ్మ కథ ఒక లవర్ కథ. రెండు షేడ్స్ లో హీరో కవిన్ క్యారెక్టరైజేషన్ చాలా బాగుంది. హెయిర్ స్టైల్ దగ్గర నుంచి బాడీ లాంగ్వేజ్ దగ్గర నుంచి ప్రతిదీ చాలా కేర్ తీసుకుని చేశారు. ఈ సినిమా నేను చూశాను కాబట్టి అంత కాన్ఫిడెంట్ గా చెప్తున్నాను.

# పొట్టేల్ నుంచి శంకర పాట



సినిమాలకు బిగినింగ్ లో బజ్ తీసుకురావడంలో మ్యూజిక్ కీలక పాత్ర పోషిస్తుంది. విడుదలకు ముందు మ్యూజికల్ హిట్ అయిన సినిమాలు బాక్సాఫీస్ వద్ద స్కోర్ చేసే అవకాశం ఎక్కువగా ఉంటుంది. సంగీతం ప్రాముఖ్యత గురించి బాగా తెలిసిన పొట్టేల్ నిర్మాతలు సౌండ్ట్రాక్ల విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటున్నారు. ఇప్పటికే ఈ సినిమాలోని మొదటి రెండు పాటలు చార్ట్‌బస్టర్గా నిలిచాయి. మహా శివరాత్రి సందర్భంగా, సాహిత్ మోత్ఖూరి దర్శకత్వం వహించిన పొట్టేల్ మేకర్స్ థర్డ్ సింగిల్ శంకర పాటని విడుదల చేశారు. ఈ డివైన్ నెంబర్‌ని శేఖర్ చంద్ర స్వరపరచగా, కాసర్ల శ్యామ్ సాహిత్యం అందించారు. శాండిల్య పిసాపాటి పాడారు. బోనాల కోసం బలి ఇవ్వబోతున్న పొట్టేల్ను పోగొట్టు కథానాయకుడు యువ చంద్రకృష్ణ. పొట్టేల్ వెదికిపట్టుకోవడానికి అన్ని మార్గాలు అన్వేషిస్తాడు . ఈ ప్రక్రియలో, అతను వారి ఆచారాలలో భాగమైన త్రిశూల్తో తన నాలుకను కుట్టడానికి కూడా ధైర్యం చేస్తాడు. కథానాయకుడి బాధని పాటలో ఎఫెక్టివ్గా చూపించారు. కంపోజింగ్ అత్యద్భుతంగా ఉంది, సాహిత్యం, గానం ఆకట్టుకుంది.

# కన్యాకుమారి లిరికల్ సాంగ్



గీత్ సైని, శ్రీచరణ్ రాచకొండ జంటగా నటిస్తున్న సినిమా కన్యాకుమారి. ఈ చిత్రాన్ని రాడికల్ పిక్చర్స్ బ్యానర్ పై దర్శక నిర్మాతగా దామోదర రూపొందిస్తున్నారు. విలేజ్ బ్యాక్ డ్రాప్ ఎంటర్ టైనర్ గా రూపొందుతున్న ఈ సినిమా అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకుని గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు రెడీ అవుతోంది. ఇవాళ మహా శివరాత్రి పండుగ సందర్భంగా కన్యాకుమారి సినిమా నుంచి 'కత్తిలాంటి పిల్లవే..' లిరికల్ సాంగ్ ను రిలీజ్ చేశారు. 'కత్తిలాంటి పిల్లవే..' సాంగ్ కు దామోదర సృజన్ లిరిక్స్ అందించగా..సింగర్ ధనుంజయ్ పాడారు. రవి నిడమర్తి బ్యూటిఫుల్ గా ట్యూన్ చేశారు. 'కొట్టావే పిల్లా నువ్వు మనసుని కొల్లగొట్టావే..చేశావే పిల్లా నువ్వు గుండెను గుల్ల చేశావే..వయ్యారాల సొగసుతోటి, చిన్నదాన సొగసుతోటి..గుండెల్లోన గుద్దావే..నా చిట్టి గుండెనెక్కి తొక్కేసావే..కత్తిలాంటి పిల్లవే..కన్యాకుమారి..'అంటూ సాగుతుందీ పాట. కన్యాకుమారి సినిమా నుంచి ఇప్పటికే హీరో విజయ్ దేవరకొండ రిలీజ్ చేసిన టీజర్ కు మంచి రెస్పాన్స్ వచ్చింది. 'కత్తిలాంటి పిల్లవే..' సాంగ్ కూడా ఇన్ స్టంట్ హిట్ అయ్యేలా క్యాచీగా ఉంది.

# ఏప్రిల్ 12న శ్రీరంగనీతులు



సుహాస్, కార్తీక్రత్నం,రుహానిశర్మ, విరాజ్ అశ్విన్ ముఖ్యతారలుగా రూపొందుతున్న చిత్రం శ్రీరంగనీతులు. ప్రవీణ్కుమార్ వీఎస్ఎస్ దర్శకుడు. రాధావి ఎంటర్టైన్మెంట్స్ పతాకంపై వెంకటేశ్వరరావు బల్మూరి ఈ చిత్రాన్ని నిర్మించారు. ఏప్రిల్ 12న ఈ చిత్రాన్ని ప్రపంచవ్యాప్తంగా విడుదల చేస్తున్నారు. ఈ సందర్భంగా దర్శకుడు మాట్లాడుతూ యువతరం భావోద్వేగాలతో, సినిమాలోని పాత్రలతో తమను తాము ఐడెంటిఫై చేసుకునే కథలతో, సహజంగా సాగే మాటలు, మనసుకు హత్తుకునే సన్నివేశాలతో వచ్చే సినిమాలు చాలా అరుదుగా వుంటాయి. మా సినిమా ఈ కోవలోనే చేరుతుంది. ఇటీవల విడుదలైన మా టీజర్కు, టైటిల్ సాంగ్కు మంచి స్పందన వచ్చింది, అజయ్ అరసాడ, హర్షవర్థన్ రామేశ్వర్ అందించిన సంగీతం మా చిత్రానికి ప్రధాన ఆకర్షణగా వుంటుంది.యూత్ఫుల్ ఎంటర్టైనర్గా రూపొందుతున్న చిత్రంలో సినిమాలో వుండే ఆసక్తికరమైన కథ, కథనాలను ప్రేక్షకులను ఎంటర్టైన్ చేస్తూనే మనసుకు హత్తుకుంటాయి. కొత్తదనంతో పాటు పూర్తి కమర్షియల్ అంశాలతో రూపొందించిన చిత్రమిది అన్నారు. నిర్మాత మాట్లాడుతూ నేటి యువత ఆలోచనలు, కుటుంబ బంధాలు..ఎంటర్టైన్మెంట్ ఇలా అన్ని అంశాల కలయికతో దర్శకుడు చిత్రా న్ని అందర్ని అలరించే విధంగా తెరకెక్కించాడు. తప్పకుండా చిత్రం అందరి ఆదరణ పొందుతుం దనే నమ్మకం వుంది.

# దుబాయ్‌లో ఉషాపరిణయం పాట చిత్రీకరణ పూర్తి



తెలుగు సినీ రంగంలో దర్శకుడిగా తనకంటూ ఒక మార్క్ క్రియేట్ చేసుకున్న దర్శకుల్లో ఒకరైన కె.విజయ్భాస్కర్ మళ్లీ ఓ సరికొత్త ఫీల్ గుడ్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ చిత్రానికి శ్రీకారం చుట్టాడు. నువ్వేకావాలి, మన్మథుడు, మల్లీశ్వరి వంటి క్లీన్ ఫ్యామిలీ ఎంటర్టైనర్ చిత్రాలను తెరకెక్కించిన ఆయన స్వీయ దర్శకత్వంలో ఉషా పరిణయం బ్యూటిఫుల్ టైటిల్తో ఓ చిత్రాన్ని రూపొందిస్తున్నాడు. ఈ చిత్రానికి లవ్ ఈజ్ బ్యూటిఫుల్ అనేది ఉపశీర్షిక. విజయ్భాస్కర్ క్రాఫ్ట్ ప్రొడక్షన్స్ పతాకంపై కె.విజయ్భాస్కర్ స్వీయ దర్శకత్వంలో రూపొందనున్న ఈ చిత్రంలో విజ య్భాస్కర్ తనయుడు శ్రీకమల్ హీరోగా నటిస్తుండగా, తాన్వీ ఆకాంక్ష అనే అచ్చ తెలుగమ్మాయి ఈ చిత్రంతో హీరోయిన్గా పరిచయం కాబోతుంది. ఇటీవల ఈ చిత్రానికి సంబంధించిన ఓ పాటను హీరో, హీరోయిన్పై దుబాయ్లో చిత్రీకరిం చారు. ప్రస్తుతం రెండు పాటల చిత్రీకరణ కోసం చిత్ర యూనిట్ కాశ్మీర్కు పయ నమైంది. ఈ సందర్భంగా నిర్మాత చిత్ర విశేషాలు తెలియజేస్తూ ఇప్పటి వరకు జరిగిన చిత్రీకరణతో టాకీపార్ట్ పూర్తయింది.

PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. PRINTED AT SPR PRINTING PRESS, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232 RNI Registration No. APTEL/2007/22044.